306 368







PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO



ESTD 1921 P.S బ్రాండ్ తారపావిన్స్ 100% స్కూరంటీ వాటర్ ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు మీకు కావలసిన సైజులలో లభించును
పెనుమాత్రుల సూర్యనారాయణరావు & సన్స్
ఫోన్ నెం 135 నామక్కల్ తూ.గో.జిల్లా
వర్షపునీరు చొరకుండా, బాయిలర్ బిస్సు, కెమికల్ మరియు మంచం గుడ్డలు, లారీ వస్త్రములు లభించును.



ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post Without prepayment — హైదరాబాదు — గురువారం — 8-12-83 — సంపుటం: 70 — సంచిక: 244 — పుటలు: 8 — వెల: 50 పైసలు — HYDERABAD EDITION


# ఉద్యోగాల్లో మహిళలకు 30 శాతం రిజర్వేషన్: త్వరలో ఆర్డినెన్స్

కర్నూలు, డిసెంబర్ 7:

రాష్ట్రంలో మహిళలకు 30 శాతం ఉద్యోగాలు కేటాయిస్తూ త్వరలోనే ఆర్డినెన్సు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రకటించారు.

ఎమ్మిగనూరులో పలేళ్లుగలో మాట్లాడుతూ ఆయన మహిళలకు ఇంకా ఎన్నో సదుపాయాలు కల్పించవలసి వుందన్నారు. ఆస్తిహక్కు కల్పించేందుకు తమవ్యక్తే ఒక శాసనాన్ని చేయడం జరిగిందిని ఆయన చెప్పారు.

రాజోలిబండ పథకం వ్యయం పథకం గురించి ప్రస్తావించగా, నిపుణుల సంఘం ఈ పథకం గురించి అధ్యయనంచేస్తున్నదని, యీ సంఘం నివేదిక అందాక పథకాన్ని చేపట్టడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

రాజోలిబండ పథకానికే గాక అన్ని చిన్న, మధ్య తరహా నీటి పారుదల పథకాలు అమలు చేయడానికి, అయకట్ దార్లనుండి తుణాల వసూలుకు కమిటీలు ఏర్పాటు చేస్తామని, రైతులనుంచి వసూలు చేసిన మొత్తాలకు బాండు ఇవ్వడంజరుగుతుందని, 5 ఏళ్ళ తర్వాత వడ్డీతో సహా తిరిగి ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఎమ్మిగనూరులో జరిగిన ఒక బహిరంగ సభలో ఎమ్మిగనూరు డివిజన్ కలహీన వర్గాల వారికి రూ. 2 కోట్ల వరకు వివిధ రకాల ఋణాల క్రింద ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పంపిణీ చేశారు.

ఆదోని డివిజన్‌కు చెందిన బలహీన వర్గాల వారికి 200 ఇళ్ళ స్థలాలు ప్రదానం చేశారు.

సభలో ముఖ్యమంత్రికి స్థానిక శాసన సభ్యుడు శ్రీ బి. వి. మోహన్ రెడ్డి స్వాగతం పలికారు. సభకు విద్యాశాఖ మంత్రి శ్రీ ఆనందగజపతిరాజు అధ్యక్షత వహించారు. వ్యవసాయ మంత్రి శ్రీ జానారెడ్డి జిల్లా పరిషద్ అధ్యక్షుడు శ్రీ టి. జి. వసంత గుప్త, శ్రీ శివరాజ్, శాసన సభ్యులు శ్రీయుతులు వి. వెంకటరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ ఉత్తప్ప, జిల్లా కలెక్టర్ శ్రీ అగర్వాల్ వేదికపై ఉన్నారు. ముఖ్యమంత్రికి ఇక్కడ లభించిన స్వాగతం ఈ డివిజన్‌లోనే మరపురానిదని పలువురు అన్నారు. రెండు లక్షలకు పైగా జనం సభకు హాజరైనారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రసంగిస్తూ, యువకులు ఉత్సాహవంతులు, కార్యదక్షులు శ్రీ మోహన్ రెడ్డి అని, వారి నియోజకవర్గం అభివృద్ధికి అయన బాగా పాటుపడుతున్నారని అభినందించారు.

ముఖ్యమంత్రి సహాయనిధికి వసూలైన విరాళాల మొత్తం రూ. 2,62,000 కు చెక్కును శ్రీ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రికి సభలో అందచేశారు. ఇంకా కొందరు అభిమానులు రూ. 10, రు. 5, రు. 1 నోట దండలు ముఖ్యమంత్రి మెడలో వేశారు.

ప్రతి గ్రామంలోను ఆధునిక పద్ధతుల్లో, స్త్రీలకు ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని 100 ఇళ్ళున్న ప్రతి గ్రామానికి మంచినీటిబావి తవ్విస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భగా వాగ్దానం చేశారు.

ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో ఇక్కడికి వచ్చినప్పుడు వారికి హెలిపాడ్ వద్ద, బహిరంగసభలోను కూడా ఘనమైన స్వాగతం లభించింది. పోలీసు బందోబస్తు బాగా ఏర్పాటైంది. ముఖ్యమంత్రి పెంట వచ్చిన వారిలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. మాధవరెడ్డి వ్యవసాయశాఖమంత్రి శ్రీ జానారెడ్డి కూడా ఉన్నారు.

విద్యాశాఖమంత్రిశ్రీ ఆనందగజపతిరాజు స్థానిక శాసన సభ్యుడు శ్రీ మోహన్ రెడ్డి తోడ్కొని, చొరవకూడా కారణమని. ఈ నియోజక వర్గం అభివృద్ధికి ఆయన బాగా పాటు పడుతున్నారని ముఖ్యమంత్రి పొగిడారు.

చట్టంప్రకారం న్యాయంచేకూర్చడమే కోర్టులపని అని, రాజకీయ నాయకుల ప్రభావానికి కోర్టులు లొంగవని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి అన్నారు.

కర్నూలు జిల్లా జడ్జి శ్రీ కె. వెంకటేశ్వరరావు స్వాగతం పలుకుతూ సంధ్యాలకు సివిల్‌కోర్టు మంజూరు చేయాలని కోరారు.

న్యాయశాఖ కార్యదర్శి శ్రీ జగన్నాథరాజు మాట్లాడుతూ ప్రతి జిల్లాకూ ఒక కోర్టు పరకం క్రింద ఈ కోర్టుకు 1980 లో మంజూరు లభించింది. అయితే భవనం లేక ఇంత వరకూ దీనిని ప్రారంభించ లేదని అన్నారు. ఈ కోర్టు ఇప్పుడు రావడానికి కలెక్టర్ శ్రీ అగర్వాల్ కృషి ప్రధాన కారణం అన్నారు. మున్సిఫ్ కోర్టు ప్రారంభించడానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ముఖ్యమంత్రి రావడం ఇదే ప్రథమం అని ఇది ఒక విశేషమని అయన అన్నారు.

(వి)

## 'డక్కన్ టవర్స్' హత్య కేసు

# బంగారమ్మను హత్యచేసింది ఇంటి నౌకరే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబర్ 7:

బషీర్‌బాగ్‌లోని "డక్కన్ టవర్స్"లో ఈ నెల 1వ తేదీన శ్రీమతి బంగారమ్మను హత్య చేసినది ఆమె ఇంట్లో పనిచేస్తున్న పదహారేళ్ళ నౌకరు తుర్రాదేనని పోలీసు వర్గాలు వెల్లడైంది.

ఆ యింటి నౌకరు తంగెళ్ళపల్లి లక్ష్మణరావును పోలీసులు బుధవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు.

నగర పోలీస్ కమిషనర్ శ్రీ కె. విజయరామారావు పత్రికా ప్రతినిధులనుమా వేశంలో పై వివరాలను తెలియజేశారు.

డక్కన్ టవర్స్‌లోని అయిదవఅంతస్తులో 503వ ఫ్లాట్‌లో డాక్టర్ ఆర్. వి. రాజు, ఆయన భార్య బంగారమ్మ, వారి ఇద్దరు కుమారులు నివసిస్తున్నారు. వ్యాపార వ్యవహారాలకై శ్రీ రాజు నవంబర్ 29వ తేదీన భువనేశ్వర్, అక్కడి నుండి కలకత్తా వెళ్ళారు.

శ్రీమతి బంగారమ్మ 1వ తేదీన తన ఇద్దరు కుమారులను స్కూలుకు పంపి బాత్‌రూంలో స్నానం చేస్తుండగా, ఇంట్లో నౌకరైన లక్ష్మణరావు పెంటిలేటర్ గుండా శ్రీమతి బంగారమ్మను చూసినట్లు, అది గమనించిన శ్రీమతి బంగారమ్మ నౌకర్‌ను బాత్‌రూంలో నుండే కేకలు వేసినట్లు పోలీసులు చెప్పారు. శ్రీమతి బంగారమ్మ స్నానం చేస్తుండగా గతంలోకూడా పెంటిలేటర్ ద్వారా తొంగిచూడడం లక్ష్మణరావుకు అలవాటు.

స్నానం పూర్తి చేసిన పిదప శ్రీమతి బంగారమ్మ పూజా గదిలోకి వెళ్ళగానే లక్ష్మణరావు రోకలిబండతో శ్రీమతి బంగారమ్మను వెనుకనుండి నెత్తిపై గట్టిగా కొట్టినట్లు పరిశోధనలో తేలింది, వెంటనే గాజు పూజామందిరం, గోడలు, తలుపులపై రక్తం చిమ్మింది. శ్రీమతి బంగారమ్మ ప్రధాన ద్వారం గుండా బయటకు పోవడానికి ప్రయత్నించగా అప్పటికే తలకు పెద్ద గాయమై, స్పృహ కోల్పోబోతున్న ఆమెను పూజ గదిలోకి ఈడ్చుకుపోయి ఆమె తలపైన, ఇతర చోట్ల తీవ్రంగా కొట్టి చంపాడు.

ఆ తర్వాత లక్ష్మణరావు ఆ మృత దేహాన్ని తాడుతో వంటగదిలోకి లాక్కుని వచ్చి, కిటికీగుండా ఇంటి వెనుకభాగంలోని దాదాపుగా ఎత్తులోకి పారవేశాడు.

అనంతరం లక్ష్మణరావు మామూలుగా ఇల్లుతుడిచే బట్టను తీసుకొని రక్తంమరకలన్నింటిని తుడిచి, ఆ బట్టను కూడా మృతదేహాన్ని పారవేసిన గోడలోకి విసిరి వేశాడు. అయితే గోడపై బాగాతీవ్రంగా పరిశీలిస్తేగాని కనబడని నెత్తురు తుంపరలను అతడు తుడవలేకపోయాడు. గోడల మూలల్లో సన్న సన్నగా పడిన నెత్తురు తుంపరలు పోలీసుల పరిశోధనకు కొంత ఉపకరించాయి.

ఆ తర్వాత లక్ష్మణరావు ఒక టైలర్ వద్దకు వెళ్ళాడు. కోడిగుడ్లు కొనుక్కు వచ్చి బిల్లులు వేకరించి, అతను చెప్పబోయే కట్టుకథకు రంగం సిద్ధం చేసుకొన్నాడు.

హత్య జరిగినరోజు మధ్యాహ్నం 2-30 గంటలకు లక్ష్మణరావు అశోక్ నగర్, సంజీవరెడ్డినగర్‌లో నివసిస్తున్న డాక్టర్ రాజు బంధువులకు పోన్ చేసి, శ్రీమతి బంగారమ్మ ఇంటనుండి వెళ్ళారనీ, మీ ఇంటికి వచ్చారా అని వారిని ప్రశ్నించాడు.

ఆ ఉదయం 10-30 గంటల ప్రాంతంలో బ్లైట్ కంపెనీనుండిసూట్ వేసుకొని, నల్ల కళ్ళద్దాలు పెట్టుకొన్న ఒక పుడుసుడు, జుట్టు కత్తిరించుకొన్న ఒక శ్రీ శ్రీమతి బంగారమ్మ ఇంటికి వచ్చారనీ, వారికి తాను ఒకసారి మంచి నీళ్ళు, ఒకసారి కాఫీ ఇచ్చానని లక్ష్మణరావు బంగారమ్మ బంధువులకు, పోలీసులకు చెప్పాడు. వచ్చిన పుడుసుడు ఆంధ్రప్రాంతం తెలుగు, మహిళ హిందీ మాట్లాడారనీ. శ్రీమతి బంగారమ్మ తనకు పది రూపాయలు ఇచ్చి కోడిగుడ్లు తెమ్మని బయటకు పంపారనీ, తాను బయటికి వెళ్ళే సమయానికి వచ్చిన ఇద్దరూ, శ్రీమతి బంగారమ్మ ఇంట్లోనే వున్నారనీ, అప్పటికి శ్రీమతి బంగారమ్మ ముఖంలో ఎటువంటి ఆందోళన లేదని కూడా లక్ష్మణరావు తన కట్టుకథలో చెప్పాడు.

తాను 2 గంటలకు తిరిగి వచ్చేటప్పటికి ఇల్లు తాళం పెట్టివుందనీ, మామూలుగా ప్రక్క ఇంటిలో యిచ్చే తాళాన్ని తీసుకొని ఇంట్లోకి వెళ్ళగా పేపర్లు చిందరవందరగా పడివున్నాయనీ, ఫాన్ తిరుగుతోందనీ అతను చెప్పాడు.

శ్రీమతి బంగారమ్మ తప్పిపోయినట్లు భావించి, ఆమె బంధువులు పైపాయిడ్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు.

అయితే డిసెంబర్ 2-వ తేదీన శ్రీ శాంతయ్య, శ్రీ రాములు అనే ప్లంబర్‌లు నీటివాల్వును మూసివేయడానికి గోతివద్దకు పోయి అందులో శ్రీ మృత దేహాన్ని చూసి, ఆ ఫ్లాట్స్‌లోని వారికి చెప్పడంతో దాని శ్రీమతి బంగారమ్మ శవంగా గుర్తించడం జరిగింది.

అనంతరం ఈ కేసును హత్యకేసుగా మార్చి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

తలపై తగిలిన నాలుగయిదు పెద్ద దెబ్బలే శ్రీమతి బంగారమ్మ మృతికి కారణమని పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడయినట్లు కమీషనర్ చెప్పారు.

శ్రీమతి బంగారమ్మ తన బంధువుల గ్రామమైన వర్షిమ గోదావరిజిల్లా లంకల కోడేరు నుండి లక్ష్మణరావును యింట్లో పనిచేసేందుకు తెచ్చుకొని, తన స్వంత కొడుకుగా చూసుకొన్నట్లు తెలిసింది.

ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది.

# పేదల సంక్షేమమే తె.దే. ప్రభుత్వలక్ష్యం

నంద్యాల, డిసెంబర్ 7:

35 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంపైన నమ్మకం కోల్పోవడం వల్లనే తె. దే. పార్టీపై నున్న విశ్వాసం కొట్టి రాష్ట్ర ప్రజలు తెలుగుదేశాన్ని అఖండ విజయం కలిగించారు. తెలుగు సోదరులకు తెలుగు ఆడపడుచులకు తానెంతో ఋణపడి వున్నానని, చిరంజీవులకు తన అశీస్సులను అందిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు.

బుధవారం సాయంత్రం నంద్యాల పంచాయతీ సమితి కార్యాలయ భవనమునకు శంకుస్థాపన చేస్తూ, సమితి కార్యాలయం ఆవరణలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తినడానికి తిండిలేక పేదప్రజలు అతి కిరకట్టమైన జీవనము గడుపుతున్నారు. 10 శాతం ప్రజలు దరిద్ర రేఖకు దిగువన వసతినిస్తున్నారు. పేదల సంక్షేమం కోసం తె. దే. ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి, వారి పరిస్థితిని మెరుగుపరచేందుకు అహర్నిశలు గట్టిగా కృషి చేస్తున్నదని శ్రీ రామారావు అన్నారు.

సబ్సిడీ బియ్యం పథకం వల్ల రాష్ట్ర ప్రభుత్వ బొక్కసానికి రూ. 120 కోట్లు నష్టం వస్తున్నా పేద ప్రజాసేకం సంక్షేమం కోసం, వారి జీవనోద్ధరణ కోసం తాము, తమ పార్టీ, తమ ప్రభుత్వం ఈ మేరకు ఖర్చు పెట్టక తప్పలేదని, పేద ప్రజా సంక్షేమమే తమ తె. దే. ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అయన పునరుద్ఘాటించారు.

రూ. 2ల బియ్యం పథకం యధావిధిగా కొనసాగుతుందని, నేడు బజారులో రూ. 4ల ధరతో పేదలు బియ్యంకొనటం భారమైన పని అని, అయితే ధనికులనే బియ్యం వండుకుంటారు, మధ్య ఉద్యోగులు, పేదలకు ఈ సబ్సిడీ బియ్యం దక్కకుండా చేయవద్దని వారిని కాసర్థిస్తూ వున్నానని శ్రీ రామారావు అన్నారు.

నంద్యాల పురపాలక సంఘ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ ముఖ్యమంత్రి తాను కోస్తాలో పుట్టినా రాయలసీమ ప్రజలపిత భావిస్తున్న అదాదింటబడిన వాడినేనని. అందువల్ల తనకు రాయలసీమ వాసులపై మక్కువ ఎక్కువని, రాష్ట్రంలో నేడు గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత యివ్వడం జరుగుతోందని, పల్లెలు మరిగిపోతున్నాయి, ప్రాథమిక పాఠశాల విద్యాసాధికి ఒక ఇల్లు నేడు అవసరమన్నారు. ఇన్ని పుణ్యక్షేత్రాలు కలిగి రాజకీయంగా మంచి పేరు కలిగి మంచి చైతన్యము కలిగిన నంద్యాల పట్టణ పురపాలక సంఘానికి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన గావించడం తమకు ఎంతో సంతోషకరంగా వుందని శ్రీ రామారావు అన్నారు.

మునిసిపాలిటీలకు నిధులు కేటాయించడంలో దౌర్జన్యం అనివార్యమై నప్పటికీ తె. దే. ప్రభుత్వంలో ఎక్కువ నిధులు కేటాయించి మున్సిపాలిటీల ఎరిదిలోని పేదప్రజల అభివృద్ధికి తన ప్రభుత్వము గట్టి కృషి చేస్తోందని అయన అన్నారు.

సీతారామపురంలోని బలహీన వర్గాల వారికి నిర్మించిన శాశ్వత గృహ సముదాయమునకు ముఖ్యమంత్రి ప్రారంభోత్స

(6వ పేజీ చూడుడు)

## రైతు నేస్తం 'బట్టమేక' పక్షుల రక్షణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, డిసెంబర్ 7:

అంతరించి పోతోందనుకొన్న పక్షి, "బట్టమేక"ను అటవీశాఖాధికారులు కర్నూలు జిల్లా ఆదవుల్లో కనుగొని, దాని అభివృద్ధికి అనేక చర్యలు తీసుకొంటున్నారు.

కర్నూలు జిల్లా నందికొట్కూర్ తాలూకా రోళ్ళపాడు గ్రామ ప్రాంతంలో అటవీశాఖాధికారులు గత ఆగస్టులో మూడు బట్టమేకలను చూశారు. అప్పటినుండి ఈ పక్షుల కోసం ఈ శాఖాధికారులు తీవ్ర ప్రయత్నం చేశారు. ఫలితంగా అదే తాలూకాలో 13 బట్టమేకలను కనుగొనడం జరిగింది.

పక్షం రోజుల క్రితం నాలుగు చోట్ల బట్టమేకలు కనుగొనడం జరిగింది. ఈ పక్షుల గూళ్ళను, రెండు బట్టమేక పిల్లలను అటవీశాఖ అధికారి శ్రీ అబ్దుల్ కరీం తన సిబ్బందితో కలసి కనుగొన్నారు. ఈ పక్షి మానవులకు విషాహారమైన కప్పలను, పాములను తినడం వల్ల పంటపొలాలకు ఎంతో మేలు చేస్తుంది. ఈ పక్షి ఎగురలేదు. పరుగెత్తుతుంది. ఉష్ట్ర పక్షిని పోలి ఉంటుంది.

పంట పొలాలను పాడుచేసే మిడతలు, ఇతర కీడు పురుగులు ఈ పక్షికి ఇష్టమైన ఆహారం కనుక దీనిని రైతులకు మిత్రపక్షిగా పేర్కొంటారు. ఈ పక్షి గూడా సునాయాసంగా కుక్కలు పట్టుకుంటాయి.

ఈ పక్షుల సంరక్షణకు నంద్యాల కొట్కూర్ తాలూకాలోని రోళ్ళపాడు, అలుగునూరు, చెరుకు చెర్ల, సుంకేశుల గ్రామ ప్రాంతాలలోని 1600 హెక్టార్ల భూమిని రిజర్వు చేయాలని అటవీశాఖాధికారులు నిర్ణయించారు.

రెండు దశాబ్దాల క్రితం ఈ పక్షులు మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలో గూడా ఉన్నట్టు వివేదికలు ఉన్నాయి. ఇటువంటి పక్షులు రాజస్థాన్‌లో అయితే వందలు, గుజరాత్‌లో 50-60 వరకు ఉన్నట్లు తెలుస్తోంది.

# రాష్ట్రానికి మరో 6.61 కోట్ల గృహనిర్మాణ పథకం మంజూరు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

అంధ్ర ప్రదేశ్‌లో కొత్తగా మరో రు. 6.61 కోట్ల గృహనిర్మాణ పథకాన్ని అమలు జరిపేందుకు హడ్కో అమోదించింది.

ఈ పథకం క్రింద 78 శాతం కొత్త ఇళ్ల గ్రామీణ ప్రాంతాలలో నిర్మిస్తారు. అంధ్ర ప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ 20 అంశాల కార్యక్రమంక్రింద 7686 ఇళ్లను గ్రామీణ ప్రాంతాలలో నిర్మిస్తుంది ఒక్కొక్క ఇంటికి రు. 2700 ఖర్చవుతుంది. రాష్ట్రంలోని 11 పట్టణాలలో అంధ్ర ప్రదేశ్ హౌసింగ్ బోర్డు కూడా 1840 ఇళ్లను నిర్మిస్తుంది]

అంధ్ర ప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో చాలా గ్రామాలలో, 12 రాష్ట్రాలలోని 47 నగరాలు, పట్టణాలలో అమలు జరిపే 66 కొత్త గృహ నిర్మాణ పథకాలను హడ్కో అమోదించింది. ఈ పథకం అమలుకు మొత్తం రు. 27.97 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో రు. 17.15 కోటు హడ్కో ముందుగా ఋణంగా విలస్తుంది.

ఈ పథకాల అమలు పలితంగా 22423 ఇళ్లు నిర్మింపబడుతాయి. 700 నివేశన స్థలాలను అభివృద్ధి పరచడం జరుగుతుంది. 18816 లెట్రిన్‌లకు నీటి వసతి కల్పించబడుతుంది.

కొత్తగా మంజూరు చేసిన పథకాల వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేది అంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, రాష్ట్రాలు.

ఇప్పుడు హడ్కో కార్యకలాపాలు 19 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలలోని 562 నగరాలు, పట్టణాలు, కొన్నవేల గ్రామాలకు విస్తరించబడినవి.

## హైదరాబాద్ వద్దనే సైన్సు నగరం: కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాద్, డిశంబర్ 7:

సైన్సు నగరాన్ని హైదరాబాద్ సమీపంలో నెలకొల్పవలసిందిగా అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

సైన్సు నగరం నెలకొల్పడానికి హైదరాబాద్ తగిన ప్రాంతమని, ఇందుకు కావలసిన సమస్త సదుపాయాలు ఇక్కడివున్నాయని అధికార ప్రతినిధి ఒకరు విలేకరులకు చెప్పారు. సైన్సు నగరం గురించి అంధ్రప్రదేశ్ ఒక్కటే కేంద్రానికి ఇలాంటి ప్రతిపాదన చేసినట్లు కూడా అయన తెలిపారు.

# రాష్ట్రానికి కేంద్ర నిధులు: ప్రణబ్ వాగ్దానం

న్యూఢిల్లీ, డిశంబర్ 7:

అంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు మంగళ, బుధవారాలు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీని కలుసుకొని వరదబాధితుల సహాయార్థం వెంటనే నిధులు విడుదలచేయాలని విజ్ఞప్తి చేశారు.

చెరకు పద్దతుధరకు సంబంధించి 1982-83 సంవత్సరానికి సహాయం వెంటనే విడుదలచేయాలని కూడా శ్రీ భాస్కరరావు కోరగా వెంటనే రూ. 25 కోట్లు విడుదల చేయడానికి కేంద్ర ఆర్థిక మంత్రి ఒప్పుకొన్నారు.

పందకోట్టమేరకు అదనంగా ఓపెన్ మార్కెట్‌లో ఋణ సేకరణతో సహా రూ. 150 కోట్ల కేంద్ర సహాయానికి రాష్ట్రం చేసిన అభ్యర్థనను ఆరవ ప్రణాళికలో రాష్ట్రం బాటాను ప్రస్టీలో వుంచుకొని పరిశీలిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ వాగ్దానం చేశారు.

గ్రామాలలో వ్యవసాయదారులకు ఒక సంస్థ ద్వారా స్వల్పకాలిక దీర్ఘకాలిక ఋణాలు, మార్కెటింగ్ సౌకర్యాలు సమకూర్చాలని అంధ్రప్రదేశ్ చేసిననూచనను కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని, ఇందుకు సంబంధించిన ఆదేశాలు జారీ అవుతాయని శ్రీ ప్రణబ్ ముఖర్జీ చెప్పారు.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు మంగళవారం నాడు కేంద్ర వ్యవసాయమంత్రిని కూడా కలుసుకుని సత్వరం వరద బాధితులకు సహాయ నిధులు విడుదల చేయాలని కోరారు.

## బాంకు దోపిడీ

అమృతసర్, డిశంబర్ 7:

ఇక్కడ గురునానక్ దేవ్ యూనివర్సిటీ కాంపస్‌లోని పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు బ్రాంచిలో ముగ్గురు సాయుధులు ప్రవేశించి రు. 1.45 లక్షలు దోచుకుని పారిపోయారు.

ఈ దోపిడి మధ్యాహ్నం 12 45. గంటలప్పుడు జరిగింది. దోపిడి దొంగలు తుపాకి చూపి బ్యాంకు సిబ్బందిని గోడల వైపు తలలు త్రిప్పమన్నారు. టెలిఫోన్ తీగలు కత్తిరించారు. మేనేజరు దగ్గర నుండి బలవంతంగా తాళాలు తీసుకుని స్ట్రాంగ్‌రూములోని డబ్బు తీసుకున్నారు. దరిమిలా బ్యాంకు సిబ్బందిని ఒక గదిలో వేసి తాళం వేశారు. స్కూటరు మీద పరారయినారు.

హైదరాబాదు, డిశంబర్ 7:

దేశంలో అపారంగావున్న వృక్ష సంపద వినియోగానికి ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలని ప్రముఖ శాస్త్రవేత్త ప్రొ. పై. నాయుడమ్మ సూచించారు.

# నగరంలో మళ్లీ రెండు దోపిడీలు

హైదరాబాదు, డిశంబర్ 7:

నగరంలోని మల్కాజిగిరి ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున ఒక్కగంట వ్యవధిలో రెండు బందిపోట్లు జరిగాయి.

తెలతెలవారుతున 3 గంటల ప్రాంతంలో అయిదుగురు బందిపోట్లు దీనదయాళ్ నగర్‌లో ఒక ఇంట తలుపు తట్టారు. ఇంటివారు తలుపు తీయగానే బందిపోట్లు పిస్తోళ్ళు, కర్రలతో వారిని బెదిరించి సుమారు అయిదువేల రూపాయ విలువ చేసే బంగారం వెండి ఆభరణాలు దోచుకుని పారిపోయారు.

ఒక గంట అనంతరం బందిపోట్లు అక్కడికి సమీపంలోవిరాధాకృష్ణకాలనీలో మరో ఇంటిపై దాడిచేసి నౌకరునుకొట్టి ఇంటివారినుండి ఏడువేల రూపాయల సొమ్ము దోచుకున్నారు.

## లారీబోల్తా పడి 8 మంది యాత్రీకుల మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 7

నెల్లూరుజిల్లా రాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఒక లారీ బోల్తా పడగా 8 గురు వ్యక్తులు మరణించారు. 50 మంది గాయపడ్డారు.

పెంచలకోన దేవాలయానికి వీరంతా లారీలో తీర్థయాత్రకు పోతుండగా ఈ దుస్సంఘటన జరిగినట్లు ఇక్కడ పోలీస్ ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది.

గాయపడినవారిని కొందరిని రాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మరికొందరిని నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. రాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## థియేటర్ మేనేజర్, యజమాని కొడుకు అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబర్ 7:

బషీర్‌బాగ్‌లోని సైక్లెన్‌థియేటర్ మేనేజర్ బుడన్‌ఖాన్, థియేటర్ యజమాని కుమారుడు టాపిక్‌లను పోలీస్‌లు అరెస్ట్ చేశారు.

ఆ థియేటర్‌లో ప్రదర్శింపబడుతున్న "కూలీ" చిత్రానికి టిక్కెట్లు ఇవ్వాలని శ్రీ శాంసన్ అనే మోటార్ మెకానిక్ వేధించడంలో పై ఇద్దరు శాంసన్‌ను చితగ్గొట్టగా అతను చనిపోయాడు.

మన సభ ఈ సెంటర్లో పెడితే చెప్పులు మాత్రం పడే అవకాశం వుంది - వేరేచోటు చూద్దాం పద!


## విమానాల ఢీ: 100 మంది మరణం

మాడ్రిడ్, డిసెంబరు 7:

దట్టమైన పొగమంచులో రెండు విమానాలు మాడ్రిడ్‌లోని బరదాస్ విమానాశ్రయంలో ఢీకొనగా 100 మంది మరణించారు. ప్రమాదం జరిగినప్పుడు ఒక విమానంలో 84 మంది వున్నారు.

## ఒకరోజు మాచ్‌లో వెస్టిండీస్ గెలుపు

జంషెడ్‌పూర్, డిసెంబరు 7:

ఇక్కడింగిసి ఒకరోజు ఇంటర్‌నేషనల్ క్రికెట్ మాచ్‌లో వెస్టిండీస్ జట్టు 04 పరుగులతో గెలిచింది. ఇంతవరకూ రెండు 4 ఒకరోజు మాచిలను వెస్టిండీస్ గెలుచుకున్నారు.

వెస్టిండీస్ 45 ఓవర్లలో 8 వికెట్లకు 33 పరుగులు చేయగా బాట్స్ 5 వికెట్లకు 229 పరుగులు చేసింది.

## ఎయిడ్స్ వ్యాధి

ఎయిడ్స్ వ్యాధి ఇప్పటికీ నయంకాని వ్యాధి. ఇది సోకకుండా జాగ్రత్తలు తీసుకోవడం మేలు. ఎయిడ్స్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ క్రింది సూచనలు పాటించండి.

1. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారితో లైంగిక సంపర్కం పెట్టుకోకండి.
2. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారి రక్తం ఎక్కించుకోకండి.
3. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారి రక్తం ఎక్కించిన సిరంజీలు, సూదులు వాడకండి.
4. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారి రక్తం ఎక్కించిన సిరంజీలు, సూదులు వాడకండి.
5. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారి రక్తం ఎక్కించిన సిరంజీలు, సూదులు వాడకండి.

ఎయిడ్స్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవడం మేలు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ (పి. డబ్ల్యు. డి) డిపార్టుమెంటు

## ఎంక్వైరీ ఫారం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయము
స్టోర్స్ డివిజన్, శ్రీశైలం ప్రాజక్టు

ఎంక్వైరీ నెం. DB/DI/159 Q/83-84 తేది: 8-11-1983

విషయం; పెన్‌స్టాక్ బల్క్ హెడ్ గేట్స్ కొరకు స్టెం రాడ్స్ సప్లయి చేయుట - కొటేషన్ గురించి.

షెడ్యూల్‌లో తెలిపిన విధంగా పెన్‌స్టాక్ బల్క్ హెడ్ గేట్స్ కొరకు స్టెం రాడ్స్ సప్లయి చేయుట (Supply of Stem Rods for Penstock bolk gates.) గురించి సీలువేసిన టెండర్లు దూప్లికేటులో ఈ కార్యాలయమునకు 1-1-1984 వ తేదీ మ. 3 గంటలకు లేదా అంతకు ముందుగా చేరునట్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు మ. 3-30 గంటలకు హైకోర్టు కాగోరు టెండర్‌దారుల సమక్షంలో తెరువబడును. వని మొత్తం విలువ పుమారు రూ. 50,000. టెండర్‌దార్లు ఈ దిగువ తెల్పిన నియమనిబంధనలు తెలుసుకుని షీట్లకు బద్దులై వుండవలెను.

### -: నియమ నిబంధనలు :-

టెండర్లు తెల్లకాగితంపైగాని లేదా టెండరుదారు లెటర్ హెడ్‌పైగాని టైప్ చేయబడి వుండాలి, లేదా సిరాతో స్పష్టంగా వ్రాయబడి వుండి టెండర్ దారులచే గాని లేదా అతని అధికార ఎత్తెత్తుగాని సంతకం చేయబడివుండాలి. ఒకవేళ నిర్దేశిత నమూనా ఫారం ఏదైనా కల్పించబడితే టెండర్‌దారుడు అందులోనే కోట్ చేయవలసి వుంటుంది.

(2) పెన్సిల్‌తో వ్రాయబడిన టెండర్లు పరిగణింపబడవు. ఏదైననూ మార్పు చేయవలసి వున్నచో, మార్పు చేయవలసివున్న స్థానం చుట్టూతా స్పష్టముగా మార్కు చేయాలి.

(3) కొట్టివేతలు, వ్రాసిన మేటర్ మీద మరల వ్రాయడం వంటివి చేయకూడదు. ఏదైనమా మార్పు చేయవలసి వున్నయెడల సదరు మార్పు చేయవలసిన స్థానాన్ని స్పష్టంగా మార్కుచేసి, అక్కడ సరైన మ్యాటర్‌ను వ్రాసి అతెస్టు చేయవలెను.

(4) టెండర్‌ను దూప్లికేటులో దాఖలు పరచవలెను. దూప్లికేటు నందు టెండరును మామూలు కవరులో వుంచి, కవరునకు ప్లాన్‌సకు సెయిటింగు గల కవరులో పెట్టవలెను. ఈ కవరును మూసివేసి టెంపరింగు లేకుండకోసం సీలు వేయాలి: బిడ్డరుమా వగైరాలు కాకుండా టెండర్ వివరాలు మరియు రెఫరెన్స్ టెండర్ తెరువబడు తేదీ మరియు సమయం కూడా అడ్రసు వగైరాలతో కవర్ మీద స్పష్టముగా వ్రాయవలయును.

ఒకవేళ వివిధ రకాలైన పరికరాలకు టెండర్ పెట్టుచున్న పక్షంలో ప్రతి రకమైన పరికరానికి దేనికదే విడిగా దూప్లికేట్ టెండర్ పెట్టుకోవలెను. అయితే యీ అవార్డన్ని ఒక్కే కవర్‌లో జతపరచవలెను.

(5) టెలిగ్రామిక్ కొటేషన్‌లు అంగీకరించబడవు.

(6) టెండర్‌దార్లు తమ పేర్లు సేల్స్ టాక్స్ రిజిస్ట్రేషన్ నెంబరు తెలుపవలెను.

(7) గిమ్యుస్థానం వద్ద తెలియచేసిన శ్రీశైలం ప్రాజెక్టు సెంట్రల్ స్టోర్స్, శ్రీశైలం డామ్ ఈస్టు వద్దకు లేదా మద్రాస్-పూర్ రోడ్ రైల్వే స్టేషన్, దక్షిణ మధ్య రైల్వే, (గుంటూరు నుండి గుంతకల్లు మీటర్ గేజి) వద్దకు ఎస్ వో అక్షి నక్షి రేట్లు కోట్ చేయవలెను.

(8) కోట్ చేసినవేట్లు టెండర్ తేదీ నుండి రెండు నెలల కాలం వరకు నెగ్గబడినవి వుండవలెను.

(9) తెలియజరచిన రేట్లలో సామగ్రి ఖరీదు స్పష్టంగా తెలుపవలెను, బిల్లు ప్యాకింగు, వంపటి, మరియు ఇన్సూరెన్స్ వగయిరాలు అదనంగా చెల్లించబడును. అమ్మకం పన్ను సొమ్ము చెల్లించవలసిన తేదీ మరియు సొమ్ము ఏదైనా వుంటే అది కూడా టెండర్‌లో చూపవలెను. రాష్ట్రానికి పైలువల్లనుండి సామగ్రి సరఫరా చేయవలసి వున్నచో కనెక్షనల్ రేట్లు క్రింద సెంట్రల్ సేల్స్ టాక్స్ చెల్లించవలసి వున్నయెడల కనెక్షనల్ రేట్లు మాత్రమే తెలుపవలెను. రీఫండ్ కావలసినప్పుడు ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఆర్. ఆర్. తేది వగయిరాల పూర్తి వివరాలు తెల్పుతూ అవసరమైన "డి" ఫారం కాపీ చేయబడును.

(10) కొటేషన్ సమర్పించిన పక్షంలో మినహా కొటేషన్‌లు మెట్రిక్ యూనిట్లలోనే వుండవలెను.

(11) (ఎ) టెండర్‌తోపాటు దరావతు సొమ్ము డిపాజిట్ (ఇ.ఎం.డి) క్రింద ఆఫర్ చేసిన విలువలో 5% నకు పే ఆర్డర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీశైలం ప్రాజెక్టు వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీశైలం ప్రాజెక్టు టౌన్‌షిప్, బ్రాంచి నందు తీసుకొన్న బ్యాంకు డ్రాఫ్టు రూపేణా చెల్లించ వలెను. యీ సొమ్మునకు వడ్డీ యివ్వబడదు,

(బి) దరావతు సొమ్ము ఇతరవర్గపు టెండరు తిరస్కరించబడును.

పీఎఫ్ ఇంజినీర్ వద్ద రూ. 50,000 లకు స్టాండింగ్ దరావతు సొమ్ము డిపాజిట్‌గల టెండర్‌దారులు దరావతు సొమ్ము క్రింద ఆఫర్ చేసిన విలువలో 2% సొమ్ము మాత్రం చెల్లించవచ్చును.

(సి) విజయము పొందని టెండర్‌దారులకు దరావతు సొమ్ము తమ టెండరు తిరస్కరించబడినదని తెల్పుతూ సమాధానం వ్రాసిన వెంటనే లేదా టెండర్లు చెరటానికి నిర్దేశించిన ఆఖరు తేది ఏదైన మూడు నెలల తర్వాత టెండర్‌దారుని నుండి దరఖాస్తు మీద ఏదగాని ఏది ముందైతే ఆ మేరకు వాపసు చేయబడుతుంది.

(డి) కాంట్రాక్టు విలువ పెరిగినపుడు దరావతు సొమ్ములో ఏర్పడే వ్యత్యాసపు సొమ్మును విజయము పొందిన టెండర్‌దారు టెండర్ అంగీకరించిన తదిన సదర సొమ్ము మా వద్దనే ఉంచబడును, దీనికి ఏ విధమైన వడ్డీ వుండదు.

(12) నత్వేజీ ఆర్డర్ ముట్టిన తేదీ నుండి గమ్యస్థానం వద్ద సామగ్రి డెలివరీ చేయటానికి కావలసిన వ్యవధిని తప్పకుండా తెలియవర్చాలి. ఇదే కాంట్రాక్టు క్రింద వుండును.

(13) సామగ్రి సైటువద్ద చేరిన పిదప అది తనిఖీ చేసిన పిదప పూర్తి సొమ్ము చెల్లించబడుతుంది.

(14) ఏ కారణములు తెలుపకుండగనే ఏదేని లేక అన్ని టెండర్‌లను తిరస్కరించు అధికారం కొనుగోలుదారులకు గలదు. పరిమాణాన్ని తగ్గించుటకు లేదా పెంచుటకు మరియు టెండర్‌లోని ఏదేని బిడమును తొలగించుటకు కూడా కొనుగోలు దారులకు అధికారం గలదు.

(15) కాంట్రాక్టు యొక్క విలువలో 5% సొమ్ముకు సమానం కావటానికి గాని విజయము పొందిన టెండర్‌దారుని దరావతు సొమ్ము క్రింద క్రితం చెల్లించిన సొమ్ముతోబాటు మరల మిగిలిన సొమ్ము చెల్లించవలసినదిగా కోరవచ్చు. ఇది సెక్యూరిటీ డిపాజిట్ క్రింద దాచిపెడతారు కొనుగోలుదారు సదరు సొమ్మును కాంట్రాక్టు విజయవంతంగా నిర్వహించడానికి సెక్యూరిటీగా తమ వద్ద వుంచుకొనవచ్చు ఈ క్రింది విధంగా ఉపయోగించబడును.

(16) సెక్యూరిటీ డిపాజిట్ క్రింద సొమ్ము ముట్టిన పిదప టెండరు దారునికి నత్వేజీ ఆర్డరు ఇవ్వబడుతుంది. దీనితో పాటించవలసిన నియమ నిబంధనలు డెలివరీ వగైరాలు తేదీ తెలియ జేయబడివుంటుంది. ఇది రిజిష్టర్డు పోస్టు విత్ అక్నాలెడ్జిమెంటు ద్వారా పంపబడుతుంది.

(17) కాంట్రాక్టర్‌గా విలువబడే విజయము పొందిన టెండర్‌దారుడు నత్వేజీ ఆర్డర్‌కు తన అంగీకారాన్ని తెల్పుతూ, సప్లయిలు ప్రారంభించుటకు వ్రాత మూలకంగా తన సమ్మతిని వ్రాసి ఇవ్వవలెను. డెలివరీ కాలం కాంట్రాక్టరుకు నత్వేజీ ఆర్డరు ముట్టిన తేదీ నుండి నిశ్చయించబడుతుంది.

(18) నత్వేజీ ఆర్డర్‌లో తెలియచర్చిన రేట్లలో ఏ విధమైన మార్పులు అనుమతించబడవు.

(19) సామగ్రి చేరిన పిదప కొనుగోలుదారు వాటిని పరిశీలించి వాటిలో ఒకవేళ ఏదైన సామగ్రి తక్కువగ వున్నట్లు లేదా లోపం వున్నట్లు కనబడితే పనయి ఎన్టిమేట్లు అందిన తేదీ నుండి 10 రోజులలోగా వ్రాత మూలకముగా కాంట్రాక్టర్‌కు తెలియజేయడం జరుగుతుంది.

(20) లోపంవున్న సామగ్రికి బదులుగా క్రొత్త సామగ్రిని కాంట్రాక్టరు తన సొంత ఖర్చుపై కొనుగోలుదారు నుండి ఈ పిదపటంలో సమాధానం

# మహబూబ్‌నగర్‌లో ఏకాత్మతాయజ్ఞరథం

మహబూబ్‌నగర్, డిశంబర్ 7:

ఏకాత్మతాయజ్ఞరథాలు ఉదయం 6 గంటకు ఇళ్ళకు వచ్చి నప్పుడు ప్రజలు ఘన స్వాగతం చెప్పారు. నరసింగరావు వ్యాయామ శిక్షణ సహస్రనామ వరసంచికారు. షాడ్‌నగర్‌లో చిన్మయానంద్ ప్రసంగించారు భారత మాత, గంగాజలం వున్నా రథాలకు పూర్ణకుంభంతో స్వాగతం ఇచ్చారు, శ్రీ గిన్నారెడ్డి పతాకాన్ని ఆవిష్కరించగా, సమితి అధ్యక్షుడు మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ సహదేవ్, శ్రీ కొండారెడ్డి జానపన సత్యుడు శ్రీ

# టెలిఫోన్లు ఓ రోజు

ఉదయం 9 కి పాఠశాల, మధ్యాహ్నం 2 కి ఆసియా బాడ్మింటన్, చాంపియన్‌షిప్, సాయంకాలం 7 కి రెస్టారెంట్ స్టాటిక్ విద్యుదీయదాగం, జాలరుల నృత్యం, అభిమన్యు బృందం, ఏకిముందు నాటిక - రెండోరోజు తెలుగులో వార్తలు, మానసిక వైకల్యం, పట్టుపరిశ్రమ, చిత్రలహరి, జాతీయ కార్యక్రమం, ఆసియా బాడ్మింటన్.

చంద్రశేఖర్ ప్రభృతులు పాల్గొన్నారు.

సుమారు 30 వేల మంది ప్రజలు రథాన్ని చూడటానికి వచ్చారు. (కం)

ముదిన తేదీ లగాయతు ఒక నెలలోగా సప్లయి చేయవలసి వుండును. సప్లయిలో జాప్యం జరిగితే విధించబడు జరిమానా వివరాలు ఈ దిగువ ఇవ్వబడినాయి.

(21) వర్చేజు ఆర్డర్‌లో నిర్దేశించివున్న గడువులోగానే సప్లయి జరగాలి. కొనుగోలు దారునిచే తెలియచేసిన కాలం పొడిగింపబడనిదే తప్ప, నిర్దేశిత గడువు కాలం పూర్తికాగానే వర్చేజు ఆర్డరు దానికదే రద్దయిపోవును. గడువు కాలంలో సప్లయి చేసే పక్షంలో ఈ క్రింది విధంగా జరిమానా వుంటుంది.

(22) జరిమానాలు:— కాంట్రాక్టర్ గడువు తేదీలోగా సామగ్రిని సప్లయి చేయనప్పుడు లేదా కనసైన్‌మెంటును సప్లయి చేయకున్నప్పుడు లేదా లోపంవున్న వాటి విషయంతో సమాధానం అందిన విమ్మట తగినసమయంలో వాటిని పరిచేయడంగాని లేదా వాటి స్థానంలో కొత్తవి సప్లయి చేయడంగాని చేయనిపక్షంలో కొనుగోలుదారు ఈ క్రింది విధంగా వ్యవహరించుటకు అధికారం గలదు.

(ఎ) నష్ట పరిహారాన్ని కాంట్రాక్టర్ నుంచి రాబట్టుకోవడానికి జరిమానా కాకుండా కాంట్రాక్టర్ సప్లయి చేయలేక పోయినటువంటి స్టోర్స్ ధరలో 2% సొమ్మును, గరిష్టంగా 5% నకు లోబడి, అకాయివున్న స్టోర్స్ డెలివరీ చేయవలసినదాని క్రింద వసూలు చేయబడును.

(బి) డెలివరీనకు గడువుకాని కనసైన్‌మెంటు విషయంలో, నిర్దేశించి వున్న వివరాలతో ఏకీభవించు సామగ్రి, కాంట్రాక్టర్‌వద్ద వెంటనే అభించనిపక్షంలో అట్టి సామగ్రిని కాంట్రాక్టర్‌కు తెలియజేయ నవసరం లేకుండానే కాంట్రాక్టు మీ అతని బాధ్యతపై పేరేచోట కొనుగోలు చేయబడవచ్చును.

(సి) కాంట్రాక్టును లేదా అందులోని ఏదైనా భాగాన్ని రద్దు చేయాలని నిర్ణయిస్తే, స్టోర్సును కాంట్రాక్టర్ బాధ్యత మరియు అర్చులపై కొనుగోలు చేయబడవచ్చును.

(డి) కొనుగోలుదారుని యిష్ట ప్రకారం సెక్యూరిటీ డిపాజిట్‌ను పూర్తిగా లేదా పాక్షికంగా శుద్ధపరచుకోబడవచ్చును.

పైన (ఎ) (బి) లేదా (సి) ప్రకారం చర్య తీసుకోవలసి వున్నప్పుడు దానిమూలంగా కొనుగోలుదారునకు లాభంవస్తే అది కాంట్రాక్టరుకు ఇవ్వబడదు.

(23) కాంట్రాక్టర్‌కు సెక్యూరిటీ డిపాజిట్ సొమ్ము దరిమిలా సెక్యూరిటీ డిపాజిట్‌తోపాటు కాంట్రాక్టర్ పరిభాస్తు పెట్టుకుంటే అతను సొమ్ము చెల్లించిన పిదప 2 నెలలోగా గాని లేదా గ్యారంటీ కాలం పూర్తియైన పిదపగాని ఏది చివరిగా వస్తే ఆ మేరకు వాపసు చేయబడుతుంది.

(24) సప్లయిదారు ప్రతిపాదించిన నిబంధనలలో ఏమి వున్నప్పటికి, కొనుగోలుదారు కుదుర్చుకొన్న కాంట్రాక్టుకు సంబంధించి, కొనుగోలు ఆర్డరు గురించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు పరిధిలోని కోర్టులలో మినహా యితర కోర్టులలో దావా వేయరాదు.

(25) పైన చెప్పిన విధంగా కొనుగోలు చేయవలసివున్న సామగ్రికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరఫున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సీటి పాదుదల & విద్యుచ్ఛక్తి శాఖ అధికారిచే గాని లేదా కొనుగోలు దారునిచే నియమించబడిన మరియు ఇతర అధికారిచే గాని వర్చేజ్ ఆర్డరు ఇవ్వబడుతుంది.

## SCHEDULE

Enquiry No. DB/DI/ 159Q-83-84 Dt. 8-11-83
Due on
Sub - Procurement of Stem rods for penstock bulk head gates of Srisailam Project.

| S. No. | Description of Materials | Quantity. |
|---|---|---|
| 1. | Lifting Stem of dia 135 MM M. S. Rounds of length 1830 MM confirming to IS 226 with hard chromium plated to 40 Microns with tolerence+5 MM on dia and + 20 MM on length with square thread 130 x 6 MM as per IS 4694-1968 of thread length 190 MM and 400 MM as shown in drawing No. 44109 2/12/C (1) | 2 Nos. |
| 2. | Lifting stem of dia 132 MM M. S. Rounds of lenth 8080 MM confirming to IS 226 with hard chromium plated to 40 Microns with tolerances+8 MM on dia a and+20 MM on length with square thread 130 MM x 6 MM as per IS 4694 1968 thread length 200 MM on both sides as shown in drawing No. 44109 9/12/C (2) | 2 Nos. |
| 3. | Stainless steel nut hexogenel head of dia 130 MM with square threads to match item No. 1 and 2 as shown in the drawing No 44109 62/12/C (3) | 2 Nos |

SPECIAL NOTE:- The drawing will be supplied on request of firms.

## గమనిక

( ) రేట్లు అంకెలలోను అక్షరములలోను తెలుపవలెను. (2) రేట్లు అన్ని సుంకములతో చేరి తెల్పవలయును. అయితే అమ్మకం పన్ను చేరి వుండరాదు. ఒకవేళ అమ్మకం పన్ను వర్తిస్తే అమ్మకం పన్ను శాతం కడగా తెలపాలి. (3) ఎంక్వైరీ ఆఫీసర్‌యొక్క క్లాజు నెం. 11 (1) ప్రకారం మీరు కోట్ చేసిన రేట్ల ఆధారంగా సామగ్రి విలువలో 5% వంతున పూర్తి ధరావతు సొమ్ము జతపరచని కొటేషన్‌లు అచ్చితంగా తిరస్కరించబడును. (4) సామగ్రిని ఎస్. ఓ. ఆర్. మాల్కాపూర్‌నకు గాని లేదా సెంట్రల్ స్టోర్స్, శ్రీశైలం ప్రాజెక్టుకు లేదా ఎస్. ఓ. ఆర్, హైద్రాబాదు/సికింద్రాబాదుకు డెలివరీకు సంబంధించిన రేట్లు తెలుపవలెను. ఎస్. ఓ. ఆర్. మాల్కాపూర్‌కు చేసే డెలివరీ విషయంలో రవాణా చార్జీల క్రింద రేట్లపైన 2% సొమ్ము మరియు ఎస్.ఓ.ఆర్. సికింద్రాబాదు / హైద్రాబాదుకు డెలివరీ నివయంలో 5% సొమ్ము, సెంట్రల్ స్టోర్స్, శ్రీశైలం ప్రాజెక్టుకు సామగ్రి డెలివరీ విషయంలో ఇతర సంస్థల రేట్లతో పోల్చి కలుపబడును. (5) కొటేషన్ వున్న కవరు పై భాగాన విషయం, ఎంక్వైరీ నెంబరు, తేది, గడువు తేది, దరావతుసొమ్ముజతపర్చివున్నవి లేనిది తెలుపవలెను. అవరు చేసిన సామగ్రి విలువ రు. 3000 లు మించి వున్నచో, ఏ విషయంలో నైనా మినహాయింపునకై తెల్యియు చేస్తే సదరు విషయం కూడ కవరుపైన తెలపాలి. (6) ఎంక్వైరీ షెడ్యూల్ ప్రకారం సైజులు, స్పెసిఫికేషన్ల సరైన వివరాలు తెలుపండి. లేనిచో కొటేషన్ అచ్చితంగా తిరస్కరించబడుతుంది. (7) కొటేషన్ నీలు వేసిన కవరు సంధ్యంచి సీలు చేయబడి వుండాలి. లేనిచో కొటేషను పరిశీలించబడదు.

ఎ. ఎ. హఫీజ్ బి.ఇ.
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
స్టోర్స్ డివిజన్, శ్రీశైలం ప్రాజెక్టు.

DIPB No. 2019/Advt.I/82/85

# యామినీ సంబంధ (16)

కథ: సూర్యదేవర * చిత్రాలు: గుడిపాటి




# పదవి నిలుపుకొన్న శ్రీకాకుళం ఛైర్మన్

శ్రీకాకుళం, డిసెంబరు 7: శ్రీకాకుళం మునిసిపల్ ఛైర్మన్‌పై ప్రతిపక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నదంలో ఛైర్మన్ శ్రీ ఎ.వి. రమణరావు నమరీక్షను లయ్యారు. ప్రతి పక్షం ఒకరు అనర్హులయ్యారు. కౌన్సిలర్లను కూడగట్టుకొన లేక పోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.

అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుపడానికి వోటింగ్‌కు ఆర్. డి. ఒ. శ్రీపుత్రు మాదవరావు నేడు కౌన్సిల్ హాలులో నేడు 10 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అయినా నిర్ణీత సమయంలో అనగా గం.10.30 లకు కోరం ప్రతిపక్షానికి చెందిన ఒక కౌన్సిలర్ శ్రీ బి. ఎస్. శాస్త్రి అధికార పక్షానికి చెందిన ఒక కౌన్సిలర్ శ్రీ జి.ఎ.సూర్యనారాయణ హాజరయ్యారు. శ్రీ శాస్త్రి తనతో పాటు ప్రముఖ న్యాయవాదిని తీసుకువచ్చి సమావేశాన్ని వాయిదా వేయాలని పిటిషన్ దాఖలు చేశారు. విశ్వాస తీర్మానంపై చర్చలు ముందుగా జరుగ లేదని చెబుతూ హైకోర్టు తీర్పును ఉదహరిస్తూ సమావేశాన్ని వాయిదా వేయాలని కోరారు. అయితే కౌన్సిలర్‌లు జందికి లేనంతగా ముందుగా తెలియ చేయడం జరిగిందని సమావేశానికి ఇద్దరు కౌన్సిలర్‌లు కూడా హాజరయ్యారు కనుక సమావేశాన్ని వాయిదా వేయడానికి బలమైన కారణం ఏదీ కనిపించ లేదని ఆర్. డి. ఒ. స్పష్టంగా చెప్పారు. అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ఆర్. డి. ఒ. ప్రకటించారు.

శ్రీకాకుళం మునిసిపల్ కౌన్సిల్‌లో 32 మంది కౌన్సిలర్‌లు ఇద్దరు ఎక్స్ ఆఫీషియోలు సభ్యులు గల కౌన్సిల్‌లో అవిశ్వాస తీర్మానం నిలబడాలంటే ప్రతి పక్షానికి 18 మంది సంఖ్యబలం కావాలి. అయితే 1 మందిని మినహాయిస్తే మిగిలిన వారు తమ అవిశ్వాస తీర్మానం వీగిపోవడంలో మరోసారి విజయం పొందారు. ఛైర్మన్ పదవికి ఎటువంటి పోటీ లేదు.

సమావేశం అనంతరం శ్రీ శాస్త్రి ఇతర ప్రతిపక్ష సభ్యులు ఈ విషయంపై తాము హైకోర్టులో పోరాడగలమని చెప్పారు. అధికార పక్షానికి చెందిన కౌన్సిలర్‌లు శ్రీ జి.ఎ. సూర్యనారాయణ, శ్రీ రామచంద్ర తదితర కౌన్సిలర్‌లు, ఛైర్మన్ పట్టణాభివృద్ధికి గణనీయమైన సేవలు చేశారని అన్నారు. మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఎ. వి. రమణరావు వ్రాతపూర్వకంగా 26 మంది సభ్యులు గల 26 మంది సభ్యులలో 39 నెలలో రెట్టింపు అభివృద్ధి, ప్రజా సేవను నిరిస్తూని చెబుతూ తమపై నమ్మకం పెట్టుకున్న కౌన్సిలర్‌లకు, ప్రజలు తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్ష సభ్యులకు ఒక ప్రకటనలో అధికారం కోసం కాదు అభివృద్ధి కాదని ప్రజా సేవే పట్టణాభివృద్ధికి తమకు చేయూత నివ్వాలని కోరారు. (క)

# నామినేషన్ ద్వారా విద్యార్థి సంఘం ఏర్పాటు ఉద్యమం

శ్రీకాకుళం, డిసెంబరు 7: శ్రీకాకుళం ఎడ్యుకేషన్ ట్రస్టు జూనియర్ కాలేజీ యూనియన్ అధ్యక్షుడు సంపూర్ణకు, కార్యదర్శిగా పనిచేసిన శ్రీ టి. సత్యనారాయణ మొదలైన ప్రారంభోత్సవం చేస్తూ, విద్యా సంబంధిత సమస్యలకు పరిష్కారం కనుక్కోవడం ప్రతిపక్షంలోనే సాధ్యమని అన్నారు.

వివిధ యూనియన్‌లు పదవీ విరమణ పొందుతున్న ఎన్టీఆర్ జూనియర్ కాలేజీలో అనుసరించిన నామినేషన్ పద్ధతిని అధ్యక్షులు మిక్కిలి ప్రశంసించారు. ప్రభుత్వ కళాశాలలో కూడా సంక్షేమము ప్రయోజన కరంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులను శ్రీ సత్యనారాయణ ప్రబోధించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎన్.వి.శ్యామ్‌రావు పాల్గొని మాట్లాడారు. కాలేజీ ప్రిన్సిపల్ అధికారి శ్రీ ఆశీర్వాదం నివేదిక సమర్పించారు.

కళాశాల కమిటీ అధ్యక్షులు శ్రీ పి. రామయ్య - కుమారి టి.విజయలక్ష్మి, ఎం. ఎల్. ఎ. కళాశాల వార్షికోత్సవ కళాశాల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసరావు నివేదిక సమర్పించారు యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎం. రవి కుమార్ వందనాలు సమర్పించారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు సమర్పించబడినవి. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. (క)

# మహబూబ్‌నగర్‌కి పోలీసు కమీషన్ సందర్శన

హైదరాబాదు, డిశంబర్ 7

పోలీసు కమీషనర్ ఛైర్మన్ శ్రీ కోనరామచంద్రారెడ్డి మహబూబ్‌నగర్‌లో 8వ తేది సాయంకాలం 5-30 నుండి ప్రజల వద్ద నుండి పోలీసు శాఖ అభివృద్ధికి అభిప్రాయాలను సేకరిస్తారు.

# ఆనంతపూర్ మ్యుల్ ఖర్జి సిల్క్స్ లిమిటెడ్.

రిజిష్టర్డ్ ఆఫీసు: 21-344, గాంధీనగర్, అనంతపురము-515005.

1956 కంపెనీల చట్టంలో 640-బి సెక్షన్ క్రింద సభ్యులకు నోటీసు

1983 సెప్టెంబరు 18 నాడు జరిగిన బోర్డు ఆఫ్ డైరక్టర్ల సమావేశంలో వీరిచే తీర్మానించబడిన ప్రకారం పారితోషికం మరియు ఇతర నిబంధనలపై శ్రీ ఎ. జి. శ్రీనివాస రెడ్డిను మేనేజింగ్ డైరెక్టరు గాను శ్రీ జి. డి. త్యాగరాజయ్యను ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు గాను మరియు శ్రీ పి. లక్ష్మన్నను కంపెనీల్ డైరెక్టరు గాను 1984 సెప్టెంబరు 18 నుండి ఐదేండ్ల పాటు నియమించుటకు అంగీకారం పొందుటకై 1956 కంపెనీల చట్టం లోని సెక్షన్ 269, 309 మరియు ఇతర అనుమతించు నిబంధనల క్రింద భారత ప్రభుత్వమునకు దరఖాస్తు చేయబడుతున్నదని ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

బోర్డు ఉత్తర్వులతో
సం. శ్రీమతి ఎం. హేమలత
డైరెక్టరు

# డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి

## న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్,

ఎస్టేట్ మెయింటెనెన్స్

టెండర్ నెం. NFC/EE/EM/6/83 డి.ఎ.ఇ హౌసింగ్ కాలనీ హైదరాబాదు నందుగల పౌర డిస్పెన్సరీ బ్లాకునకు ఇంటర్నల్ మోడిఫికేషన్స్ చేయుటకు సివిల్ పనులు మరియు డిస్పెన్సరీ బ్లాకునకు చెయిన్-లింక్ పెన్సింగ్ ఏర్పాటు చేయుటకగాను సీలువేసిన టెండర్లు 19-2-1983 నాడు మ. 2 గంటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎస్టేట్ మెయింటెనెన్స్) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇ.సి.ఐ.ఎల్ పోస్ట్, హైదరాబాద్-52762 వారిచే కోరబడుతున్నవి. అంచనా విలువ రు. 52,000. ఎరారత్తు సొమ్ము డిపాజిట్ రు. 1300 నియమ నిబంధనలను వ్రాత మూలకమైన అభ్యర్థన పెట్టుకొని దానితో పాటుగా రు. 10 లకు (తిరిగి యివ్వబడదు) మానేజర్ (ఫైనాన్స్) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, వారీకర్ హెడ్ పోస్టాఫీస్, సికింద్రాబాద్ వద్ద చెల్లించబడునట్లు తీసికొన్న క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించి, చెల్లు బాటులోగల ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, మరియు యితరవంటి స్థాయిగల పనులు చేయుటకు సాంకేతిక సంస్థగల, అరిక స్థోమత నిదర్శనములు దాఖలపర్చి తేదీ 8-12-83 నుండి 15-12-1983 వరకు ఉ. 9-30 మరియు మ. 3-30 గం.ల మధ్య పొందవచ్చును. davp 645 (354) 83

# GANGAPPA CABLES Ltd.

Registered Office:
Uppal Road, Hyderabad-39

## NOTICE

The Share Certi icates are issued to the following shareholders are reported to have been lost and a request has been made by them to issue Duplicate Share Certificate (s).

| SL. No. | NAME | SHARE CERTIFICATE No |
|---|---|---|
| 1. | Mr. Atma Ram Gupta | 03419 |
| 2. | Mrs. Jena Ethiraj | 02401 |
| 3. | Mrs. S. Manmohan | 01145 & 01146 |

The Company will consider issuing Duplicate Share Certificate(s) if no objection is received within 15 days from the date of publication of this notice.

for GANGAPPA CABLES LIMITED.
Sd/ LAKSHMINARASIMHARAO GUDUR
Finance Manager-Cum-Secretary.

# ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

రామగుండం డివిజన్

## నోటీసు

శ్రీ డి. లక్ష్మణస్వామి,
ప్లా॥ ఆదినారాయణ,
పిట్టర్, 18 మై. వా. పవర్‌హౌస్,
గోదావరి ఖని

నీవు తేది: 4-4-1983 నుండి వరుసగా ఏకదైనా పెలవుగాని లేక అనుమతి గాని లేకుండా పనికి హాజరు కానందున కారణము తెలుపవలసిందిగా ఒక నోటీసును నీ యింటి చిరునామాకు ఎంపడమైనది. "ఇట్టి చిరునామా దొరకు యిక్కడ లేదు గాన వాపసు చేయడమైనది" అని పోస్టు వారు సదరు ఆ నోటీసును వాపసు చేశారు.

కంపెనీ నియమ నిబంధనావళి 16 (16) ప్రకారము ఒక కార్మికుడు వరుసగా (10) పది దినములకంటే ఎక్కువ రోజులు నాగాలు చేసినచో అతనిపై క్రమశిక్షణ చర్య గైకొనబడును.

ఇందు మూలముగా నీకు తెలియజేయునది ఏమనగా నీవు నీ పైన ఉన్న నేరమునకు పని నుండి ఎందుకు బర్తరఫ్ చేయకూడదో లిఖితపూర్వక సంజాయిషిని, (3) మూడు రోజులలో తెలియపరచుచూ నీవు డిప్యూటీ చీఫ్ ఇంజనీయర్, 18 మై వా. పవర్ హౌస్, గోదావరి ఖని వారి ఆఫీసు వద్ద తేది: 11-12-1983 ఉదయము 8 గంటలకు పర్సనల్ ఆఫీసర్‌గారిచే జరుపబడు విచారణకు హాజరై, నిన్ను పదవి నుండి ఎందుకు బర్తరఫ్ చేయకూడదో తెలుపుకొనుటకు అవకాశము కల్పించబడినది.

నీవు ఈ అవకాశమును వినియోగించుకొనని యెడల మా వద్ద గల సాక్ష్యాధారములతో విచారణ జరిపి, నీపై తగిన క్రమశిక్షణ చర్య గైకొనబడును.

ఇట్లు
డిప్యూటీ చీఫ్ ఇంజనీరు,
18 మై. వా. పవర్ హౌస్,
గోదావరి ఖని.

SCC/GDK//ADVT./47/83-84

# జీవితబీమా సంస్థ విభజన జాతి సమైక్యతకు దెబ్బ

మచిలీపట్నం, డిశంబరు 7: జీవితబీమా సంస్థను అయిదు స్వతంత్ర ప్రాంతీయ కార్పొరేషన్లుగా విభజించాలన్న తలంపుతో ఒక బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టదలచి ఆ బిల్లు ముసాయిదాను పార్లమెంటు సభ్యులకు పంపడం జరిగింది.

ఈ బిల్లులోని అంశాలను పరిశీలించినట్లయితే ఈ విభజన జాతి సమైక్యతకు గొడ్డలిపెట్టు కాగలదని, నిర్వహణా ఖర్చు విపరీతంగా పెరుగుతుందని, పట్టాదారుల సొమ్ము దుర్వినియోగం అవుతుందని, అంతేగాక అన్యాయం జరిగినప్పుడు కోర్టులకు వెళ్లే ప్రాథమిక హక్కు కూడా జీవితబీమా సంస్థ ఉద్యోగులకు, పట్టాదారులకు లేకుండా పోతుంది.

ప్రస్తుతం 11 మందిగా ఉన్న బోర్డు సభ్యుల సంఖ్య విభజన తరువాత ఒక్కొక్క ప్రాంతీయ కార్పొరేషను బోర్డులో 16 మంది వంతున 5 కార్పొరేషన్లకు 80 మంది, పిరు గాక జీవిత బీమా సంస్థ బోర్డులో 11 మంది సభ్యులతో బాటు అనేక మంది పెద్ద అధికారులను నియమించటం ద్వారా నిర్వహణా వ్యయం పెంచుటకు ప్రభుత్వం తలపెట్టింది.

క్రేడ్ యూనియన్‌లు ప్రాథమిక సమిష్టి సంప్రదింపుల హక్కును ఈ రాబోవు బిల్లు ద్వారా హరించి వేసి, నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగుల సర్వీసు నిబంధనలు ఏక పక్షంగా సవరించడానికి ప్రభుత్వం సర్వ హక్కులను స్వీకరించ తలపెట్టింది.

జీ. ఐ. సంస్థ ఏజంట్లకు సంబంధించిన రెగ్యులేషనులు కూడా పక్షంగా మార్చుటకు అధికారాన్ని ప్రభుత్వం బిల్లు ద్వారా స్వీకరిస్తుంది.

అయితే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికంటూ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. అయినా ఈ ట్రిబ్యునల్ తీర్పుల మీద కోర్టులకు వెళ్లే ప్రాథమిక హక్కుకూడా కుదించి వేయబూనుకున్నారు. పాలసీలపై క్లెయిము పరిష్కారం విషయంలో అన్యాయం జరిగిందని భావించిన పట్టాదారులు లేదా పట్టాదారు వారసులు ట్రిబ్యునల్సుకు వివేదించుకోవాలే గాని, కోర్టుకువెళ్లే వీలులేదు. ట్రిబ్యునల్సుదే తీర్పు. దానికి తిరుగులేదు.

ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం జీవిత బీమా సంస్థ నిధులను నేరుగా వినియోగించే అధికారాన్ని బిల్లు ద్వారా స్వీకరించబడుతుంది. ఏ అధికారము లేకుండానే వంద కోట్లు రూపాయలు ఈ సంస్థ నుంచి సాధారణబీమా సంస్థల మీద బడ్జెటరీ సపోర్టుగా వినియోగించిన ప్రభుత్వం నానాటికీ తీవ్రమవుతున్న ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకోలేక, బడ్జెట్‌కు వనరుల కోసం ప్రజలపై భారాలు మోపుతూ, విదేశీ అప్పుల మీద విపరీతంగా ఆధారపడుతూ వాటిని తిరిగి చెల్లించేందుకుకూడా వనరులను సమకూర్చుకోవలసిన పరిస్థితిలో ఉన్న భారత ప్రభుత్వం, పట్టాదారుల సొమ్ముపై అధికారాన్ని చేజిక్కించుకోవటం వలన పట్టాదారుల సొమ్ముకు రక్షణ నివ్వనిదేనాగా ఉండదు. జాతి వదేండ్లుగా అవిచ్ఛిన్నంగానున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం సంస్థ విభజనకు పూనుకుంటున్నదని ఈ సంస్థలో పనిచేసే యూనియనులు విడుదల చేసిన కరపత్రంలో వివరించారు. ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన ఈ సంస్థ ఉద్యోగుల యూనియన్ తమ వ్యతిరేకతను వ్యక్తం చేశాయి. ఈ విషయాలను ప్రజల దృష్టికి తెచ్చేందుకు దేశవ్యాప్తంగా సదస్సులు, సభలు నిర్వహించుతున్నారు. ఇన్సూరెన్సు కాంట్రాక్టర్స్ ఎంప్లాయీస్ యూనియన్‌వారు.

ఈ సందర్భంగా నవంబరు 30న అక్కడ ఇన్సూరెన్సు కాంట్రాక్టర్సు ఎంప్లాయీస్ యూనియన్, ఇన్సూరెన్సు ఎంప్లాయీస్ యూనియన్, ఇన్సూరెన్సు వర్కర్సు యూనియన్‌లు సభలు జరిపారు. క్రేడ్ యూనియన్ల నాయకులు పలువురు ప్రసంగించారు.

## పూనర్‌బాలిక మానభంగం

పాలకొల్లు, డిశంబరు 7: విజ్ఞానమార మన్నులు పంచిని కేంద్రంలో [illegible] కొనుటకని వెళ్లిన బాలికపై పెరుగుజమాని అత్యాచారం జరిపిన [illegible] వెలుగులోకి వచ్చింది.

పశ్చిమగోదావరిజిల్లా పోడూరు తాలూకా పెనుమదం గ్రామంలో నాకు [illegible] సుందర్లాల్ వెంకట్రావు పేరుకున్నవాడే ఈ దీపి అరకుమారుడు బలి [illegible] నిర్వహిస్తూ వుంటాడు. ఈనెలలో సాయంత్రం ఆరుగంటలు ప్రాంతంలో [illegible] కోసం డిపోకుపోయిన బిరుదుకోట మనదుర్గ అనే 14 సంవత్సరాల బాలికను పాలకొల్లులోని మనదుర్గ పోదరుని కార్యక్రమాలకు తెమ్మని [illegible] పంపారు.

మనదుర్గ ఇంటికెళ్లి కార్యక్రమానికి వచ్చినప్పటికి దీపిలోనెవరూ లేకపోవడం గమనించిన బాలికను బలికాకు చేయుమన్నాకని మనదుర్గ అనుమానమిచ్చిన సదిలోనికి [illegible] అలుపంగా మానభంగం చేశాడు.

మనదుర్గ పిడుగ్రామ్ ఇంటికెళ్లినకి, దుర్మార్గుడు తోడరుడు [illegible] వచ్చాడాయిన ఆ గ్రామ మునసబుద్వారా పాలకొల్లు రూరల్ పోలీసుస్టేషనకు [illegible] పంపారు.

బాలికను చికిత్స నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి పంపారు. నర్సాపురం డి.ఎస్.పి. శ్రీ శ్రీనివాసరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నాథ్ భూషణం రూరల్ సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ నాయుడు ఆ గ్రామంవెళ్లారు.

పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు.



భారత నౌకాదళంవారిచే డిజైన్ చేయబడి, మెజగాన్ రేవులో నిర్మాణం అవుతున్న మూడు ఫ్రిగేట్ నౌకలలో "గోదావరి" అనే పేరుగల నౌకను చిత్రంలో చూడవచ్చు. ఈ నౌక రెండు జలాంతర్గామి విధ్వంసక హెలికాప్టర్లు భరిస్తుంది. నేలపై నూటిగాను, అంతరిక్షంలోకి నిటారుగాను దూసుకుపోయే "క్షిపణులు" (మిసైల్స్) అమర్చారు.

# కర్నూలు జిల్లా ఎస్.పి. అవకతవక ప్రకటనలు

నంద్యాల, డిసెంబర్ 7:

కర్నూలుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆనందయ్య తమ క్రింది సిబ్బంది చేస్తున్న అవకతవకలను కప్పిపుచ్చి ప్రకటనలు చేస్తున్నారని నంద్యాల శాసన సభ్యుడు శ్రీ సంజీవరెడ్డి విమర్శించాడు.

నంద్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్న అఘాయిత్యాల గురించి శ్రీ గోపాలకృష్ణగౌడ్ సోదరుడు అక్టోబర్ 13న తంతి ఇచ్చినా ఇంతవరకూ ఎలాంటి విచారణ జరపకపోగా, ఇలాంటి అవకతవక ప్రకటనలు చేసి, ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించడం విచారకరమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నంద్యాల రెండవటౌన్ పోలీస్ స్టేషన్ గేటుకు కట్టి వేయబడిన శ్రీ గోపాలకృష్ణ గౌడ్ విషయంలో తెలుగుదేశం కార్యకర్తలు శాసన సభ్యునిద్వారా పత్రికా ప్రకటనలద్వారా కరపత్రాలద్వారా గోసంతను కొండంత చేశారన్న శ్రీ ఆనందయ్య విమర్శ పోలీసుల వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం మాత్రమేనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. శ్రీ గౌడ్‌పై మట్కా జూదం నేరం మోపబడలేదని, మట్కా నేరానికి స్థానికమేజిస్ట్రేట్ కోర్టులో జరిమానాలుకూడా విధింపబడలేదని శ్రీగౌడ్ పోలీస్ స్టేషన్ గేటుకి కట్టెసిన రోజున కూడా మట్కా నేరానికి అరెస్టు అరెస్టుచేయలేదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. మట్కాజూదరి అని బోర్డు మెడకు తగిలించి గేటుకు కట్టినట్లు ఎస్.పి. చేసిన ప్రకటన తమకు, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు దిగ్భ్రాంతి కలిగించిందని ఆయ నన్నారు. ప్రజలను రక్షించవలసిన పోలీసులు ఇలా హింసాకాండకు దిగడం తగదని, నేరస్థులను శిక్షించడానికి కోర్టు లున్నాయని ఆయ నన్నారు.

అధికారులే చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుని అమాయకులను హింస పెడుతుంటే పోలీసులకు ప్రజలెలా సహకరిస్తారని ఆయన ప్రశ్నించారు.

ఇన్నిటికైనా శ్రీఆనందయ్య నంద్యాల స్వయంగావచ్చి బహిరంగ విచారణచేసి, ఆరోపణ ఉన్నవారిపై కఠినచర్య తీసుకుంటే ప్రజలు సంతోషిస్తారని ఆయన పేర్కొన్నారు. (కం)

## రెచ్చగొట్టే ప్రకటన చెయ్యలేదు: భిండ్రన్‌వాలే

అమృత్‌సర్, డిశంబరు 7:

ఏ సందర్భంలోనయినా సరే రెచ్చగొట్టే విధంగా తాలి ప్రకటన జారీ చేసినట్లు ఋజువు అయితే ఏ శిక్షకయినా సరే తాను అంగీకరిస్తానని సిక్కు నాయకుడు సంత్ జర్నైల్ భిండ్రన్‌వాలే ప్రకటించాడు. సిక్కుల చరిత్ర తిరగవేసిచూస్తే ఏ గురువు లేదా సాధారణ సిక్కు పౌరుడు ఇతరులను మాటతోగాని కత్తితోగాని తుపాకితోగాని బాధపెట్టడం జరగలేదని విశదం కాగలదని తెలిపాడు. గురుద్వారాలలో ఆయుధ శిక్షణ ఇస్తున్నారని శ్రీ పి. సి. సేథీ చెప్పడంలో నిజం లేదన్నాడు. ఒకవేళ శిక్షణనిస్తున్నా దానివలన హాని ఎమ జరిగిందని ప్రశ్నించాడు.

## గ్రామోదయ క్రింద నిరుద్యోగులకు నిధులు

హైదరాబాద్, డిశంబర్ 7:

గ్రామోదయ పథకంకింద విద్యావంతులయిన నిరుద్యోగులకు నిధులు మంజూరు చేయాలని రెవెన్యూమంత్రి మహేంద్రనాథ్ రంగారెడ్డి జిల్లా పేస్చెల్ గ్రామంలో పరిశ్రమల జిల్లా యేసేబుకి చెప్పాడు. జిల్లా కలక్టరు కుమారి జానకి కృష్ణమూర్తి నివేదిక అందివారు. శాయంబర్ కలక్టరు శ్రీ పై. రాజ్ గోపాల్ సింగ్ మాట్లాడారు. వల్లభనగర్‌లో 123 వృద్ధులకు పింఛన్ పత్రాలు సమర్పించారు.

మేడ్చల్ పంచాయతీ సమితి సభ్యుడి ఒకరోజు వేతనం రూ. 7410 ముఖ్యమంత్రి నిధికి ఇచ్చారు.

## సైన్స్ కాలేజి ప్రిన్సిపాలు: ప్రొ. మాధవరెడ్డి

హైదరాబాద్, డిశంబర్ 7:

ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ సైన్సు కళాశాల ప్రిన్సిపాలుగా ప్రొఫెసర్ జి. మాధవరెడ్డి నియమితులయ్యారు. ప్రొ. రెడ్డి స్థానంలో జెనెటిక్స్ శాఖాధిపతిగా ఉన్నారు.

## బాగ్‌అంబర్‌పేట గంగపుత్ర సంఘం

హైదరాబాద్, డిశంబర్ 7:

బాగ్ అంబర్‌పేట గంగపుత్ర సంఘం శ్రీ దీటి రాజయ్య అధ్యక్షతన క్రొత్తగా ఏర్పరచి కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనబడింది.

అధ్యక్షులు: పల్లె గండయ్య, ఉపాధ్యక్షుడు: వందిరి లింగయ్య, కార్యదర్శి: మక్కల కనకయ్య, సహాయ కార్యదర్శి: గడప శ్రీహరి, కోశాధికారి దీటి రాజయ్య.

వీరు కాకుండ కార్యనిర్వాహక సభ్యులుగా 13 మంది ఉన్నారు.

## "అమ్మోదయ"

నల్గొండ, డిశంబరు 7:

నల్గొండ గాంధీనగర్‌లోని జగద్గురు బాలయోగిని మాణిక్యేశ్వరిమాత ఆశ్రమం "అమ్మోదయ" అనే త్రైమాసిక పత్రిక ప్రచురిస్తున్నారు. వలయాకారపై ఆధ్రనుకు ప్రాణి పొందగలరని ఆశ్రమం అధ్యక్షులు శ్రీ జి. కమలాకర రావు తెలియజేస్తున్నారు.

## విద్యుత్ ఉద్యోగిపై గ్రామస్తుల దౌర్జన్యం

తాడుకు, డిసెంబరు 7: పెనుగొండ పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ యస్. వి. కృష్ణారావు పెనుగొండ ప్రాంతంలో దాడులు జరిపి 14మంది నిర్బంధించి వేరువేరుగా ఒక్కొక్కరికి 25 రూ.ల చొప్పున జరిమానా విధించారు.

తణుకు అర్బన్ పోలీసు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ కె.వి.కె. భగవాన్ రాజు లిటిల్ ఫ్లవర్‌కాన్వెంటు ఉపాధ్యాయిని శ్రీమతి దెరిస్సాను ప్రక్కవాటాలో నివసించు శ్రీ మొహిద్దీన్ భార్య శ్రీమతి మెమెల్ కొట్టి గాయపరచి నందుకు నిర్బంధించి కేసు పెట్టారు.

అత్తిలి పోలీసు స్టేషను పరిధిలోని పరిగేడు గ్రామంలో విద్యుత్ బాకీలు కట్టనందుకు లుంటి పూజా తీయుటకువిద్యుదుద్యోగి వెదలిపోలుమీదప్యూజుతీయుటకు ప్రయత్నించగా గ్రామస్తులు దుర్భాషలాడారు. అందుపై అత్తిలి పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు 4 గురిని నిర్బంధించి విచారణ చేస్తున్నారు. పై నేరములను లుస్‌ఇన్స్పెక్టరు శ్రీ టి. విజయ భాస్కర కుమార్ విచారణ సాగిస్తున్నారు.

# కాశ్మీర్‌లో పరిస్థితి ప్రమాదకరం

శ్రీనగర్, డిశంబర్ 7:

జమ్మూ-కాశ్మీర్‌లో పరిస్థితి "ప్రమాదకరంగా పరిణమించిం"దని, తక్షణం చర్య తీసుకొని వెంటనే దేశసమైక్యతకే భంగం కలుగ వచ్చునని రాష్ట్ర పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు ముఫ్తీ మహమ్మద్ అన్నాడు.

ఇక్కడికి 70 కిలోమీటర్ల దూరానగల కుల్‌గామ్ ఆనేబోట ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విధంగా హెచ్చరించాడు. ఈ రాష్ట్ర వ్యవహారాలలో "కొన్ని విదేశ శక్తులు" ఆసక్తిచూపుతున్నాయని, కొందరు నేషనల్ కాన్ఫరెన్సు నాయకులను, ఇతర సంస్థలను తమ కలుసు కుంటున్నాయని ఆయన ఆరోపించాడు.

అంతర్జాతీయ కక్షలకు ఇది స్థావరమై పోయిందని, మిగతా దేశంతో రాష్ట్రానికగల సంబంధాలను బలహీనపరచేందుకు సామ్రాజ్యవాద శక్తులు కుట్రలు పన్నుతున్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వాన్ని ఈ విషయమై ఆయన తీవ్రంగా విమర్శించాడు.

రాష్ట్రప్రభుత్వం రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను వేధించడం, వారిపై కేసులు బనాయించడంలాంటి పనులలో నిమగ్నమైందని, ప్రతిపక్షంవారిని అణిచివేస్తోందని అన్నాడు. అయినా సామాన్య మానవుని కష్ట నష్టాలు విచారించడానికి తమపార్టీ కృషి సాగిస్తూనే ఉంటుందన్నారు.

## పోలీసు అధికారుల చౌకచక్యానికి రు 10 వేలు బహుమతి

హైదరాబాదు, డిశంబర్ 7:

శ్రీకాకుళం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. శ్రీనివాసరావుకు, ఆయన అనుచరులైన నేర పరిశోధకులకు రూ 10 వేలు బహుమతి లభించింది.

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ నగరంలోని ఒక లాడ్జిలో నెబ్బూరుకి చెందిన శ్రీ మోహన్ లాల్ అనేవ్యక్తి దగ్గరయా రూ 1.75 లక్షలు విలువచేసే బంగారం, నగదు దొంగలు ఎత్తుకు పోయారు. ఆ కేసును సి.ఐ. శ్రీనివాసరావు ఆయన అనుచరులు దర్యాప్తు చేసి దొంగలను పట్టుకొని పోయిన నగలు, సొమ్ము స్వాధీనం చేసుకొన్నారు.

ఈ కేసులో పోలీసు అధికారులు చూపిన శ్రద్ధకు, ధర్మ నిర్వహణకు గుర్తుగా ఈ బహుమతి వారికి ఇవ్వడం జరిగింది.

## రాష్ట్ర వ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కోవాలి: ఫరూక్

దేశంలో జమ్మూ-కాశ్మీర్‌కు వ్యతిరేకంగా విపరీతప్రచారం జరుగుతోందని, దానిని ప్రజలు ఎదుర్కోవాలని ముఖ్యమంత్రి డా॥ ఫరూక్ అబ్దుల్లా కోరాడు.

జమ్మూలో కాశ్మీర్ శాస్త్రవిద్యాలయం స్నాతకోత్సవానంతర బహుమతి ప్రదానసభలో ప్రసంగిస్తూ, దేశానికే దుర్దినంలో కాశ్మీరు రంగంలో ఇక్కడ మరో అస్సాంనో, పంజాబ్‌నో సృష్టించడానికి యత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈ ప్రయత్నాలు కొనసాగకుండా చూడాలనికోరాడు.

శాంతి లోపించిన చోట శాంతి భద్రతలు బాగున్నాయనడం, సుస్థిర శాంతి నెలకొని ఉన్న జమ్మూ-కాశ్మీర్‌లో అస్తవ్యస్త పరిస్థితి నెలకొన్నదన్న అభిప్రాయం కలిగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని డా॥ ఫరూక్ అన్నారు.

## ఎన్.వి. ఇంజనీరింగ్ కాలేజి, హాస్టలు మరాసి వేత

తిరుపతి, డిశంబర్ 7:

శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి మొన్న కత్తి పోట్లకు గురి కావడంతో ఆ కళాశాల, దాని హాస్టలును సోమవారంనాడు నిరవధికంగా మూసివేశారు.

హాస్టలును ఖాళీచేసి తక్షణమే వెళ్లిపొమ్మని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కోరాడు.

## వ్యోమ నౌకలో రీగన్ కోహెల్ కంఠ ధ్వని

బాన్, డిసెంబర్ 7:

అమెరికా అధ్యక్షులు శ్రీ రీగన్, పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ శ్రీ హెల్మట్ కోహెల్ కంఠ ధ్వనులు కక్ష్యలో పరిభ్రమిస్తున్న కొలంబియా వ్యోమ నౌక లోకి ప్రవేశించాయి. భూమి నుంచి ఉపగ్రహంతో కలవడానికి ప్రయత్నం జరిగినప్పుడు ఈ ప్రసారం వినిపించింది.

వైట్ హౌస్ నుంచి శ్రీ రీగన్ మాట్లాడాడు. శ్రీ కోహెల్ ఎఫెన్స్‌బర్గ్‌లో ఒక టి. వి. స్టూడియోలో కూర్చుని వున్నాడు. వారి కంఠ ధ్వనులు 250 కి. మీ. దూరంలో వున్న వ్యోమ నౌక లోకి ప్రసారం చేయబడ్డాయి. ఆ వ్యోమనౌకలో ఐదుగురు అమెరికన్లు ఒక పశ్చిమజర్మన్ వున్నారు.

Dr. Z.H.Roy (Govt. Regd)
Dr K. KesavaRao ( " )
ఆసియా క్లినిక్
నంద్యా టాకీసు ఎదుట,
అర్.టి.సి. క్రాస్‌రోడ్డు, హైదరాబాద్.
(లాంచి: కృష్ణాటాకీసువద్ద, కడప—1.

వరములజలహనత గుప్తరోగములకు ఉత్తమ చికిత్స చేయబడును. సంపూర్ణ ఆరోగ్య మునకు పెండ్లి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి.

డిపార్టుమెంట్ ఆఫ్ టూరిజం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్
భారతదేశంలోని ఫ్రాన్స్ ఎంబెసి
&
ది అలియన్స్ ఫ్రాన్‌చైస్, హైదరాబాద్ వారిచే
1986 డిసెంబరు 8 గురువారం & 9 శుక్రవారం నాడు
సాయంత్రము 6-30 గంటలకు
రవీంద్ర భారతి, హైదరాబాదులో
ఫ్రాన్సుకు చెందిన
16 సభ్యులతో కూడిన బృందం "థియేటర్ డు సైలెన్స్" చే
ఫ్రెంచి సాంప్రదాయ నృత్య ప్రదర్శన
టిక్కెట్లు: రు. 10/- 5/- & 3/-. డిసెంబరు 5 వ తేదీ నుండి రవీంద్రభారతిలో ఉ॥ 11 గం. నుండి సా॥ 5 గం. వరకు అమ్మబడుతున్నాయి.
DIPR No. 2201/Ad1/02/83



# నీటిసాగు వేరుశనగకు తగిన ఎరువు విజయ్ 14-28-14




నీటిసాగు వేరుశనగకు నత్రజని, పొటాష్‌లకన్నా రెండింతలు భాస్వరం అవసరం. ఈ ప్రకారం పైరుకు పోషకపదార్థాలు అందించగల ఎరువు విజయ్ 14-28-14.

కిలోలు/ఎకరానికి

| పంట | పోషకపదార్థముల ప్రమాణము | | | విజయ్ ఎరువుల మోతాదు |
|---|---|---|---|---|
| | న. | పా. | పొ. | |
| వేరుశనగ (నీటిసాగు) | 10 | 20 | 10 | విజయ్ 14-28-14 75 |

విజయ్ 14-28-14 ను దుక్కిలో విత్తేటప్పుడు విత్తనానికి క్రింద ప్రక్కగా వేయాలి.

అధిక దిగుబడులకు ఈ క్రింది విధానాలను పాటించి పైవంటకు వంటిందించిన పుస్తకాన్ని తెప్పించుకోండి.

పైర్లకనుగుణమైన పోషణకు
విజయ్
మేనేజరు,
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్,
హైదరాబాదు 500 028

100 కిలోల విజయ్ 14-28-14లో 14 కిలోల నత్రజని, 28 కిలోల భాస్వరము, 14 కిలోల పొటాషు ఇమిడివున్నాయి. ఈ పోషక పదార్థాలను అధికతమైన విస్తృతిలో పొందుటకుగాను 11.5 కిలోల మాత్రమే ఇనుక వింపుడు పదార్థంగా వేర్పరిచినది. ఈ ఇనుక ఎట్టిరసాయనిక చర్యకు లోనుగాక ఎరువుల నాణ్యతకు ఎట్టిభంగంవాటిల్లనీయదు గావ ఉత్తమమైన వింపుడు పదార్థంగా ఎంచబడినది. ఇనుక వింపుడు పదార్థంగా వాడుటకు ఎరువుల నియంత్రణ ఉత్తరువు క్రింద ప్రభుత్వమువారి అమోదము పొందబడినది.

HTM-MFL-12281



## కళ్యాణవేదిక

(ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరుతెన్నులు మారుతున్నవి. మారుతున్న భావములకు అనుగుణంగా వివాహ సంబంధాల గాలి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుతున్నవి. వధూవరుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కాంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈదృష్టితోనే ఆంధ్ర పత్రిక (దినపత్రిక) లో వధూవరులకు గాలిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము.... మామూలుగా అయ్యేఖర్చుపై 50% రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రు 6/- ల ఖర్చుకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున ఖర్చు వస్తుంది (లైనులోనుమారు 15-16 అక్షరములు ఇమడగలవు)

నాణ్యత తైన్లను తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

ఐ ప్రకటన విషయము + చిత్రమును మనీ ఆర్డరు/డ్రాఫ్టు ద్వారా జతపరచి (చిత్ర సంబంధ కోరువారు అదనంగా రు 5/- ల చెల్లించాలి).

ఆంధ్రపత్రిక
గాంధీనగరం, విజయవాడ-3
లేదా
బషీర్‌బాగ్, హైదరాబాద్-29కు
పంపవచ్చును.

# ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972


## గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. మార్గశిర శు. చవితి: గురువారం

1983వ సం. డిసెంబరు 8 గురువారం, శు. చవితి: రా. 10.08, ఉ. షా: రా. 9.21, వర్జ్యం: రా. 1.48 మొదలు 3.35 వరకు.

1983వ సం డిసెంబరు 9 శుక్రవారం, శు. పంచమి: రా. 12.23 శ్రవణం: రా. 12.3 వర్జ్యం: తె. 4.32 మొదలు 6.20 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. మార్గశిర శు. చవితి; గురువారం

## ఎన్నికల సంస్కరణలు

ఎన్నికలలో అవకతవకలు, అక్రమాలనుగూర్చి తరచు ఆరోపణలు వస్తూనే ఉంటాయి. ఈ ఆరోపణలు ప్రతిపక్షాలమీదనంటే అధికారపక్షంమీదనే అధికంగా రావటం సహజం. సదుపాయాలు, వనరులు అధికారపక్షానికి ఉన్నంత విస్తృతంగా ఇతర పార్టీలకు ఉండకపోవటం ఇందుకు ఒక కారణంకావచ్చు. పై పెచ్చు అధికార పక్షం ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ప్రతిపక్షాలకు ఈ అవకాశం ఉండదుకాబట్టి అసమానత కొంతవరకు తప్పకపోవచ్చు. అయితే అధికారపక్షం సిగ్గువిడిచి ప్రభుత్వ యంత్రాంగాన్ని విచ్చలవిడిగా వినియోగించుకొనటం జరిగితే క్షంతవ్యం కాబోదు. అలాగే ఎన్నికలముందు అధికారపక్షం ఓటరులని ఆకట్టుకునేందుకు జనరంజకమైన చర్యలు కొన్ని తీసుకొనటం కూడా నైతికంగా సమర్థనీయంకాదని వేరే చెప్పనవసరలేదు. కులం, మతం, ధనం ఎన్నికలలో ముఖ్యమైన పాత్రలు వహిస్తున్నాయంటే కాదనటం కష్టం. వీటి వినియోగానికి సంబంధించిన ఆరోపణలు అధికారపక్షానికే పరిమితమైనవికావు. ప్రతిపక్షాల అభ్యర్థులు, కొన్ని సందర్భాలలో ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ఈ ఆరోపణలకు గురిఅవుతున్నారు. గనుకనే ఎన్నికలు సాధ్యమైనంత నిర్దుష్టంగా నిర్వహించడానికి వీలుగా ఎన్నికల చట్టాలలో సవరణలు చేయడం అత్యంతావశ్యకం అవుతోంది. ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఆర్. కె. త్రివేది ఇటీవల వివిధ జాతీయ, ప్రాంతీయ, తదితర రాజకీయ పక్షాలకు చెందిన 49 మంది నాయకులతో జరిపిన సమాలోచనలలో కనీసం కొన్ని విషయాలలోనైనా సమిష్టి అభిప్రాయం వ్యక్తం కావటం ముదావహం. సమావేశంలో జరిగిన చర్చల పర్యవసానంగా శ్రీ త్రివేది ఎన్నికలముందు గ్రాంట్లు నిషేధించేందుకు, విమానాలవాడకంపై ఆంక్ష విధించేందుకు, అభ్యర్థులుగా ఉన్న సందర్భాలలో తప్ప మంత్రులు పోలింగ్ కేంద్రాలలోనూ, ఓట్లు లెక్కింపు కేంద్రాలలోనూ ప్రవేశించకుండా చూచేందుకు ప్రవర్తనా నియమావళిలో మార్పులు చెయ్యడానికి అంగీకరించారు. అయితే ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినవారికి విధించవలసిన శిక్ష విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం కాలేదు. నియమావళి ఉల్లంఘన ఋజువుఅయితే దానిని అవినీతి చర్యగా పరిగణించి ఎన్నికను రద్దుపరచాలని ఎన్నికల ప్రధానాధికారి చేసిన సూచనను పలువురు నాయకులు ఆమోదించలేదు. నియమావళి ఉల్లంఘనను నేరంగా పరిగణించాలే గాని, అవినీతి చర్యగా పరిశీలించరాదని పెక్కుమంది అభిప్రాయపడినట్లు వార్తలు తెలుపుతున్నాయి. ఎన్నికలలో చేయదగు ఖర్చుకి గరిష్ఠ పరిమితుల పెంపు విషయంలో ఏకీభావం కుదిరినా, పార్టీ ఫిరాయింపుల నిషేధం, అభ్యర్థులు చేయదగు ఖర్చుకి పరిమితి విధింపువంటి ప్రధాన అంశాలపై అంగీకారం కుదరకపోవటం శోచనీయం. పంచాయతీల ఎన్నికలలోనే డబ్బు మంచినీటి ప్రాయంగా ఖర్చు చేస్తున్నారన్న ఆరోపణ వస్తున్న తరుణంలో, లోకసభ స్థానానికి ఎన్నికకోసం చేయతగుఖర్చుని లక్షరూపాయిల నుంచి లక్షాయాభై వేలకు, శాసనసభా స్థానానికి ఎన్నికకోసం చేయదగు ఖర్చుని రు. 35 వేలు నుంచి రు. 45 వేలకు పెంచటం వాస్తవికతకు అనుగుణంగా ఉన్నట్లు తోచదు. ఎన్నికలలో ప్రస్తుతం అభ్యర్థులు చేస్తున్నట్లుగా చెప్పబడుతున్న ఖర్చులకు ఈ అంకెలకు ఎక్కడా పొంతన కనిపించదు. నిజానికి రూపాయి విలువ బాగా పడిపోయిన ప్రస్తుతకాలంలో ఏనాడో నిర్ణయించిన ఖర్చు పరిమితులకు అర్థంలేకుండా పోయింది. ఏది ఏమైనా ఎన్నికలు నిర్దుష్టంగా జరిగితేనే ప్రజాస్వామ్యం సార్థకం అవుతుంది. కాబట్టి దోషాలను వీలైనంతవరకు పరిహరించడం అవసరం. రాజకీయపక్షాలు, మేధావులు ఇందుకోసం గట్టిగా కృషి చెయ్యాలి. మనదేశంలో ఎన్నికలు మొత్తంమీద ప్రజాభీష్టాన్ని వ్యక్తం చేస్తూనేఉన్నాయనటంలో సందేహంలేదు అయినప్పటికి ఇరుగు పొరుగు దేశాలకు పట్టినగతిని దృష్టిలో ఉంచుకుని వ్యవహరించడం మంచిది.

# పంజాబ్ మితవాదుల సమీకరణ ఆవశ్యకత

అమృతసర్‌కి పన్నెండు కిలో మీటర్ల దూరంలోవున్న ఒక చిన్న మందిరం మీద దుండగులు దాడిచేసి, దేవుడిబొమ్మల మీద అఘాయిత్యంచేసి పారిపోయారు. సంత్ భింద్రేన్‌వాలా దేశంలో వున్న సిఖ్కులమీద యెక్కడైనా 'ఈగ వ్రాలిందంటే చాలు, పంజాబ్‌లో వున్న హిందువులపని పట్టిస్తాం, అంటూ ఆర్భాటంచేసేలాగ పెడబొబ్బలు పెడుతూంటే పార్లమెంటు గోడలమధ్య కూడా సంచలనం కలిగింది. ఆ మాదిరి ప్రకటనల దృష్టితో చూస్తే యీ పవిత్రమైన దేవాలయాలమీద దాడులు ఎవరిప్రేరణతో జరుగుతున్నాయోచెప్పనక్కర్లేదు మరింత ఆందోళనకరంగా కూడా కనపడ్డాయి. దేవాలయంమీద దాడులు జరగటం భారతదేశంలో నూటికి ఎనభైమంది హిందువులున్న మతాతీతరాజ్యాంగం గల దేశంలో జరగటం సభ్యప్రపంచం ముక్కున వ్రేలేసుకొని చూడదా! అమృతసర్ జిల్లాలో యీ సంఘటన జరిగిన వెంటనే ఫిబ్రవరి 2 దాకాకూడా లైసెన్సులు వున్న లైసెన్సులులేని ఆయుధాలను ధరించడం కాని, రవాణా చేయటంకాని చెయ్యకూడదు అంటూ ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది బాగుంది— కాని పోలీసులు సైనికులు ధరించే ఆయుధాలతోపాటు సిఖ్కులు ధరించే 'కృపాణాలు' (కత్తులు) మాత్రం యీ ఉత్తర్వు పరిధిలోనుంచి తప్పించేశారు. మైనారిటీలకో నీతి మెజారిటీకో రూలు అన్నట్లుగా యీ దేశ పరిపాలన చాలా కాలంగా సాగుతున్నప్పటికి, మహోద్రిక్తంగావున్న పరిస్థితిలో, ఒక జాతిమీద అందులో భాగమై మరో మతం అమలరిస్తున్న సోదరులే కత్తులుదూసి, నిప్పులు చెరిగి దండయాత్రలు చేస్తున్నప్పుడు— అనుసరించవలసిన శాంతిభద్రతలు యివేనా? అన్న అనుమానం. భయం కొందరికైనా కలుగుతాయి— పంజాబ్‌లో వున్న సిఖ్కులకే గాదు దేశంలోవున్న మరే ప్రాంతవాసులకైనా, మరే మతం వారికైనా రాజ్యాంగానికి లోబడి, తమ 'కోరికలు', అవి హక్కులు కావచ్చు లేదా, కేవలం కోర్కెలే అవ్వొచ్చు- వాటి కోసం ఆందోళనచేసే హక్కు వుండవచ్చును కాని వీటి సాధనకోసం దేశంలో అధిక సంఖ్యాకులైన హిందువులమీద హిందూ మందిరాలమీద దాడులు, దూషణలు హెచ్చరికలు జరగటంమాత్రం పంజాబ్‌లోనే సాగుతున్నది. ఇది కేంద్ర ఆలసత్వానికి, రాష్ట్రప్రభుత్వరాజీకి ప్రతిబింబం కాదా అన్నదర్థని. పార్లమెంటు సభ్యులు శ్రీ భింద్రేన్‌వాలా అరెస్టుకోసం గట్టిగా అడిగినప్పుడు స్పష్టంగానే కనపడ్డది.

పంజాబ్‌లోవున్న సిఖ్కులలో అతివాదులున్నారు— మితవాదులున్నారు. జర్నయిల్ సింగ్, భింద్రేన్‌వాలా లున్నారు కాని, హీరావల్డ్ లోంగోవాలా లున్నారు కాని, వీరికి యిదమిత్థంగా అవసరమైన కోరికలేమిటో హక్కులేమిటో మాత్రం దేశంలోని యితరప్రాంతాల జనానికి అంతు పట్టడం లేదు— సిఖ్కుమతస్థుడు జయిల్ సింగ్‌గారు ఒకనాటి పంజాబ్ ముఖ్యమంత్రి. యివాళ దేశంలో అత్యున్నత స్థాయి అత్యుత్కృష్ట పదవిలో వున్నారు— సిఖ్కులు గెడ్డాలు, రలపాగాలతో, కృపాణాలతో సైన్యంలోను, పరిపాలనాయంత్రాంగంలోను కొన్ని సందర్భాల్లో మరే యితర మైనారిటీలకు లేనంత యెక్కువమోతాదులో కనపడుతూంటారు. గురుద్వారాలకు దేశంలోవున్న పెద్ద దేవాలయాలకన్నా యెక్కువపీఠం అందుతోంది. రాష్ట్రపతిగా వున్న సిఖ్కుమతస్థుడు శ్రీ జెయిల్ సింగ్‌గారే పాట్నాలో గురుగోవిందసింగ్ జన్మస్థలంలో పిలవబడే సిఖ్కులందర్నీకూడా "దయచేసి 'మన' దేవాలయాలను (గురుద్వారాలను) నేరస్థులకి తిరుగుబాటుదారులకి రక్షణ స్థావరాలుగా చేసి, అపవిత్రం చెయ్యకండి" అంటూ ఎలుగెత్తి, గ్రంథసాహెబ్‌ని పవిత్రంగా భావించే వారందరికీ విజ్ఞప్తిచేశారు ఆ సమయంలోనే ఆయన యీ రక్తపాత దారుణ మారణహోమమంతా కేవలం రెండు రాజకీయ పార్టీలమధ్య అభిప్రాయ భేదమేమోనన్నట్లు మాట్లాడుతూ అలా అయితే వాటిని రాజకీయంగా పరిష్కరించాలేగాని అమాయకుల్ని చంపడం, ఎందుకు? అని అడిగారు. సరిగ్గా యీ ప్రశ్ననే ప్రజలుకూడా అడగుతున్నారు. దేశంలో యితర ప్రాంతాలలో మహోద్రిక్తమైన ఉద్యమాలు జరగలేదా? వాటిని మొదట శాంతిభద్రతల రక్షణపేరిట కేంద్రం అణచివేయలేదా? పంజాబ్‌లో 'దళ్‌ఖాల్సా' విషయంలోగాని తీవ్రవాదుల నాయకులమీద కఠిన దర్యాప్తు తీసుకొనే విషయంలోగాని కేంద్రం ఎందువల్ల దృఢవైఖరి అవలంబించలేక పోతోంది? దృఢవైఖరిఅంటే యిప్పుడనుసరిస్తున్నదే ఐతే యిక మనం చేయగలిగేది లేదు.

మితవాదులు ఆకాశంలోనే కాదు పంజాబ్‌లో అన్నిరకాల ఆందోళన కారులలోను వున్నారనే అంటున్నారు. ఈ మితవాదుల్ని సమీకరించి కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు మొదలెట్టవచ్చును కదా? మామూలు సిఖ్కుమతస్థులెందరో యీ అల్లర్లకి దూరంగా వుంటారు. వారినికూడా ప్రభుత్వం ఆకట్టుకోవాలి. పంజాబ్‌లోని అల్లర్లు హర్యానా, రాజస్థాన్‌లలో కూడా ప్రతిఘటనకు దిగాలకక్షుండే కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాలవారిని పిలిచి వారిని చర్చలకు కూర్చోబెట్టి సామదానబేదోపాయాలతో అతీతులనిపించి నప్పుడు దండోపాయానికిదిగటం ఎప్పుడో జరగాల్సింది. ఈ హక్కులపేరిట జరిగే ఉద్యమాలు హింసాత్మక ప్రతిఘటనలు దావన్నీ 'భ్రాంతి' మతకలహాలుగా మారిపోకుండా అరికట్టడానికి కేంద్రప్రభుత్వం ఏమీ చెయ్యలేకపోవటం బాగుండదు. కాంగ్రెసు (ఐ) పార్టీకిగాని, కేంద్రంలోవున్న ఆపార్టీ ప్రభుత్వానికిగాని యితర రాష్ట్రాలలోకూడా వలకులపడి యిందుమూలంగా వర్ధిల్లిపోయే ప్రమాదం తొంగిచూస్తున్నదని గ్రహించుట మంచిది. స్వర్ణదేవాలయాన్ని హింసాత్మక విద్రోహచర్యలకి వాడుకోకుండా దాన్ని విరసించేవారు సిఖ్కులలోకూడా ఎందరో వుంటారు. అటువంటి శక్తులను సమీకరించటం ద్వారా అవసరం కాదా?

— చైతన్య ప్రభూ

# ప్రత్తిగింజలనుంచి తీసే పదార్థాలలో విషమా?

ప్రత్తి గింజల నుండి తయారు చేసే పదార్థాలలో 'ఫ్లస్టాక్సిన్' అను విష పదార్థం ఉండటంలో అనేక దుష్పరిణామాలు కల్గుతున్నట్లు తెలుస్తున్నది. ఐరోపాకు చెందిన శాస్త్రవేత్తలు, లండనులోని ట్రాపికల్ ప్రొడక్ట్స్ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తున్న శ్రీ మార్టిన్‌నాగ్లర్ ఇటీవల మన దేశం పర్యటించి ఈ విష పదార్థం మనుష్యుల పరిశీలించారు.

వేరుశెనగ, ప్రత్తి విత్తనాల నుండి తయారు చేసిన చెక్కవంటి పదార్థాలలో కోళ్లు— పందులు వంటి వాని కొరకై తయారు చేస్తున్న మిశ్రమ దాణాలలో ఈ విష పదార్థం ఉండే అవకాశం ఉందని పరిశీలనలో తేలింది.

విష పదార్థం పొలములో గాని, ఎండపెట్టినప్పుడుగాని, నిల్వలో అనుసరించే పద్ధతుల వల్లగాని ఏర్పడవచ్చునని భావిస్తున్నారు. 11 నుండి 12 శాతంమాత్రం తేమ ఉన్నప్పుడు నిల్వ చేయడం శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారు. అంటే మన రాష్ట్రంలో విష పదార్థం పొలములో ఏర్పడడానికి వీలులేదని ప్రత్తిపై పీడపురుగులను నివారించడానికి ఉపయోగించే మందులు ఈ విష పదార్థం ఏర్పడనీయవని ప్రముఖ ప్రత్తి శాస్త్రవేత్త డా. ఎ. సత్యనారాయణగారెడ్డి పేర్కొన్నారు. తొలుత లలోను, నూనె తీయు ఫ్యాక్టరీలలోను ఏర్పడే అవకాశమున్నదని ఆయన తెలిపారు.

కన్నిరకములైన యాంటిబయాటిక్స్ ఒరైజాల గ్రూపుకు చెందిన సిలేంద్రం వల్ల ఫ్లస్టాక్సిన్ కలుగవచ్చునని నిపుణుల భావిస్తున్నారు. ఈ విష పదార్థం గల వేరుశెనగ, ప్రత్తి గింజలతో కూడిన మిశ్రమ దాణాలను కోళ్లు, పందులు, పశువులు వంటివి సేవించినప్పుడు విష పదార్థం ప్రభావంతో కాలేయం దెబ్బతిని క్యాన్సర్ వ్యాధికి గురి కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. అటువంటి వ్యాధులకు గురైన కోళ్లు, పందులను ఆహారంగా స్వీకరించడం వల్ల మనుష్యులకుకూడా ఈ వ్యాధులు సోకే అవకాశమున్నది.

### దిగుమతుల తగ్గుదల

ఈ ప్రమాదాల దృష్ట్యా "ఫ్లస్టాక్సిన్" ఎక్కువగా ఉన్న ప్రత్తి గింజల ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడాన్ని పలుదేశాలు తగ్గించడంతో వాణిజ్యపరంగా పలు సమస్యలుతలెత్తాయి. విదేశీమారకద్రవ్యాన్ని కోల్పోవలసి వస్తున్నది. గతంలో మన దేశం నుండి సుమారు 13 లక్షల టన్నుల వేరుశెనగ పిండి ఎగుమతి అయ్యేది. కాని ఇప్పుడది 4 లక్షల టన్నులకు పడిపోయింది.

అదే విధంగా ప్రత్తి విత్తనముల నుండి తీయు పదార్థాల ఎగుమతులు తగ్గిపోతున్నవి. మిగిలి పదార్థాలలో ఉండబోతున్న అనుమతించిన ఫ్లస్టాక్సిన్—B1 పరిణామాన్ని సగానికి తగ్గించారు. ఇతర ఐరోపా దేశాలు కూడా అదే విధంగా చేయవచ్చు. పాడి పశువుల మిశ్రమ దాణాలలో 10 పి. పి. బి. కంటే ఎక్కువ ఉండరాదని, ఐరోపా ఆర్థిక సంస్థవారు గట్టి నిబంధనలను విధించారు.

ఫ్రాన్స్, హర్లాండ్ వంటి దేశాలు ఎమ్మెనియో, ఫెర్మెంటేషన్ లలో విష పదార్థం లేకుండా తయారు చేసిన వేరుశెనగ పిండిని తెనిగలీ ప్రాంతం నుండి దిగుమతి చేసుకొంటున్నారు. ఈ పరిణామాలన్ని ప్రత్తి ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్న భారతవంటి పదార్థాలు దేశాలకు గట్టి దెబ్బగా పరిశీలకులు భావిస్తున్నారు.

మనదేశం నుండి దిగుమతి చేసుకొనే వేరుశెనగ, ప్రత్తి గింజల ఉత్పత్తులలో ఈ విష పదార్థం విషయమై సమగ్రంగా పరిశీలన జరుపుటకు ఐరోపా ఆర్థిక సంస్థ లండన్ నుండి ఇద్దరు నిపుణులను పంపింది. మన దేశం నుండి కూడా ఒక ప్రతినిధివర్గం ఐరోపాలో పర్యటించి విష పదార్థం తగ్గించే పద్ధతులను అధ్యయనం చేసి వచ్చారు.

### తగు జాగ్రత్తలు

విష పదార్థం లేకుండా చేసే యంత్రాలను రూపొందించడానికి మన ప్రభుత్వం కృషి చేయాలి. దాని వలన ఎగుమతులు పన్నగిల్లి విదేశీమారక ద్రవ్యం కోల్పోకుండా కాపాడవచ్చు.

పక్వానికి వచ్చిన ప్రత్తిని మాత్రమే తీయాలి. తీసిన ప్రత్తి బాగా ఆరబెట్టాలి. వర్షాలు పడుతున్నప్పుడు ఎట్టి పరిస్థితులలోనూ ప్రత్తిని తీయకూడదు. అన్నింటికంటే ముఖ్యం ప్రత్తిని జాగ్రత్తగా నిల్వ చేయడం. ప్రత్తి గింజలను నిల్వ చేసేటప్పుడు గాలి పోకే విధంగా చిన్న చిన్న పిరవిండ్లు ఆకారంలో కుప్పలుగా పోసి ఫ్లస్టాక్సిన్ శాతాన్ని కొంతవరకు తగ్గించవచ్చు.

బరువు పెరగడం కోసం, ఎటువంటి పరిస్థితులలోనూ ప్రత్తిపై నీరు చల్లరాదు. నీరు చల్లితే గింజలలో తేమ ఎక్కువవుతు ఫ్లస్టాక్సిన్ శాతం పెరిగే ప్రమాదముంది. పంట వండించేటప్పుడే రైతులు కొంచెం జాగ్రత్త తీసుకొంటే విష పదార్థాన్ని కొంతవరకు తగ్గించవచ్చు.

ప్రత్తిని పొలములో తీసినప్పటి నుండి మిల్లులో నూనె తీయు వరకు ప్రతి విషయంలోనూ అతిజాగ్రత్తలను తీసుకోవలసి ఉంటుంది.

— చలపావి వరేంద్ర

# యుద్ధకాండ

## 63 వ సర్గ

దేశకాల విహీనాని కర్మాణి విపరీతవత్
క్రియమాణాని దుష్యంతి హవీంష్య ప్రయతేష్వివ 6

దేశకాల నిర్ణయం చేసుకోక చేసేపనులు అపవిత్రులకు హవిస్సు ఇచ్చినట్టు దోషదూషితములూ నిష్ఫలములూ అవుతాయి.

(ఎక్కడ ఎప్పుడు ఏ పని చెయ్యాలి? అనే ఆలోచన లేక అందుకు విరుద్ధంగా ఎవ్వరేపని చేసినా దానివల్ల వచ్చే ఫలం దుష్టం. కష్టకారకం అవుతుంది.)

త్రయాణాం పంచధా యోగం కర్మణాం యః ప్రపద్యతే
సచివైస్సమయం కృత్వా స సభ్యే వర్తతే పతి 7

ప్రభువు పరిపాలకుడుగా ఉండదగిన పద్ధతి తెలిసిన పెద్దలు చెప్పినది చెప్తున్నాను విను.

ఉత్తమం, మధ్యమం, అధమం—అని పనులు నెరవేర్చే తీరు మూడు విధాలు.

తాను అన్ని విధాలా శత్రువుకన్నా పై స్థాయిలో ఉన్న సమయంలో ఎదిరించిన శత్రువుపై దండప్రయోగం ఉత్తమ కర్మ.

శత్రువు తనతో అన్నిటా సమానంగా ఉన్నదశలో నేర్పుగా చెలిమి చేసుకుని తనను కాపాడుకోవడం మధ్యమ కర్మ.

పగవాడు తనకన్నా అన్నిటా పై చేయిగా ఉన్నప్పుడు కిట్నాలూ కానుకలూ బహుమతులూ పారితోషికాలూ సమర్పించుకుని సంధిచేసుకుని ఆత్మరక్ష చేసుకోవడం అధమకర్మ

అలాగే దేశ, కాల పరిస్థితులూ, అర్థం, అంగబలం, కార్యసిద్ధి యీ అయిదూ మంత్రులతో లేస్సగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి పనిలో అడుగు పెట్టేవాడు సభ్యుడుగా సభ్యమైన త్రోవలో నడిచేవాడుగా అర్హుడవుతాడు. అలాటి ఉపాయజ్ఞుడే ప్రభుపీఠాన కూర్చుని తనను, రాష్ట్రమును నిష్ప్రమాదంగా పాలించడానికి తగినవాడని రాజ్యతంత్రాలు తెలిసిన దీమంతులన్నారు.

(మోరతోపుగా పనులు చేసే దుస్సాహసికుడవు నువ్వు. వరబలం ఆధారంగా కన్నూ మిన్నూగానక నడుస్తూ మంచిని గ్రహించక తీరా నెత్తిమీదికి వచ్చాక కర్తవ్యమేమిటని కల్లబొల్లి ఏడుపు ఏడుస్తావు. నీకు చెప్పి ఏమి ప్రయోజనం—అని ముదలించడం గ్రహించవలసేది.)

[పశేషం]

యామిజాల పద్మనాభస్వామి

# దినఫలం

8-12-1983 గురువారం శక సం. 1905 మార్గశీర్షం-17

* మేషం : తలచిన పనులు నిర్విఘ్నంగా నెరవేర గల దినం. అప్పులు వసూలవుతాయి. యత్నించండి. గ్రంథప్రకటనలో, పత్రికారంగాన మేలున్నది.
* వృషభం : మీకు గల వ్యవహార జ్ఞానం బాగా ప్రకాశించేదినం. కళా రంగంలో మేలు చేకూరుతుంది. మాతనాంశాలు గ్రహాలకే దినం కూడా.
* మిధునం : గ్రహించండి. ప్రజా రంగానుకూలత చేకూరుతుంది. సభా సత్కారానికి అవకాశం ఏర్పడటం మట్టుప్రక్కల వారికి సాయపడుటకు అవకాశమున్నది.
* కర్కాటకం : ఆదాయం తృప్తికరంగా వృద్ధి కానున్నది. రంగస్థల ప్రసిద్ధి గల వారికి సదవకాశాలున్నాయి, ఆదాయం కూడా చేకూరుతుంది.
* సింహం : మీ ప్రతిభ రాణిస్తుంది. 'శని' గ్రహానుకూలత లభ్యమయ్యే దినం. శుభ కార్యానుకూలత ఏర్పడగలదినం, ద్రవ్యాదాయమున్నది.
* కన్య : మాతనాంశాలు తెలిసికొంటారు. మాతన బాధ్యతలు నెత్తిన పడుతవి, శుభ ప్రయోజనాలకై పాటు పడుతారు, గ్రహించండి.
* తుల : మిత్రుల మూలంగా మేలు చేకూరుతుంది. వివాదగ్రస్తమయిన ఒకానొక గృహ వ్యవహారం అనుకూలంగా పరిష్కారం కాగలదు.
* వృశ్చికం : దాయాదుల వలననో, కాని వారి వలననో యిబ్బందులు ఏర్పడగలవు. శుభ కార్యం నిమిత్తం దూర ప్రాంతాలకు ప్రయాణించవలసి ఉన్నది.
* ధనుస్సు : వృత్తిలో మెరుగు కనిపిస్తుంది. ఉద్యోగంలో చేసిన యత్నాలు లాభదాయకంగా నెరవేరుతాయి. ఒకానొక వ్యవహారంలో మీదే పై చేయి. గ్రహించండి.
* మకరం : పెద్దల వలన గాని, ప్రభుత్వం వలన గాని పరిచితుల వలన గాని జరుగవలసిన వ్యవహారం ఉంటే మకరంగా నెరవేరుతాయి. ఉద్యోగం చిక్కుతుందనే ఆశ కనిపిస్తుంది.
* కుంభం : అన్ని రంగాల వారికి, చెప్పుకోదగినంతటి ఉత్తమ ఫలితాలున్నాయి. మీకు గల వ్యవహార జ్ఞానం రాణించే అవకాశమున్నది.
* మీనం : గ్రహించండి, ఒకటి గాక పోయిన ఒకటి అయినా మీకు అందుతుంది. లాభించే దినం. ధనలబ్ధి గలదు. వ్యాపారం విస్తరించగల దినం. అప్పుతీసికోవటం ఏమంత మంచిపనికాదు కద్దా

— విద్వాన్‌కోటనత్యారంగయ్యశాస్త్రి

# చికిత్స

ఆర్యా, మనరాష్ట్ర విద్యా మంత్రి గారైన శ్రీ ఆనంద గజపతిరాజుగారు 18వ తేది రాత్రి 9గం॥ సీలోఫర్ ఆసుపత్రికి గాయములు తగిలిన జింకపిల్లను తీసుకొనిపోయి అక్కడ పని చేయుచున్న డాక్టర్లను వాచ్‌మెన్‌కో దుర్భాషలాడటము శోచనీయము. గాయములు తగిలిన జింకను జంతువుల ఆసుపత్రికి తీసుకొని పోవలయును అన్న విషయము కూడా మన రాష్ట్ర విద్యా మంత్రికి తెలియదా.

బి. మైనొద్దీన్, బి. ప్రసాద్, ఎస్. ఎన్. ఎస్. సైకిల్ షాప్, విజయాటాకీస్‌రోడ్, కదిరి.

## మానవతా దృష్టితో....

ఆర్యా, విద్యామంత్రి శ్రీఆనంద గజపతిరాజు సీలోఫర్ ఆసుపత్రికి అత్యవసర పరిస్థితులలో తన పెంపుడు లేడి పిల్లను తీసుకువెళ్ళి, అక్కడి డాక్టర్లను వైద్యము చేయమని కోరగా వైద్యులు నిరాకరించడంతో లేడిపిల్ల చనిపోయింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో చట్టవిరుద్ధంగా వైద్యము చేయలేమని డాక్టర్లు వాదించుట సిగ్గుచేటు; లేడి యజమానే స్వయంగా వైద్యము చేయమని అర్థించినపుడు మానవతా దృష్టితో తమకు తెలిసినంత వరకైనా లేడికి వైద్యము డాక్టర్లు చేసినట్లయితే బాగుండేది.

డి. వి. ఎస్. ఆర్. శాస్త్రి, పేటేరు -522 287.

## కక్ష సాధింపుకాదు

ఆర్యా, 22 11-83వ తేది లేఖల శీర్షికలో పిఠాపురం నుండి కొసిరెల పేర్రాజు, కేర్. కె. రామారావుగారు శ్రీమతి జమునగారు తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శించిన తీరుచూస్తే అది కక్షసాధింపు అన్నారు. అలనాడు రామారావుగారు కొత్తగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనంతరము ప్రతి గ్రామములో, తన ప్రసంగములో అప్పుడు అధికార పార్టయిన కాంగ్రెస్ (ఐ)ని విమర్శించలేదా? అదిమాత్రం కక్ష సాంధిపు కాదా? ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొనేటప్పుడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారు మేధావుల సలహాలు తీసుకుంటూనే ఉన్నారు అన్నారు. మరి సంగీతనాటక అకాడమి, ఆస్థాన విద్వాంసుల పదవులను రద్దు చేసినపుడు ఏమేధావులను అడిగి సలహాలు తీసుకున్నారో చెప్పగలరా? తప్పును విమర్శించినంత మాత్రాన అది కక్షసాధింపుఅనుకొనుట పొరపాటు.

కె. సి. రామసుబ్బయ్య, నంద్యాల రోడ్, మైదుకూరు-516 172.

## కార్తీకమాసం

ఆర్యా శ్రీఉప్పులూరి కామేశ్వరరావు గారు రాసిన "కార్తీకమాసం శాస్త్రీయదృక్పథం"లో 'కార్తీకమాసం' అక్టోబరులో ప్రవేశిస్తుంది అన్నారు. తెలుగువారికి నవంబరు 5 నిండి కార్తీకం ప్రారంభమయినది. వారు వెలసిన సమయం, సౌరమానమా? చంద్రమానమా? ప్రవాహోదకం కడుపుని కాకిలాగుండి పదిహేను నిమిషాలు చదివే శ్లోకాలు, మంత్రాలు ఉన్నాయన్నారు. విశేష స్నాన విధులలో ఒం డుమట్టిని ఎలా పట్టించాలో వివరంగా వుండన్నారు. తెలుపలేదు. నీటిలో దిగిన ముందు గట్టున వున్న నీటిని కొంతనీటిలో వేయాలి అన్నారు. గట్టునవున్న మట్టి అనుకొనవలెనా? తెలుగుసాంప్రదాయక కార్తీకమాసము వలె యీ కార్తీకమాస స్నాన ఫలం లభిస్తుందా?

కె. జనార్థనరావు, ప్రేమనగరం, బరంపురం-2.

## అభినందనలు

ఆర్యా, వరదబాధితులకు సహాయార్థము కోసం లక్ష రూపాయిల విరాళం అందజేసిన ప్రముఖ నటుడయిన మాదాల రంగారావుగారికి మా అభినందనలు.

కె. సి. రామసుబ్బయ్య, నంద్యాల రోడ్, మైదుకూరు.

## కూరల ధరలు

ఆర్యా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ధరలు తగ్గిస్తానని వాగ్దానం చేసింది. కానీ దానిని అమలు పరచటంలో ఘోరంగా విఫలమైంది. నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో లేవు. సామాన్య మానవుని జీవితము గడపుట బహుకష్టముగా నున్నది. రాష్ట్రంలో కూరల ధరలు మండిపోతున్నాయి.

ఇప్పటి ధరలు (కి. గ్రా.కి)
దొండ, బెండ వంగ —4.00
చిక్కుడు -8.00
టమాటాలు-8.00
పచ్చిమిర్చి—8.00
కాబేజీ- 8.00

ఉదాహరణ కొన్ని ధరలు వివరించాను. ఇంత ఎక్కువ రేటులో కూరలు అమ్మబడుతుంటే సామాన్య మానవులు కొనగలరా?

మొలుగు కమలాకాంత్. తండ్రి. గోపాల కృష్ణమాచార్యులు, చేటిచేలు, విస్సన్నపేట.

బొబ్బిలి సంస్థానం ఉన్నత పాఠశాలలో శ్రీ కళాభారతివారి ఆధ్వర్యంలో నన్నయ నవోత్సాహి ఉత్సవసందర్భంగా జరిగిన "నేత్రావధాన" కార్యక్రమంలో పాల్గొన్నవారు (కుడినుండి) శ్రీయుతులు ఎ. గోపాలరావు, వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ కోడూరు శ్రీరామమూర్తి, శ్రీ కొడిమ రాజు, శ్రీ వి. రామకృష్ణ, శ్రీ ధనక శ్రీనివాస్. కుడి, ఎడమనున్నవారు అతిథులు.

# లేఖలు

## యాత్ర

అశ్వారావుపేట, డిశంబరు 7: అశ్వారావుపేట తాలూకాలో తెలుగుదేశం పార్టీ జరిపిన చైతన్య యాత్రలో పలు గిరిజన గ్రామాలను తిరిగి అచ్చటి స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ యాత్రలో నలుగురు గిరిజన సర్పంచులు, వందమంది కార్యకర్తలు పాల్గొన్నారు. మిగిలిన నలుగురు గిరిజన సర్పంచులతో పాటు అంకం పాలెంగిరిజన సర్పంచ్, అశ్వారావుపేట సమితి మాజీ వైస్‌చైర్మన్ అధ్యక్షులు శ్రీ కోండ్రు శ్రీరాములు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఈ చైతన్య యాత్రకు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ కృష్ణప్రసాద్, నక్కునల్లి తాలూకా తెలుగుదేశం పార్టీ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వం వహించారు. (క)

## లోక కళ్యాణార్థం వేదపారాయణ

విజయవాడ డిసెంబరు 7: సత్యనారాయణపురం రైల్వేక్వార్టర్స్‌వద్ద గల శ్రీనగర్ కాలనీకి చెందిన శ్రీ పింగళి

# జ్యోతిశ్శాస్త్ర సలహాలు!

• చలువాది వెంకటరామసత్య నారాయణ- ఏలూరు.

1983 మార్చి 20నుండి 1985 సెప్టెంబరు 2 వరకుగల రాహు మహా దశాబుధాంతరంలో మీ కోరికలు నెరవేరుతాయి.

• ఎం. ఆర్. కె. బాబుభట్- చెరుకుపల్లి.

ఇంతవరకు రాకపోతే 1984 ఫిబ్రవరి 1985 మే మధ్యగల గురుమహాదశా చంద్రాంతరంలో ఉద్యోగప్రాప్తి.

• హోతా సుబ్బారావు-దుళ్ళ.

1987 నవంబరు 24 వరకుగల శనిమహాదశ వరకు రుణ బాధ ఉంటుంది.

• కె. సత్యమణి-పార్వతీపురం

గ్రహదోషం అధికంగావుంది. గురు కేతు బుధ శనులకు జపం చేయిస్తే 1985 జూన్ 25 వరకు గల గురు మహాదశా గుర్వంతరంలో వివాహప్రాప్తి.

• యు.ఎం.జి.-నరసరావుపేట.

రవి-కుజ-శని రాహు కేతువులకు గ్రహశాంతి చేయిస్తే 1985 తరువాత వివాహప్రాప్తి.

• కె. అప్పారావు-అనకాపల్లి.

1984 ఆగస్టు 24 వరకు గల రాహుమహాదశా శుక్రాంతరంలోగా విద్యా సంస్థ ప్రారంభించవచ్చు.

• పి. యజ్ఞమూర్తి-విజయవాడ

ఇంతవరకుసాధ్యంకాకపోతే 1985 సెప్టెంబరు వరకు గలశని మహా దశాశన్యంతరంలో ఏదో విధంగాగృహయోగం సంభవం.

1983 మే లోపుగా సంసార సౌఖ్యము ఏర్పడకపోతే తొందరలో అట్టి అవకాశము కలగదు. శుక్రదశా గుర్వంతరం వరకు వేచి ఉండాలి.

1985 జనవరి 20వరకు కుజ మహాదశ ఉంది. అంతవరకు మూర్ఛవ్యాధి నుండి విముక్తి కలగడం సాధ్యంకాదు. తగిన గ్రహశాంతి చేయండి.

• మోదేకుర్తి వెంకటకామేశ్వర రావు-విజయనగరం.

1983 ఆగస్టు 15నుండి 1984 జూలై 9 వరకుగల రాహుమహా దశారభ్యంతరంలో ఉద్యోగ ప్రాప్తి.

• బి. అప్పలాచారి ఇచ్ఛాపురం.

1958లోగా వివాహానికి ఆటంకాలు రావచ్చు. ఇది దాటితే 1988 మే నుండి రాహుదశా బుధాంతరంలో వివాహప్రాప్తి.

• వనంశంకరయ్య-పత్తికొండ

ఎవరి జాతకం వారిదే! అందరిదీ కలిపి ప్రశ్నించరాదు. 1983 లోగా ఒక వివాహం చేస్తారు.

• ఆర్. నాగార్జున ప్రసాద్- అనంతపురం.

1984 జనవరిలో కాకపోతే 1985 ఫిబ్రవరి 6 నుండి వచ్చు రాహుమహాదశాశుక్రాంతరంలో ఉద్యోగ ప్రాప్తి.

• కె. నాయన-అనంతపురం.

1983 అక్టోబరు 1నుండి1986 అక్టోబరు 1వరకు రాహుమహా దశా శుక్రాంతరంలో వివాహ ప్రాప్తి.

• ఎ. పి. కె.-కె. మంగళం.

సాంకేతిక విద్య అభ్యసిస్తే పట్టభద్రులు కాగలరు.

• ఏలూరి లక్ష్మీనరసింహారావు - వరగాణి.

దశాశేషం వ్రాయలేదు. 1984 లో గురుమహాదశారాహ్వంతరం ఉంటే ఉద్యోగం వస్తుంది.

—త్యాయేటి భామమూర్తి

గమనిక: తమకు తెలిసిన చక్రాలు వేరే కాగితంపై వేసి గ్రహాలు దశాశేషం జననకాలం వివరాలు వ్రాసి పత్రికి కూపను జత చేసి పంపాలి. సమాధానాలు వరుస క్రమంలో ప్రచురింపబడతాయి.

# "లాంగ్‌లివ్ ఇండియా-ది లాండ్ ఆఫ్ మైనారిటీస్"అనే "ఏకాత్మత" డాన్స్, డాన్స్!

2

[గత సంచిక తరువాయి]

వీరంతా "ఏకాత్మతాయాత్ర"కు వ్యతిరేకులు (మీర్‌ఖాసిం— ఫరూక్ అబ్దుల్లాలకు ఇది అనవసరమనుకోండి) కారణం పైన చెప్పినలాంటి సెక్యులరిస్టులు వీరంతా.

కాని మన ముఖ్యమంత్రికూడా సెక్యులరిస్టే కాబట్టి వద్దన్నారు. నిజమే. శంకరాచార్యులవారి మానిషా పంచకం వల్లిస్తూనే హైదరాబాద్ కలహాల్లో ముస్లిములు ఎంతమందిని అరెస్ట్ చేస్తే అంతమంది హిందూవులను అరెస్ట్ చేయమని ఆర్డర్లు జారీచేశారు. సెక్యులరిజం ప్రభావమలాంటిది.

నిజంగా నేటి రాజకీయాలు ఎలాంటి చిత్ర విచిత్ర స్టేపులకు దారితీస్తున్నాయి,. ఏలాంటి పరిణామాలను కలిగిస్తున్నాయి ?

* * *

సెక్యులరిస్టులు ఏది చేసినా ఘన కార్యమే. 'కమ్యూనిస్టులు' ఏది చేసినా ప్రమాదమే !

సెక్యులరిస్టులు రష్యా నాయకుడు ఆండ్రోపోవ్‌కు ఉత్తరం వ్రాస్తే (ఇంతకూఅది మోసుకుపోయిన యోగేంద్ర శర్మకు ఆండ్రోపోవ్ దర్శనం దొరకలా. మాకిస్తే మేమిస్తామని తాబేదారులు తీసుకున్నారు. (అక్కడ మన ఇందిరమ్మ మీది గౌరవమలాంటిది) దాని నాయకులెవరూ కిమ్మనరు, మాట్లాడరు.

అలాగే డా. ఫరూక్‌అబ్దుల్లా స్వయముగా భారత వ్యతిరేక ప్రదర్శన జరిపిస్తే మాట్లాడరు.

ఎదుకంటే— మన మన అవసరాల, అవకాశాల కోసం "వదవీ నాంచా ఫలసిద్ధిరస్తు" కోసం మిత్రులం. మన మేం చేస్తే అదేఘనకార్యం.

అట్టి నేటి పల్లెటూళ్ల వాతావరణం (క్షమించాలి— పట్టణాలది గూండా మనస్తత్వ ఆరాధన) "ఫాక్షనాలిజం" మన ముటా వాడేం చేసినా సహిస్తాం, చెయ్యాల్సిందే సుమా !

* * *

మరి ఏకాత్మతాయాత్ర అంటే అంత ఆక్రోశమెందుకు ?

వాళ్లే రాజకీయ పక్షాలనూ మీరాంచి కలవమని అడగలా !

మీరంతా కలుద్దామని అనుకోక ముందే ఏ మార్చి ఏప్రిల్‌లోనో ఇది తలపెట్టుకున్నారు.

వాళ్లకు రాజకీయాలు లేవు. పదవులనవసరం— స్వామీ చిన్మయానంద, పెజావరు, విశ్వేశ్వతీర్థ, పానిక్కి ఆర్. ఎస్. ఎస్. నాయకులు బాలాసాహెబ్ దేవరస్‌లు ఏ ఎన్నికల్లో పోటీ చెయ్యరు. మంత్రి పదవులు అవసరంలేదు. మరే మిటి రాజకీయాలు ?

ఎవరి నో రెచ్చగొట్టి, ఎవరికో వోట్లు వేయించి, ఎవరి నో అధికారంలో కూర్చోబెట్టి వీళ్లు సంతోషిస్తారనా ? ఏమి తర్కమిది ?

ఏమి సెక్యులరిజం ఇది ? నిజాన్ని నిజంగా చెప్పగూడదు— అబద్ధాన్ని నిజంగా పాగడాలి. గుడ్డిగా ఉండాలి.

కాబాలో, అరేబియాలో ఏ మూమ్మదీయుడో అత్యాచారం జరిపితే భారత దేశంలోని హైదరాబాదులో 'హర్తాల్' ఎందుకు అని అడగలిగిన నాయకుడు లేడు. 'వందేమాతరం' శతది నోత్సవాలు ఎందుకు జరపగూడదు అని అడగలిగిన 'లెఫ్టిస్టు' మొత్తానికీ అందరికీ 'కామన్ సివిల్ కోడ్' అమలు ఎందుకు జరపరు అని అడగలిగిన హేతువాది లే డు.

ఇంతకీ ఈ దేశంలో నేడు ఏకాత్మభావం ఉందా ?

మనకు అస్సాం అస్సామీయులు సమస్య. లంకలోని తమిళుల విషయం తమిళుల సమస్యే (హిందూ పత్రికకు కూడా అది తమిళయన్ ఇష్యూయే ఏదీ భారతీయుల సమస్య కాదు.

గంగాజలం పూరేగిస్తే ఏకాత్మతా భావన కుదురుతుందని ఆ మూర్ఖుల భావన. దానికింత గుర్రాలెందుకు? ఇంతమంది రాజకీయ నాయకుల, ముఖ్యమంత్రుల ప్రకటనలెందుకు ? కేంద్ర హోం శాఖ— దీనికెంతమంది హాజరవుతున్నారనుకుంటూ అంచనా లెందుకు ?

దాని బదులు వరకట్న నిషేధ యాత్ర జరిపితే బాగుంటుందను కొంటే అది జరపండి. లేదా వంచన పక్ష ప్రణాళికా యాత్ర పేతువాద యాత్ర ఎన్నికల యాత్ర ఏదో ఒకటి జరపండి.

రాజకీయేతర నాయకుల చేత తలపెట్టబడి, రాజకీయ నాయకులందరి చేతా అక్షింతలు వేయించుకొనే అధ్వాన్నానికి నోచిన సంఘటన ఇదేనేమో!

* * *

దేశ ప్రజలను స్థూలంగా రెండుగా విడదీయవచ్చు. వోటర్లు, వోటరేతరులు మొదటి తరగతితోకి ముస్లిములు, క్రైస్తవులు సిక్కులు మొదలైన వారొస్తారు. రెండవ దానిలోకి కమ్మవారు, రెడ్లు, నాయుళ్లు, హరిజనులు, వెనుకబడిన తరగతుల వారు వగయిరా వగయిరా అంతా వస్తారు.

వోటర్లంతా మైనారిటీ వారే కాబట్టి వారంతా సెక్యులరిస్టులు వారి వల్లనే ఈ దేశం 'సెక్యులర్'గా మనగలుగుతుంది.

హిందూవులలో ఏకాత్మతా భావన అంటే అది నిస్పందేహంగా కమ్యూనిజమే.

కాబట్టే మన ముఖ్యమంత్రి కలకాలను కూడా పాత బస్తీలో నిరోధించారు. కలకం పట్టిన ప్రతివాడూ శిక్షార్హుడే (త్వరలో నగరంలో బై ఎలెక్షన్ రావాలి గదా ! )

కాబట్టే ఎవరో అన్నారు హైదరాబాద్ శుడ్ రూల్డ్ బై ది వోర్ల్డ్ సిటీ అని.

ఆయనే ఇంకా అన్నాడు : "ఇండియా శుడ్ ఎ లాండ్ ఆఫ్ మైనారిటీస్' అని కూడా.

"జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ (ఇది ఎప్పుడో వందేమాతరం కోవలోకి చేరుతుంది. రామాయణం ముస్లిములు, క్రైస్తవుల మత గ్రంథం కాదు గదా

[అయిపోయింది]

—'చాణక్య'

## సప్తగిరీశుని పాదాలవద్ద గరుత్మంతుడు !

తిరుమల గిరులకు దిగువన వేంకటాచలపతి పాదాలవద్ద ఇటీవల గరుత్మంతుడు 'వెలిసాడు' . విష్ణు భక్తునిగా, భృత్యునిగా గరుడునికున్న స్థానం అద్వితీయమైనది. మాతృదాస్యాన్ని విడిపించడానికి దేవేంద్రునితో పోరి అమృతాన్ని సాధించిన చరితార్థుడు గరుత్మంతుడని మన పురాణాలు వివరిస్తాయి.

తిరుపతిలో ఇటీవల సిమెంట్ కట్టడాల ద్వారా శిల్పాలను రూపొందిస్తున్నారు. శిల్పకళలో ఇదొక నూతనాధ్యాయంగా భావించవచ్చు. వైష్ణవ సంప్రదాయంలో తారసపడే విష్ణుభక్తులను ముఖ్యంగా మారుతి, గరుత్మంతుడు మొదలైన వారి శిల్పాలను తిరుమల తిరుపతి పరిసరాలలో ఏర్పరుస్తున్నారు. నడచివెళ్ళే వారికి, బస్సులో వెళ్ళేవారికి ఇద్దరికీ నయనందకరం చేసే మనోహర సిమెంట్ శిల్పం గరుత్మంతుడు !

(తిరుపతి కం.)

# సహకారరంగంలో జంపని చక్కెర ఫ్యాక్టరీ

తెనాలి, డిసెంబరు 7 : దిన్నవనే వెంకట్రావు కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ పేర రిజిస్టరు కాబడిన సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీ అనేక సమస్యలు అధిగమించి, శ్రీ వెంకట్రావు వజ్ర సంకల్పముతో పురోగమిస్తోంది.

తెనాలికి సమీపనగల జంపని వద్ద ప్రారంభానికి ఎదురుచూస్తూ తెనాలి,రేపల్లె, తమని, పల్లిపట్ల, పొన్నూరు ఫీర్కాకు పరిమితమై చెరకు పంటవేసి ఉన్నారు.

సెప్టెంబరు 83 నాటికి షేరు ధనం క్రింద రైతుల నుండి 6370 లక్షల రూపాయలు వసూలుచేసి, రాష్ట్ర ప్రభుత్వాటాగా 312 లక్షల రూపాయల క్రింద షేరుధనం ఇచ్చియున్నట్లుగా బ్యాంకు పాలక వర్గ అధ్యక్షులు శ్రీ ఆంపాటి ధర్మారావు తెలియచేశారు. సంఘ సభ్యులుగా 2683 మంది ఉన్నారు.

ఫ్యాక్టరీ భవన నిర్మాణం 90 లక్షలు రూపాయలతో పూర్తి అయినది. యంత్రములు బిగించుటకు కావలసిన పునాదులు పూర్తి అయినవి. మొలాసిస్ టాంకు, నీళ్ళు చల్లబరచు తకం మంచినీరు నిల్వచేయు తటాకము, ఫర్నేస్, ఆయిల్ నిల్వ చేయు టాంకు, పని త్వరితంగా జరుగుచున్నట్లు, మొదట ప్రకటించిన ప్రకారం డిసెంబరులో కాక ఫిబ్రవరి 84 నాటికి చెరకు "క్రషింగ్" ప్రారంభిస్తున్నట్లు అధ్యక్షులు ఆంధ్ర పత్రికకు తెలియ జేశారు.

8 లక్షలతో చక్కెరగోదాము, 6 లక్షలతో స్టోరు, మరియు వర్క్‌షాపు పూర్తి అయినట్లు వారు చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ బి. నరసింహారావుచేత నీవిడుగ్లో ఆఫీసర్ల క్వార్టర్ల నిర్మాణంకు శంఖుస్థాపన జరిగి పనులు ప్రారంభించినారు. క్యాంటీన్, రైతులు విశ్రాంతి భవన నిర్మాణమునకు 1.67 లక్షలతో టెండర్లు పిలిచి, 20 టన్నుల "వేడ్డిడ్డి" పూర్తి కావించినట్లు 10 టన్నుల వేడ్డిడ్డి నిర్మిస్తున్నట్లు, ఇటీవల విలేఖర్లకు ఫ్యాక్టరీ సందర్శన తీసుకువెళ్లి తెలియజేశారు.

4500 ఎకరాలలో చెరకు పంటవేయించి అభివృద్ధి నిమిత్తము డిప్యూటీ చీఫ్ అగ్రికల్చరల్ ఆఫీసరు 7గురు ఫీల్డ్‌మెన్‌లువనిచేస్తున్నారు. ఆఫీసర్ల పర్యవేక్షణలోచెరకు అభివృద్ధికి నెం. 7219,కొ.ఆర్. 8001, కొ.సి.671 రకాలను ఆరుఎకరాలలో ఉత్పత్తిచేసి కంపెనీ ద్వారా రైతులకు నన్నయి చేసినట్లు, రవాణా ఖర్చులు ఫ్యాక్టరీ భరించి, చిత్తూరు కో—ఆపరేటివ్ ఫ్యాక్టరీ నుండి 62 టన్నులు, కొ. టి. 8201, ఉయ్యూరు నుండి ముందుగా పక్షమునకు వచ్చే కొ. 7704 రకం తెప్పించి రైతులకు నన్నయి చేశారు.

చెరకు రైతులకు ఫ్యాక్టరీ అన్ని విధాల సహాయం చేస్తున్నట్లు, చీడపీడల నివారణకు ఫ్యాక్టరీ ద్వారా విత్తనములు తీసుకున్న రైతులకు క్రిమి సంహారక మందులు ఉచితంగాను, మిగిలిన సభ్యరైతులకు నగం నబ్బిడిగాను సరఫరా చేస్తున్నారు.

ఫ్యాక్టరీని అందంగా సుందరంగా తీర్చిదిద్దే విషయంలో 1000యూకాలిప్టస్ మొక్కలు, 300 కొబ్బరి చెట్లు, అనేక పూల చెట్లు ఏర్పాటు కావించారు.

18 మంది డైరెక్టర్లతో ఒక ప్రెసిడెంటు, ఉపప్రెసిడెంటుతో ఈ ఫ్యాక్టరీ గ్రామీణ ప్రాంతానికి అచటి ప్రజలకు జీవనోపాధి కల్పిస్తూంది.

సరికొత్త రాయితీలు ప్రకటించి అప్పు దరఖాస్తులు మంజూరుచేసిన కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వ వాటా ధనం సకాలంలో అందిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, చక్కెర శాఖామాత్యులు శ్రీ నాదెండ్లకు, ధరలు పెరిగినందున అవసరమైన పెట్టుబడి సమకూర్చినవారికి, ఫ్యాక్టరీ విషయంలో అన్ని విధాల సహాయం అందిన అనధికార, అధికారులకు సంస్థ అధ్యక్షులు శ్రీ ఆంపాటి కృతజ్ఞతలు తెలియ జేశారు. (తెనాలి కం)

## గిరిజన అభివృద్ధి పథకాలకి 93 వేలు

మార్కాపురం, డిశంబరు 7: మార్కాపురం రివిన్యూ డివిజనులో ఐ. టి. డి. పి. క్రింద రు. 93,000 కేటాయించబడినట్లు, అది 1981—1982 కు కేటాయించినట్లు, దానితో 15 గొర్రెల యూనిట్లను 12 దుక్కిటెద్దుల నివ్వాలని తలపెట్టబడినట్లు, గొర్రెలలో వ్యాధి సోకినందున నిలుపుదల చేసి ఈ సంవత్సరంలో వెచ్చించమన్నామని శ్రీ కె. సోమయాజులు (మార్కాపురం ఆర్. డి. ఒ.) తెలిపారు.

ఈ డివిజనులో గిరిజన సంక్షేమ పథకం క్రింద 9 మంది గృహ భవనాల నిర్మాణము తల పెట్టబడినట్లు, ఒక్కొక్క దానికి ఒక లక్ష్మ యాభయి వేల రూపాయలు కేటాయించబడినట్లు రెండు భవనాలు పూర్తి అయినాయని యింకా 7 భవనాలు పూర్తి కానున్నవని వీటిలోనే తరగతుల నిర్వహణ కూడా జరుగనున్నవని శ్రీ సోమయాజులు అన్నారు.

## చెరువులు ఎండిపోయి పంటల నష్టం

వర్షాభావం వలన యెర్రగొండపాలెం తాలూకాలోని యెర్రగొండ పాలెం, బోయలపల్లి, గురిజేపల్లి, గోళ్లవిడిపి, మురారిపల్లి, మిట్టపాలెం పెద్ద చెరువులు ఎండిపోయాయని వాటి క్రింద వేసిన పైరు యెదుగు బొదుగు శీకుండా అట్లానేవుటవుల మేతకు కోసుకోవలసి వస్తున్నదని యెర్రగొండపాలెం పంచాయితీ అధ్యక్షులు శ్రీ వేగినాటి కోటయ్య తమ వివారాన్ని వ్యక్తం చేశారు. (క)

—o:o—

## నౌపడా సాల్టు వర్కర్స్ యూనియన్

పెద్దాపురం, డిశంబరు 7: నౌపడా ఈస్ట్ కోస్ట్ సాల్ట్ వర్కర్స్ యూనియన్ సర్వ సభ్య సమావేశం ఫ్యాక్టరీ ఆవరణలో శ్రీ పి. కృష్ణస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హరిశ్చంద్రపురం నియోజక వర్గం ఎం. ఎల్. ఎ. శ్రీ కింజరాపు ఎర్రాన్నాయుడు పాల్గొనడంతో కార్మికులు — యాజమాన్యం చక్కని వాతావరణంలో కలసిమెలసి పని చేసి ఉత్పత్తిలో ప్రగతిని సాధించాలని ఉద్బోధించారు. పెద్దాపురం ఎం.ఎల్.ఎ. శ్రీవి. జనార్దననాయుడు, శ్రీ పి. కృష్ణ మాట్లాడారు. (క)

## పెద్దాపురం మున్సిపల్ సమావేశం

పెద్దాపురం, డిశంబరు 7: పెద్దాపురం మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ శ్రీ ముప్పన రామారావు అధ్యక్షతన గత నెల 30 న కౌన్సిల్ హాలులో జరిగింది.

మున్సిపల్ గ్రంథాలయానికి గ్రంథాలు కొనుటకు తీర్మానించారు. పాత పుస్తకాలు చాలా పోయాయని, అలా పోకుండా తగు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్స్ శ్రీ గంటి రామారావు, చల్లా బాలకృష్ణ, శిరికి సూర్యనారాయణ, బోకం సింహాచలం ప్రభృతులు కోరారు.

మున్సిపాలిటీలో పని చేసే పబ్లిక్ హెల్తు మరియు నాన్ పబ్లిక్ హెల్తు వర్కర్లకు బిన్నీ కంపెనీ బట్టలు సరఫరా చేయుటకు కూడా నిర్ణయించారు.

మొదట ఇన్‌చార్జి కమీషనర్ శ్రీ ఆర్. జగ్గారావు ఎజెండాను సమర్పించి, చివర వందన సమర్పణ చేశారు.

## సామర్లకోట వరద బాధితులకు స్టేట్ బ్యాంకి సహాయం

కాకినాడ, డిశంబరు 7 : ఇటీవల వరదలకు ఏలేరు గట్టున మురికివాడల్లో నివసించే సామర్లకోట మునిసిపాలిటీ నాల్గవ తరగతి ఉద్యోగులకు రు. 1 లక్ష మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సామర్లకోట శాఖ) ఋణాలను వంపిణీ చేసింది.

వరదలలోవారి పూరిండ్లు తీవ్రంగా తెబ్బతిన్నవి. ఆస్తి నష్టం జరిగింది. వ్యవస్థాయి వర్గం వారికి తలా రు. 1000 చొప్పున 100 మంది ఉద్యోగులకు ఈ ఋణాలను వంపిణీ చేశారు. 24 నెలవరి వాయిదాలలో తిరిగి చెల్లించవలసిన ఏర్పాటు, నివాసాలను బాగు చేసుకుని గృహసంబంధమైన అత్యవసర వ్యయాలు భరించడానికి వీలుగా ఈ సహాయం జరిగింది.

ఈ సహాయ పథకాన్ని బ్యాంకి బ్రాంచి మేనేజర్ శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు వివరించారు. సభకు సామర్లకోట పురపాలక సంఘం ఉపాధ్యక్షులు (వైస్ చెయిర్మెన్) డాక్టర్ చందలాడ అనంతపద్మనాభం అధ్యక్షతవహించారు.

మునిసిపల్ చెయిర్మెన్ శ్రీ వెంకటరాజు కమిషనరు శ్రీ మస్తాన్‌రావు, మునిసిపల్ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి, శ్రీ మునేశ్వరరావు కూడా మాట్లాడారు.

బ్యాంకి సిబ్బంది తరపున శ్రీ బి. అమ్మిరాజు వందన సమర్పణ చేశారు. (క)

—o:o—

## ఖమ్మం జిల్లాలో హాస్టళ్ల దుస్థితి

ఖమ్మం, డిసెంబరు 7 : ఖమ్మంజిల్లాలో హాస్టళ్ళ దుస్థితి చాలా దీనావస్థలో తయారవుతూ ఉండడం, విద్యార్థులకి ఇస్తున్న 85 రూపాయలు సరిపోకుండా పోతున్నవని దీనికితోడుగా వార్డెన్‌లు, అధికారులు అవినీతి తీవ్రరూపం దాల్చడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి కాబడుతున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా సెక్రటరీ శ్రీ పి. రంగారావు ఒక ప్రకటనలో ఆరోపించారు.

అధికారులు అవినీతి వార్డెన్‌లపైన, అవినీతి అధికారిపైన తగిన చర్య తీసుకొని విద్యార్థులకు హాస్టల్సులో కనీస సౌకర్యాలు మెరుగు పరచాలని శ్రీ రంగారావు కోరారు. (క)

—o:o—

## బావట్ల దేవస్థాన బోర్డు చైర్మన్ మృతి

బాపట్ల, డిశంబరు 7: స్థానిక భావన్నారాయణ స్వామి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, ట్రస్టు బోర్డు చైర్మన్‌అయిన శ్రీ బావట్ల లక్ష్మీనారాయణ (45) స్వర్గస్థులైనారు. వీరికి భార్యా ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ట్రస్టు బోర్డు వీరి మరణానికి సంతాపం తెలియచేసింది. (వి)

## హవిన్ మృతికి సంతాపం

బాపట్ల, డిశంబరు 7: స్థానిక పౌరసేవల సంఘం శ్రీ మమునూరి రామమూర్తి అధ్యక్షతన సమావేశమై ఇటీవల స్వర్గస్థులైన ఆంధ్రపత్రిక చీఫ్ సబ్‌ఎడిటర్, శ్రీ విశ్వేశ్వరరావు (హవిన్) మృతి పట్ల తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. (వి)

# మొగల్తూరు సమితి సర్వసభ్య సమావేశం

నరసాపురం, డిసెంబరు 7 : గ్రామ పంచాయితీ ఎరియాలో గల పారంబోకులకు పట్టాలు, ట్రేపట్టాలు యివ్వటంలో పంచాయితీ చట్టాన్ని ఉల్లంఘిస్తూ రెవెన్యూ అధికారులు యిస్తూండటంపట్ల మొగల్తూరులో జరిగిన సమితి సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఆందోళన తెలియజేశారు. రెవెన్యూ అధికారులు యిష్టం వచ్చిన వారికి యిళ్ల స్థలాలకు పట్టాలు ట్రే పట్టాలు యిస్తున్నందున పంచాయితీలకు నష్టం వస్తోందన్న విషయం వాస్తవమేనని, యిందుపై స్థిరాదులు చాలావస్తున్నాయని సమితి అధ్యక్షుడు శ్రీ కొండవీటి సుబ్బారావు పేర్కొన్నారు.

సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ కొండవీటి సుబ్బారావు అధ్యక్షత వహించారు సమితిలోని 68 గ్రామాలకి 50 మంది సర్పంచులు హాజరయినారు.

జి.సి. చైర్మను శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి కూడా సమావేశానికి హాజరయ్యారు.

సర్పంచులలో కొంత మంది తమ గ్రామాల అభివృద్ధి పట్ల సమితి అధ్యక్షుడు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. జిల్లాపరిషత్ యిచ్చే నిధులు వెనుకబడిన గ్రామాలకు ధారాళంగా విడుదల చేయాలని సర్పంచులు కోరారు.

పంచాయితీరాజ్య వ్యవస్థను తెలుగుదేశం ప్రభుత్వం నాశనం చేయాలని వన్నాగాలు పన్నుతోందని యలమంచిలి సర్పంచి శ్రీ తాళ్ళూరి రామమూర్తి విమర్శించారు.

ప్రభుత్వ విధానాల వలన అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించి పోయాయని, అధికారులలో అవినీతి మితిమీరిపోయిందని మత్స్యపురి సర్పంచ్ శ్రీ కురెళ్ల నాగేశ్వరరావు అన్నారు.

సర్వశ్రీ కొల్లాటి రాజారావు, చిలుకూరి బాపిరాజు, బి. మహాలక్ష్మి, ఈతయోపాన్, కడలి శ్రీరంగనాయుడు ప్రసంగించారు.

శాసన సభ్యులు తన నమదవిని చేసిన ఫాలెంజిని జి. వి. చైర్మను ఖండించారు.

మొగల్తూరు సమితి అభివృద్ధికి పూర్తి సహకారం యిస్తానని శ్రీ రవీంద్రనాథ్ చౌదరి అన్నారు.

1983—84 సం.లో రు.172690లు మిగులు నిధులుగ బడ్జెటులో చూపబడ్డాయి.

బడ్జెటును సమితి ఇన్‌ఛార్జి బి. డి.ఒ. శ్రీ జి. పి.హెచ్. గంగారావు ప్రవేశపెట్టగా సర్పంచులు ఏకగ్రీవంగా ఆమోదించారు. (క)

—o:o—

## కైకలూరు తాలూకాలో రుణాల వంపిణీ

కైకలూరు, డిశంబరు 7: కృష్ణాకోస్టల్ రేటివ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు (చిట్టిబాబు) కైకలూరు తాలూకాలోని కొల్లేటి ప్రాంత పులవర్రు, సత్తగుల్లపాడు గ్రామాల్లో ఇటీవల అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న చేనేవృత్తుల వారికి కె.సి.పి. బి. కైకలూరు బ్రాంచిద్వారా 84 వేలు రుణాలు వంపిణీ చేశారు.

శ్రీ వెంకటేశ్వరరావు విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా కైకలూరు బ్రాంచి సహకార సంఘ అధ్యక్షులు, మేనేజరు, సిబ్బంది శ్రీ కమ్మిలి అప్పారావు అధ్యక్షతన సన్మాన సభ జరిగింది. పలువురు వక్తలు శ్రీ వెంకటేశ్వరరావును అభినందిస్తూ ప్రసంగించారు. శ్రీపర్వత నేని రామారావు వందన సమర్పణ చేశారు.

## పూర్తి పన్ను వసూలు

పడమటి పాలెం గ్రామ పంచాయితీలో 1983—84వ సంవత్సరానికి పంచాయితీకి సంబంధించిన అన్నిరకముల పన్నులు నూటికి నూరుశాతం వసూలు చేశామని పంచాయితీ సర్పంచ్ శ్రీ చిట్టూరి భోగయ్యతెలియజేశారు.

## గిరిజన సమితిలో ఏకాత్మతా యజ్ఞ

ఆళ్ళారావుపేట, డిసెంబరు 7 : గతనెల 29న జంగారెడ్డిగూడెంలో శ్రీ మహాంకాళి ఆంజనేయులు పర్యవేక్షణలో ఏకాత్మతా యజ్ఞ కలశస్థాపన వేదాది భక్తుల సమక్షంలో శుద్ధి ఆంజనేయస్వామివారి ఆలయ ప్రాంగణములో అతివైభవముగా జరిగింది.

గత నెల 30న శ్రీ చట్రాటి మల్లికార్జునరావు పర్యవేక్షణలో జిలుగుమెల్లి శ్రీ జగదంబ గుడిలోను, శ్రీ వేగిస్సి అచ్యుతరామరాజు, శ్రీ నడింపల్లి ముత్యాలరాజు పర్యవేక్షణలో ఆంకంపాలెంగుడిలోను, కామయ్యపాలెం గణపతి గుడిలోను కలశ స్థాపనలు జరిగినవి.

ఈ నెల 1న ఆళ్ళారావుపేట శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలోను, గిరిజన గ్రామమైన ఊట్లపల్లిలోను పూజాది కార్యక్రమాలు కొనసాగించి కలశ స్థాపన జరిగింది.

ఈనెల కార్యక్రమాలన్నీ ఏకాత్మతా యజ్ఞ సమితి ప్రముఖ్ జిలుగుమెల్లి కేంద్రం శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం, శ్రీ కె.ఎల్. నరసింహారావుల సారథ్యంలో జరిగాయి. (క)

## చీరాలలో తె. దే. కార్యకర్తలక్రోధాగ్నికి గురి అయిన తెలుగు దినపత్రిక

చీరాల, డిసెంబరు 7 : శ్రీ చంద్రబాబు నాయుడుకు సంబంధించిన ఒక వార్తను పురస్కరించుకొని నిన్న ఇక్కడ ఉదయం ఒక తెలుగు దినపత్రిక సుమారు 400 ప్రతులను తె.దే. కార్యకర్తలు తగుంబెట్టారని, స్థానిక బి. జె. పి. (భారతీయ జనతాపార్టీ) వారు పేర్కొన్నారు. (క)

# "స్పీడు బ్రేకర్‌లు తిరుపతిలో కూడా కావాలి

తిరుపతి, డిసెంబరు 6 : తిరుపతి జిల్లాలో ఎక్కువగా ఉన్న వనరులలో ట్రాఫిక్ సమస్య గణనీయమైనది. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ట్రాఫిక్‌ను స్ట్రీమ్ లైన్ చేయవలసిన అవసరం ఉంటుంది. గత కొద్ది కాలంగా తిరుపతిలో రోడ్డు ప్రమాదాలు అరుదూ జరుగుతూనే ఉన్నాయి. విధి వక్రించడంవల్లే ప్రమాదాలుజరిగినా ట్రాఫిక్ రద్దీ కూడా బలమైన కారణమే అన్న విషయాన్ని విస్మరించకూడదు.

తిరుపతి ప్రపంచ యాత్రాస్థలం. స్థానిక జనాభా లక్షా ఇరవై అయిదు వేలకి దాటింది అంచనా. నిత్యం వచ్చే యాత్రికుల సంఖ్య సగటున ఇరవై అయిదు వేల వరకు ఉంటుంది. అతిత్వరలోనే ఈ సంఖ్య లక్షను చేరుకునే అవకాశం విస్తృతంగా ఉన్నట్లు యాత్రికుల రద్దీని బట్టి తెలుస్తోంది. అప్పుడు తిరుపతిలో ట్రాఫిక్ సమస్య జటిలమవుతుంది. విద్యా కేంద్రంగా, పారిశ్రామిక కేంద్రంగా, వాణిజ్య కేంద్రంగా కూడ తిరుపతి అభివృద్ధి చెందుతూ ఉండడం వల్ల త్రీమైనే అది మహా నగరం కానుంది. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్‌ను కట్టుదిట్టంగా అమలు చేయవలసిన అవసరం అధికారులకుకందరికీ ఉండవలసిందే నెనుకాడ వక్కరలేదు.

ట్రాఫిక్ సంస్కరణలో మొదటి చర్యగా అక్రమ ఆక్రమణలను తొలగించవలసి ఉంది. ఈ పని చేసినట్లు కనిపించినా అది కొద్ది కాలానికే పరిమితం కావడం దురదృష్టకరం. ఇప్పుడు నవీన్రొత్త అక్రమ ఆక్రమణలు కూడ రంగంలోకి రావడం మరింతగా బాధపెట్టే అంశం. అక్రమ ఆక్రమణల తొలగింపు వల్ల రహదారులు విశాలమవుతాయన్న విషయం విస్మరించరాదు. రెండవ చర్యగా ఫుట్‌పాత్‌లను నిర్మించాలి. అతికష్టం మీద తిరుపతి ప్రధాన కూడలిలో కొంత భాగం వరకు ఫుట్‌పాత్ నిర్మించినా, ఆ ఫుట్‌పాత్ నిండా చిల్లర వర్తకులే నిండి ఉండడంవల్ల ఎవరికీ 

# సమైక్యతకు భంగం కలిగించే పుకార్లు

న్యూఢిల్లీ, డిశంబరు 7:

ప్రజలను తప్పుదారి పట్టించి దేశ సమైక్యతకు భంగం కలిగించడానికి అన్ని రకాల వదంతులను వ్యాపింప జేసేందుకు కొందరు వ్యక్తులు చేస్తున్న ప్రయత్నాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గర్హించారు.

ఆమె తనను కలుసుకోవడానికి వచ్చిన జాతీయ సమైక్యతా కాన్ఫరెన్స్ ప్రతినిధివర్గాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, జాతి, కుల, మత భేదాలు ఎన్ని ఉన్నప్పటికీ భారతదేశం అనాదిగా ఒకటిగా ఉంటూవస్తున్నదని చెప్పారు.

యాత్రలు చేసే సంప్రదాయం కూడా అతి పురాతనమైనదని, సమైక్యతను, సంపీ భావాన్ని పెంపొందించడానికి అనేకమంది దేశ సంచారం చేశారని ఆమె తెల్పారు.

అన్ని మతాలను సమానంగా గౌరవించిన వారే భారత్ ఒకటిగా నిలబడి ఉంటూనున్నారు.

అంతకుముందు ఆమె దేశం అంతటా సైకిల్ యాత్రను ముగించుకుని వచ్చిన ప్రాంతీయ సేనకు చెందిన సైకిలిస్టుల బృందాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, వారి సాహసాన్ని ప్రశంసించారు. వారి సేవలు దేశానికి వైభవాన్ని తెచ్చిపెట్టాయన్నారు.

## వికలాంగుల పట్ల శ్రద్ధ

వికలాంగులు స్వతంత్రంగా జీవించడానికి వారికి తగిన ఆత్మ విశ్వాసాన్ని, సౌకర్యాలను కలిగించాలని ప్రధాని సూచించారు.

మానసికంగా ఎదగని వారికి సంబంధించిన జాతీయదినం రేపు దేశమంతటా పాటించబడుతున్నది. ఆ సందర్భంలో శ్రీమతి గాంధి ఒక సందేశాన్ని యిస్తూ వికలాంగుల పట్ల సమాజానికి ప్రత్యేక బాధ్యత ఉన్నదన్నారు.

మానసిక పెరుగుదల లేని వారి సంక్షేమానికి ఏర్పాటైన సమాజ్ వారి అభ్యున్నతికి అనుసరించి దీక్షతో కృషిచేస్తున్నదని అపెక్షించారు.

ఇవ రాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా, కేంద్ర ప్రణాళికా శాఖమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ జగ్ మోహన్, వదనుండి కూడా సందేశాలు వచ్చినట్లు సమాజ్ ఒక ప్రకటనలో తెల్పింది.

# 79 లో నేరం-83 లో అరెస్ట్

కలకత్తా, డిశంబరు 7:

పశ్చిమ బెంగాల్ శాసన సభలో కాంగ్రెస్(ఐ) ప్రతిపక్షానికి చెందిన చీఫ్ విప్ శ్రీ సుప్రియ ముఖర్జిని అసున ఇంట్లో అరెస్టు చేసి అలీపూర్ పోలీసు స్టేషనుకు తీసుకుని వెళ్ళారు. ఆ తర్వాత ఆయనను అలిపూర్ కోర్టులో మేజస్ట్రేటు ముందు హాజరు పరిచారు.

ఇద్దరు ప్రముఖ న్యాయవాదులు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆశోక్ సేన్, శ్రీ శంకర్ ఘోష్ బెయిల్ శ్రీ ముఖర్జీ తరపున వాదించారు. శ్రీ ముఖర్జీని ఏ.ఆర్. బాండ్ పై విడుదల చేశారు.

మిడ్నాపూర్ జిల్లా లోని కాంటాయ్ కోర్టు మేజస్ట్రేటు జారీ చేసిన వారంటుపై ఆయనను అరెస్టు చేయడం జరిగింది.

ముఖర్జీ తర్వాత పి. టి. ఐ, విలేఖరితో మాట్లాడుతూ 1979 మేలో అప్పటి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ వచ్చినప్పుడు జరిగిన సంఘటనపై ఈ వారంటు జారీ చేయబడినట్టు చెప్పారు. అప్పట్లో శ్రీమతి గాంధి అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్(ఐ) బంద్ నిర్వహించింది. శ్రీ ముఖర్జీ నాయకత్వంలో ఊరేగింపు జరిగింది.

ఈ రోజు తెల్లవారు జామున తాను నిద్ర పోతూ ఉండగా కొందరు డెప్యూటీ కమీషనర్ల నాయకత్వంలో మఫ్టీలో ఉన్న పోలీసులతో పాటు పెద్ద పోలీసుదళం తన ఇంటిని చుట్టుముట్టి తనను అరెస్టు చేసినట్లు శ్రీ ముఖర్జీ తెల్పారు.

## సాహిత్య అకాడమీ అవార్డు : చెరబండ రాజు భార్య నిరాకరణ

హైదరాబాదు, డిశంబర్ 7:

విప్లవకవి కీ. శే. శ్రీ చెరబండరాజు నవల "ప్రస్థానం"కు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ఇవ్వదలచిన రు. 2500 అవార్డును ఆయన భార్య శ్రీమతి బి. శ్యామల తిరస్కరించారు.

"ప్రజల సాయుధ పోరాటమే నా తిరస్కరణ. ఫలానా ప్రభుత్వాన్ని వ్యతిరేకించడంఆయన అభిమతం కాదు. అసలు బోషిడీ వ్యవస్థనే ప్రతిఘటించడం ఆయన వరతి. ఈ అకాడమీలవంటివి ఈ వ్యవస్థలో సాధనాలే. ఎన్నోసార్లు నా భర్త జైలుకెళ్లారు. బాధలపడ్డారు. చివరకు మెడకు క్యాన్సరుతో చనిపోయారు.

ప్రజలకోసం ఆయన రచించారు గానం చేశారు. చిత్తగాడికిచ్చినట్లుగా పున్నది ఈ సొమ్ము. దీని ని నేను తీసుకుంటే ఆయనపట్ల అపచారం, అవమానం చేసినట్లు కాగలదు. ఆత్మాభిమానంగల నేను ఈ సొమ్ము తిరస్కరిస్తున్నాను."

## అనంతపురం జిల్లా బంద్

అనంతపురం. డిశంబర్ 7:

చెనుకబడిన వర్గాలవారందరికీ స్కూలర్ షిప్‌లు ఇవ్వాలని కోరుతూ అఖిల భారత విద్యార్థిసమాఖ్య నాయకులిచ్చిన పిలుపుపై అనంతపురం జిల్లాలో హర్తాలబంద్ జరిగింది. బంద్ ప్రశాంతంగా జరిగినట్లు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి చెప్పారు.

అన్ని దుకాణాలు, సంస్థలు,హోటళ్ళు మార్కెట్లు, సినిమాహాళ్ళు పూర్తిగా మూసివేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులలో పని మామూలుగా జరిగినా, బాంకుల్లో మందకొడిగా సాగింది.

ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరుపుతున్న విద్యార్థులను పోలీసులు అరెస్టుచేశారు. 144-వ సెక్షన్ విధించారు. విద్యాసంస్థ లేవీ పనిచేయలేదు.

# అనంతపురం జిల్లాలో మంత్రి షాకీర్‌కు చుక్కెదురు

కదిరి, డిశంబర్ 7

తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు మంత్రి శ్రీ షాకీర్ చేసిన ప్రకటన శుద్ధఅబద్ధమనీ, తాను ఎప్పటికీ కాంగ్రెస్ (ఐ) పార్టీతోనే కొనసాగుతానని మాజీ మంత్రి శ్రీ అగిశంవీరప్ప ప్రకటించారు.

శ్రీ వీరప్ప ఇక్కడ ఒకప్రకటనచేస్తూ "కాంగ్రెస్ (ఐ) జాతీయ పార్టీ నేను రాజకీయాలలో చేరినప్పటి నుండికాంగ్రెస్ (ఐ)లోనే ఉన్నాను. నా జీవితమంతా ఈ పార్టీలోనే వుంటాను. పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను బలపరుస్తూ ఉంటాను అంతేతప్ప ఇతర ప్రాంతీయ పార్టీలు లేదా మరే పార్టీలో చేరను" అని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను పెడత్రోవపట్టించే ఉద్దేశ్యంతోనే మంత్రి శ్రీ షాకీర్ శ్రీ వీరప్ప తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ప్రకటించారని శ్రీ వీరప్ప ఆరోపించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖరరెడ్డి కదిరికి వచ్చినప్పుడు, ప్రతిపక్షనాయకుడు శ్రీ రోశయ్య కళ్యాణదుర్గం వచ్చినప్పుడు జరిగిన సమావేశాలలో శ్రీ వీరప్ప వారి వెంట ఉండి తెలుగుదేశపార్టీ విధానాలను దుయ్యబట్టారు.

"తెలుగు దేశం పార్టీ కేవలం సినిమా గ్లామర్ మాత్రమే. అది గూడా అమావాస్య చంద్రునిలా అయింది" అని శ్రీ వీరప్ప విమర్శించారు. ఉద్యోగులు, విద్యార్థులు అందరూ అపార్టీ మీద ఈసాడు తిరుగుబాటు చేస్తున్నారని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులను, తనను వూడికే విమర్శిస్తే ఒప్పుకోమనీ, తాము చేసిన తప్పులు దుఃఖపు చేస్తే ఒప్పుకొంటామని ఆయన అన్నారు. కాంగ్రెస్‌ను విందిస్తూ పూర్వం జనతా ప్రభుత్వం పతనమైందనీ, అలాగే తెలుగు దేశం ప్రభుత్వ పతనం గూడా తప్పదని శ్రీ వీరప్ప అన్నారు.

మంత్రి శ్రీ షాకీర్ ఇటీవల కదిరిలో పడుగెత్తాడని తాను చేసిన ప్రకటన నిజమేనని శ్రీ వీరప్ప అన్నారు. నిన్న గూడా అనంతపురంలో ఆ మంత్రి విద్యార్థులతో జాబు చెప్పకుండా పోలీసు బలగంతో వచ్చి యనం చిత్తగించారని ఆయన అన్నారు.

అనంతపురం జిల్లా పరిషద్ అధ్యక్షుడు శ్రీ రెడ్డప్ప రెడ్డిని దించే ప్రయత్నం విఫలమవుతుందని ఆ యన అన్నారు. శ్రీ షాకీర్ బలపరిచిన ముని సిపల్ చైర్మన్ శ్రీ నారాయణరెడ్డి గూడా నిన్నటి ఎన్నికలలో ఓడిపోవడం మంత్రి శ్రీ షాకీర్‌కు పరాభవమని ఆయన అన్నారు. (కం)

# 16 ఏళ్లలో అణ్వస్త్రదాడి: అమెరికా బెంగ

వాషింగ్టన్, డిశంబర్ 7:

అగ్ర రాజ్యాలు అణ్వస్త్ర యుద్ధానికి తలపడతాయని బచ్చితంగా చెప్పలేక పోయినప్పటికీ ఈనాడు అది అసాధ్యమైన విషయమేమి కాదు. ఇట్టి స్థితిలో తమ దేశాన్ని రక్షించుకోవడానికి రీగన్ ప్రభుత్వము తగు చర్యలు తీసుకుంటున్నది.

ప్రస్తుత పథకాల వల్ల క్రీ.శ. 2000 నాటికి తగు పరిణామాలు చవ్వే అమెరికాలోకి వచ్చే రష్యన్ మిసైలీలన్నిటిని కాని వాటిలో పెక్కింటిని కాని అమెరికా, ఉపగ్రహంలో అమ్చిన లేజర్, తదితర వ్యవస్థల సహాయంతో ధ్వంసం చేయగలదు. ఒకవేళ అణ్వస్త్ర యుద్ధం అంతకన్నా ముందే వస్తే పరిస్థితి ఎలా ఉంటుంది?

అణ్వస్త్ర యుద్ధం కి.శ. 2000కన్న ముందే వచ్చినా అమెరికా వ్యవసాయ రంగం తట్టుకుని నిలబడగలదని ఎడ్వర్డ్ ఎపర్జెన్సీ మేనేజిమెంటు ఎజెన్సీ తెల్పింది.

వ్యవసాయ పెట్టుబడులు, పరుకు రవాణా విషయంలో చిక్కులు ఏర్పడతాయి. ఎంత మంది రైతులు దివాలా తీస్తారన్నది అణ్వస్త్రదాడి ఎప్పుడు జరుగుతుందో దానిపై ఆధారపడి ఉంటుంది. ఆహారోత్పత్తి 50 శాతం తగ్గిపోవచ్చును అయితే అణ్వస్త్రాలతో మొట్ట మొదటి దాడి జరిగినప్పుడే అమెరికా జనాభాలో 50 శాతం మంది తుడిచి పెట్టుకు పోతారని భావించబడుతున్నది. అందువల్ల రవాణా ఇబ్బందులను పరిష్కరించుతూ గిలిగితే బ్రతికి బైట పడ్డ వారందరికీ కావలసినంత తిండి ఉంటుంది.

ఈ ఎకెన్సీ ఇంకో విషయాన్ని కూడా తెలియ జేసింది. అణ్వస్త్రదాడి జరిగిన తర్వాత మొదటి 60 రోజులలో చావకుండా బ్రతికి ఉన్నవారి సంఖ్య రోజులు గడిచేకొద్దీ తగ్గిపోతూ వస్తుంది. అణ్వస్త్ర దాడికి గురైనవారు ఎటూ పోవడం భాయమే,ఎటొచ్చీ కాస్తముందు వెనకా అంతే.

ఇలా కుండబ్రద్దలు కొట్టినట్లు మాట్లాడటం నిర్దాక్షిణ్యంగా, క్రూరంగా ఉన్నట్టు కొందరు కాంగ్రెస్ వారికి అనిపించవచ్చును అయితే అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొన దానికి తగుఏర్పాట్లు చేసుకోవక పోవడం అణ్వస్త్ర యుద్ధం కన్నా ఘోరమైన విషయమని మరికొందరు భావిస్తున్నారు.

# బాలేరులో గృహిణి హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 7:

శ్రీకాకుళంజిల్లా బాలేరు గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 3 వ తేదీరాత్రి ఒక యింటిలో ప్రవేశించి ఆ యింటి యజమానురాలి మెడను కాళ్ళతో బిగించి చంపి, రెండు తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకుపోయారు.

కీ. శే. గ్యాని భార్య ప్రేమల దామోదర వరలక్ష్మిని నేరస్థులు దేరుపెట్టి పిలిచి, ఇంట్లో ప్రవేశించి ఆమె మెడను కాళ్ళతో బిగించి చంపి, చెవిపోగులు, కమ్మలు వగైరా రెండు తులాల బరువుగల బంగారు వస్తువులను అపహరించుకుపోయినట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి బుధవారం అందిన సమాచారం వల్ల తెలిసింది.

శ్రీమతి వరలక్ష్మి (35) ఒక్కరే ఆ యింట్లో నివసిస్తున్నారు. ఆమె మృతదేహాన్ని సోమవారం కనుగొన్నారు.

పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# తలుపు తట్టి దొంగతనం

వరంగల్ జిల్లా ఆరేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి 8 మంది యువకులు ఒక గ్రామస్తుని ఇంట్లో బలవంతంగా ప్రవేశించి, ఏడు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకుపోయారు.

ఆరేపల్లిలోని శ్రీ కందిగట్ల లక్ష్మీనారాయణను సోమవారం రాత్రి 8 మంది యువకులు పేరుపెట్టి పిలిచి, ఇంట్లోకి చొరబడి ఒక పెట్టెలోని 7 తులాల బంగారు వస్తువులను తీసుకొని వరంగల్ వైపు పారిపోయారు.

ఇంటి బయట ఉన్న ఇద్దరు వ్యక్తులు గ్రామస్తులను భయపెట్టేందుకు రెండు నాటు బాంబులను పేల్చినట్లు పోలీసు వర్గాలవల్ల తెలిసింది

హనన్‌పర్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్ని ప్రమాదంలో వృద్ధురాలి మృతి

నిజామాబాద్ జిల్లా నాగిమయ్య పాలెం గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక వృద్ధురాలు దగ్ధమైపోయింది. లక్ష రూపాయల ఆస్తినష్టం జరిగింది.

ఈ అగ్ని ప్రమాదంలో శ్రీ మతి వనుపల్లి అంకాయమ్మ (65) మృతిచెందింది. 146 ఇళ్ళు దగ్ధ మయ్యాయని ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలిసింది.

# రామగిరివద్ద బంగారం త్రవ్వకం

న్యూఢిల్లీ, డిసెంబరు 7:

రామగిరివద్ద ఎప్పమనా గనిలో బంగారం త్రవ్వకాలు వచ్చే సంవత్సరం ప్రారంభం కాగలవని లోక్‌సభకు ఉక్కు, గనులశాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. కె. పి. సాల్వే తెలియ చేశారు.

ఆగనిలో 0.70 మిలియన్ టన్నుల బంగారం నిలువ 300 మీటర్లలోతు వరకు లభించగలదని భారత భూగర్భ సర్వే (జి.ఎస్.ఐ) వారు అంచనా వేశారని ఆయన అన్నారు. ఎప్పమ నాకు ఉన్నట్టు బంగారం నిలువ దక్షిణం పక్కన బంగనిలో అదనంగా మిలియన్ టన్నుల బంగారు నిలువ లభించగలదనిఅనుకుంటున్నారని త్రిపుర సీందూదాయికి ఇచ్చిన వ్రాత పూర్వక సమాధానంలో మంత్రి వివరించారు.

ఎప్పమానాగనిలో త్రవ్వ దగిన బంగారము నిల్వలు 057 మిలియన్ ఉన్నట్లుగా భారత బంగారు గనుల సంస్థ అంచనా వేసిందని, టన్నుకు 4.6 గ్రాములు బంగారం వంతున 75000 టన్నుల బంగారం నిలువ నుంచి 300 కిలోల బంగారాన్ని ఆ గని నుంచి ఏటా పొందవచ్చునని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో బంగారం అన్వేషణకు జి. ఎస్, ఐ. ప్రాధాన్యంఇస్తోందనిమంత్రి తెలియజేశారు.

అస్సామ బెంగాల్‌లోని ట్రాన్స్-అజుయ ఒరిస్సాలో తర్చేర్ వద్ద కొత్త బొగ్గు నిక్షేపాలున్నట్లు జి.ఎస్.ఐ. గుర్తించిందనీ మరో ప్రశ్నకు ఆయనబదులు చెప్పారు.

## ★ విద్యార్థి భవిష్యత్తును అంధకారం చేసిన అధికారుల అశ్రద్ధ

అలూరు, డిశంబర్ 7:

వెంకటేశ్వర విశ్వ విద్యాలయం అధికారుల నిర్లక్ష్యంవల్ల ఒక విద్యార్థి బి. ఎస్. సి. డిగ్రీ పరీక్ష వ్రాసే అవకాశమేగాక ఉద్యోగావకాశం కూడా పోగొట్టుకున్న సంఘటన తెలిసింది.

ఎం. హనుమంతరావు 1976 నుంచి 79 వరకూ కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో బి. ఎస్. సి. చదివాడు. ఫైనలియర్‌లో అనారోగ్య కారణాన పరీక్ష వ్రాయలేక పోయాడు. ఆ తరువాత పరీక్ష వ్రాయదలచి, కర్నూలు ఆంధ్రా బాంక్‌లో సెప్టెంబరు 7న పరీక్ష దుసుం చిల్లించి, దరఖాస్తులను ఆ రోజే విశ్వ విద్యాలయానికి పంపాడు. కానీ పరీక్ష లేదీ దాటిపోయినా అతనికి హాల్ టిక్కెట్ రాలేదు. ఎన్నో సార్లు టెలిగ్రాములిచ్చినా బదులు లేదు. ఈ పరీక్ష వ్రాయలేకపోవడంవల్ల, మళ్ళీ శిక్షణ, బాంక్ ఉద్యోగావకాశం చేజారిపోయాయని అతను వాపోయాడు. ఒక విద్యార్థికి ఒక సంవత్సరకాలం వృథా అవుతోందే, అతనిప్పుడు జారవిడుచుకున్న అవకాశం మరోసారి రాకపోవచ్చునే అన్న చింత విశ్వ విద్యాలయాధికారులకు ఏ మాత్రం వున్నా ఈ తప్పిదాన్ని చేసి వుండేవాడు కాడు. (కం)

## ★ ప్రపంచ బాలలకిచ్చిన హామీ ఏ మైనట్లు?

ఐక్యరాజ్య సమితి, డిశంబర్ 7:

సరిగా ఒక దశాబ్దం క్రితం ప్రపంచంలో చాలా అవసరంలో వున్న బాలలకు ఇక ఏడేండ్ల లోగా ఎవరూ ఆకలితో సొమ్మసిల్లి నిద్రపోరని అలాంటి పరిస్థితి రాదని ప్రపంచ ఆహార సంస్థ హామీ ఇచ్చింది. 1974 లో ఈ సంస్థ సమావేశం జరిగింది.

కాని ఈనాడు పస్తులుంటున్న పిల్లల సంఖ్య పెరిగింది, వారి శక్తి తుడిచుకు పోయింది. యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ జేమ్స్ గ్రాంట్ ఏమ 1984 నివేదికలో "ఇంకా ఎన్నాళ్ళుతమ పిల్లలను అలాగే వేచివుండమని చెప్పగలం?" అని ప్రశ్నించారు.

ద్రవ్యాదాయాలు సమీకరించాలని వివిధ రాజ్యాల నాయకులు పిల్లలకిచ్చిన హామీ పాటించాలని లేకపోతే బాలల విప్లవం అనేది పెద్దల బాధ్యతగా పరిణమిస్తుందని హెచ్చరించారు. ఈ సవాలు ఈనాడు ఆర్థికమయిన విషయం కంటె రాజకీయమయినదిగానే ఎక్కువగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.



భారతదేశ మూడో అంటార్కటికా అన్వేషణ బృందాన్ని తీసుకెడుతున్న ఫినిపోలారిస్ నౌక.

# సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి బాబు సస్పెన్షన్ సక్రమమే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 7:

సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి (హెచ్. కె) బాబును రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థిస్తూ, ఆయన సస్పెన్షన్ను భాయపర్చింది. శ్రీ బాబు మత్స్యశాఖ డైరెక్టర్‌గా వుండగా అవినీతి అరోపణల మీద రాష్ట్ర ప్రభుత్వం అతన్ని గత ఆగస్టులో సస్పెండ్ చేసింది. అయితే ఆ సస్పెన్షన్‌కు ముందే తాను హరిజన గిరిజన కమీషన్ డైరెక్టర్‌గా కేంద్ర ప్రభుత్వ పదవి చేపట్టినందున తనను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్‌చేయలేదంటూ శ్రీ హరికృష్ణ (హెచ్. కె)బాబు వాదించారు.

రాష్ట్ర ప్రభుత్వం శ్రీ బాబు మీద చేసిన అవినీతి ఆరోపణలను పరిశీలించిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వ చర్య సక్రమమేనని కేంద్ర ప్రభుత్వం భావించింది. శ్రీ బాబు సస్పెన్షన్‌ను కేంద్రం భాయపర్చడంతో శ్రీ బాబు హరిజన గిరిజన కమీషన్ డైరెక్టర్ పదవి నుంచి కూడా తొలగిపోయారు.

కేంద్ర ప్రభుత్వ హరిజన గిరిజనశాఖ డైరెక్టర్‌గా గత ఆగస్టు 21 వ తాను పదవీ బాధ్యతలు చేపట్టగా, ఆగస్టు 24 న తనను సస్పెండ్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేస్తే చెల్లదని శ్రీ బాబు వాదించారు. శ్రీబాబు ఇలా వాదించడాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా భావించినట్లు తెలిసింది.

శ్రీ బాబు ఇంటిమీద అవినీతి విరోధకశాఖ అధికారులు దాడిజరిపి, సోదాచేశారు. శ్రీ హరికృష్ణ వద్దగల అయన లోటస్ కూడా తనిఖీచేశారు.

హైదరాబాద్‌లో తాను భార్య పగలు తనకాపెట్టి ఇప్పు కట్టనని ప్రతి కాను గోలుకూ ప్రభుత్వ అనుమతి పొందానని శ్రీ బాబు అవినీతి నిరోధకశాఖ అధికారులకు పత్రాలు చూపించారు. పోదా జరిగినప్పుడు శ్రీ బాబు భార్య మెడలో మంగళ సూత్రం, రు. 50 మాత్రమే ఇంట్లో అధికారులుకనిపించాయి. ఈదాడి తీరు పట్ల శ్రీ బాబు ప్రభుత్వానికి అభ్యంతరం తెలిపారు.

అయితే అవినీతి విరోధకశాఖ ఇచ్చిన వివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీ బాబును సస్పెండ్ చెయడం సమర్థనీయమేనని కేంద్రం భావించింది.

శ్రీ బాబు గతంలో హైదరాబాద్ నెల్లూరు జిల్లా కలెక్టరుగా పని చేశారు. నెల్లూరు కలెక్టర్‌గా మాజీమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్గానికి సన్నిహితంగా వుంటూ శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డితో తగాదా పెట్టుకున్నారని అంటున్నారు. శ్రీ బాబుపై శ్రీ శ్రీనివాసులు రెడ్డి కక్ష కట్టాడని కూడా అంటున్నారు.

# శ్రీనివాసులరెడ్డి పై ఐ.ఎం. కాం. వారి ఆగ్రహం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాద్, డిశంబర్ 7:

మాజీ మంత్రి శ్రీ యన్. జనార్దన రెడ్డిపై తెలుగుదేశం చీఫ్ విప్ శ్రీ మాకినేని కిషన్‌రావు చేసిన విమర్శలకు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ముగ్గురు రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) నాయకులు యిక్కడ ఒక ప్రకటన చేశారు.

నిబిపాదుదంలాభా మంత్రి శ్రీ త్రీవిశ్రీనివాసులరెడ్డి తన చిరకాల ప్రత్యర్థిపై కక్ష సాధించేందుకు తెలుగుదేశం చీఫ్ విప్‌ను వాడుకొన్నారని, ఇలా మరోకరుని అడ్డు పెట్టుకొని ఆరోపణలు చేసేబదులు శ్రీ శ్రీనివాసులరెడ్డి తనపైవున్న అవినీతి ఆరోపణలకు జవాబు చెప్పాలని వారు సవాలు చేశారు.

శ్రీ ఎ. జి. కృష్ణ (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఇ. పి. పెంచలయ్య (ఎం. పి.), శ్రీ గౌస్ మొహియుద్దీన్ (ఎం. పి.) ఈ ప్రకటనపై సంతకాలు చేశారు. నెల్లూరు జిల్లాలోనే ఆయనకు ఇష్టమయిన చోట శ్రీ శ్రీనివాసులరెడ్డి నిధి ఏర్పాటుపైని తనపై వచ్చిన ఆరోపణలపై తర్కతు సిద్ధమవాలని వారు కోరారు.

తెలుగుదేశం ప్రభుత్వంవల్ల ప్రజల ప్రమ వదిలిపోయిందని శ్రీ జనార్దనరెడ్డి నిజాం పథకంలో చేసిన విమర్శ నిజమేనని శ్రీనివాసులరెడ్డి సోదరుడు శ్రీ తుంద్ర శేఖరరెడ్డి (ఎం. ఎల్. ఎ.) కూడా నెల్లూరులో ఇటీవల అంగీకరించారని యీ కాంగ్రెస్ (ఐ) నాయకులు అన్నారు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డివలె శ్రీ జనార్దన రెడ్డి ఎన్నడూ పదవికోసం పార్టీ మార్చలేదని, రాజకీయ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడలేదని వారు వ్యాఖ్యానించారు.

# అర్థాంతరంగా సభ ముగింపు

(1-వ పేజి తరువాయి)

వనము చేశారు. గోపవరం హరిజనులకు పాడిపశువుల పంపిణీ చేశారు.

నంద్యాల పాలపొడి ఫాక్టరీ అవరణలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు.

పాడి పరిశ్రమాభివృద్ధికి పాటుపడటంవల్ల పాలపొడి పథకం వల్లకి పుష్టి ఆరోగ్యం లభిస్తుందని శె. దే. ప్రభుత్వము పేద ప్రజలకూ పనులకు అనువిత్తనము కృషిచేస్తుందని ఆయన ప్రజలకు హామీ నిచ్చారు. పాల వుత్పత్తిదారుల కృషివైనే యిలాంటి పాలపొడి కర్మాగారాలు రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోగలవని శ్రీ రామారావు చెప్పారు.

ఈ సమావేశానికి దాదాపు ఒక లక్షన్నర అక్షన జనం హాజరయ్యారు. కొంత సేపు పోలీసుల కంట్రోల్ తప్పింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగలేదు.

జనం ముందుకు సభా వేదికపైపు త్రోసుకరావడంతో సమావేశం అర్థాంతరంగా ముగిసిందని పి. టి. ఐ. వార్త.

భద్రతా కారణాల వల్ల వేదికముందు కొంత స్థలం ఖాళీగా వుంచాలి. మైకులో జనాన్ని ఎవరో ముందుకు రావలసిందిగా కోరడంతో జనం ముందుకు త్రోసుకొని పోయారు. జనం రాళ్లు, మట్టి, పూల గుత్తులు, పూలమాలలు వేదికపైకి విసిరారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రార్థన జరుగుతుండగానే తన ఉపన్యాసాన్ని హడావుడిగా ప్రారంభించి 10 నిముషాల్లో ముగించారు.

తొలుత ముఖ్యమంత్రి ఎమ్మిగనూరు నుంచి నంద్యాలకు మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో పాలపొడి కేంద్రములో ఏర్పాటు చేసిన హెలిపాడ్ కేంద్రం చేరుకున్నారు. స్థానిక శె. దే. శాసన సభ్యుడు శ్రీ ఎం. సంజీవరెడ్డి ఆయనకు పూలమాల వేసి స్వాగతం పలికారు. శాసన సభ్యులు రాంభూపాల్ చౌదరి, చల్లా రామకృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, మంత్రులు శ్రీ రామమునిరెడ్డి, శ్రీ జానారెడ్డి, ఎ. పి. డి. డి. సి ఒ. సి. అధ్యక్షుడు శ్రీ భూపాల వీరయ్యచౌదరి స్వాగతం చెప్పిన వారిలో వున్నారు.

సమావేశానంతరం హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు వెళ్లారు. (కం)

ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు ఈ నెల 9 వ తేదీన విశాఖపట్నం నౌకాశ్రయం డాక్‌యార్డును సందర్శించి "ఐ. యన్. యస్. "ఉదయగిరి" నుంచి సముద్రంలో నౌకాదళ విన్యాసాలు తిలకిస్తారు.

పదవ తేదీరూడి ముఖ్యమంత్రి విశాఖపట్నంలో కొన్ని కార్యక్రమాలు పాల్గొని మధ్యాహ్నానికి విమానంలో హైదరాబాద్ తిరిగి వస్తారు.

# హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 7

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

| | | |
|---|---|---|
| బియ్యం: | | |
| సుమారు | పాతవి | రు. 340.00 |
| | కొత్తవి | రు. 275.00 |
| హంస పాతవి | | రు. 253.00 |
| | కొత్తవి | రు. 242.00 |
| జొన్నలు తెల్లవి | | రు. 225.00 |
| | పసుపు | రు. 145.00 |
| మొక్కజొన్న లోకల్ | | రు. 145.00 |
| జొన్నలు | | రు. 135.00 |
| సజ్జలు | | రు. 140.00 |
| గోధుమ | | |
| బప్పి | | రు. 350.00 |
| తుర్కపి | | రు. 380.00 |
| ఆముదాలు | | రు. 575.00 |
| పప్పులు | | రు. 750.00 |
| మిర్చి మేలిరకం | | రు. 620.00 |
| పసుపు కొమ్ములు | | |
| | పాలిషు | రు. 1250.00 |
| ఉల్లిపాయలు | | రు. 175.00 |
| చింతపండు | | రు. 520.00 |

| | |
|---|---|
| పల్లం | |
| అనకాపల్లి రకం | రు. 305.00 |
| నిజామాబాదు రకం | రు. 270.00 |
| కూరగాయలు 10 కేజీల ధర | |
| మిరపకాయలు | |
| బంగాళాదుంపలు | రు. 205 |
| టమాటోలు | రు. 15.00 |
| బెండకాయలు | రు. 44.00 |
| వంకాయలు | రు. 14.00 |
| పచ్చిమిర్చి | రు. 15.00 |
| పట్టికుండీ: | |
| బంగాళాదుంపలు | రు. 20.50 |
| టమాటోలు | రు. 15.00 |
| బెండకాయలు | రు. 44.00 |
| వంకాయలు | రు. 14.00 |
| పచ్చిమిర్చి | రు. 15.0 |
| తక్కువ అరకిలోన్నర కెజి | రు. 21.00 |
| సంక్రాంతి వంద | రు. 54.00 |
| యాపిల్స్ వంద | |
| రాయల్ డెలిషియస్ | రు. 140.00 |
| మహారాజా | రు. 70.00 |
| ద్రాక్ష కెజి, అనాబ్‌షాహి | రు. 4.00 |

## ★ ప్రపంచ బాలలకిచ్చిన హామీ ఏ మైనట్లు?

ఐక్యరాజ్య సమితి, డిశంబర్ 7:

సరిగా ఒక దశాబ్దం క్రితం ప్రపంచంలో చాలా అవసరంలో వున్న బాలలకు ఇక ఏడేండ్ల లోగా ఎవరూ ఆకలితో సొమ్మసిల్లి నిద్రపోరని అలాంట

# కరీంనగర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థచే 22.25 లక్షల ఆర్థిక సహాయం

కరీంనగర్, డిసెంబర్ 7: కరీంనగర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో 1982 డిసెంబరుకి 22.25 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసింది.

ఈ సంస్థ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టరీ శ్రీ ఆర్. చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది.

సైనస్ ధరిగేవన్ పథకం క్రింద 35 ఎకరాల భూమిని ఇంజనును, 47 కరెంటు మోటార్లు, 22 రాట్లు కొనుగోలు చేసుకునేందుకు 23 బాపులకు ఆర్థిక సహాయం నిమిత్తం 15.7 లక్షల రూపాయల సబ్సిడీని అందజేయడం జరిగింది. 102 గొర్రెల యూనిట్లు, 11 పందుల యూనిట్లు తొమ్మిది పేకల యూనిట్లు 65 పాడి పశువుల కొనుగోలుకు 23 లక్షలు సబ్సిడీని కేటాయించింది. 16 దుక్కి దున్నుటలు, ఐదు కొనుగోలుకు తొమ్మిది ఎట్టు పరికరాల యూనిట్లు, పది తోటల యూనిట్ల నిర్మాణానికుగాను 61 వేల రూపాయలు సబ్సిడీని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అందజేసింది.

307 చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి 4.2 లక్షలు సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం క్రింద సన్నకారు రైతులకు 70 లక్షలు సబ్సిడీగా అందజేయడం జరిగింది.

జిల్లాలోని 14 పంచాయతీ సమితులకు ఐదేసి లక్షలు కేటాయించడం జరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సబ్సిడీ డబ్బును అందజేయడంలో హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన వారికి తగు ప్రాధాన్యతనిస్తుంది.

కరీంనగర్ ఫిల్మ్ సొసైటి బొంబాయిలోని "బాల చిత్ర సమితి" వారి సహకారంతో ఇక్కడి ఎక్సిం కోజుల పాటు బాలల చలనచిత్రోత్సవాన్ని నిర్వహించింది.

బాలల చలన చిత్రోత్సవానికి యస్. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బంకట్‌లాల్ అగ్రవాల్ ప్రారంభోత్సవం చేశారు.

సభకు సొసైటి మధ్యప్రదేశులు శ్రీ కె. జగన్మోహన్‌రావు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. వామన్‌రావు "ఉత్తమ చిత్రాల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

బాలల చలన చిత్రోత్సవ నిర్వహణ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. సాయిరెడ్డి అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టరీ శ్రీ ఆర్. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఫిల్మ్ సొసైటి అధ్యక్షుడు శ్రీ యస్. శ్రీనివాస్ స్వాగతం పలికారు.

కార్యదర్శి శ్రీ ఆర్. రాములు నివేదిక చదివారు. బాలలకు విజ్ఞానంతోపాటు వినోదాన్ని అందించే బాలల చిత్రాలు ఇంకా ఎక్కువగా ప్రదర్శించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. చంద్రశేఖర్ అన్నారు. బాలల చలన చిత్రోత్సవానికి సహకరించిన శ్రీ కె. జగన్‌మోహన్‌రావు, శ్రీ బి. వెంకట్రాం నర్సయ్య, శ్రీ ఆర్. రాములకు జిల్లా కలెక్టరు మెమొంటోను అందజేశారు.

ఫిల్మ్ సొసైటి ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. సుధాకర్ వందనసమర్పణ చేశారు. (కం)

# రాష్ట్రంలో సంగీత విశ్వ విద్యాలయం అవశ్యకత

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 7: రాష్ట్రంలో గురుకుల పద్ధతిపై నడిచే సంగీత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి, సంగీతంలో పరిశోధన జరిపేందుకు నీలుంటే ఒక సంస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వున్నదని డా. మంగళం పల్లి బాలమురళీకృష్ణ పేర్కొన్నారు.

ఇక్కడ గాంధీనగరంలో గాయక సార్వభౌముడు దొరుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి విగ్రహానికి సోమవారం వారు ఒకిగిన ఆవిష్కరణోత్సవంలో ప్రసంగిస్తూ, ప్రభుత్వానికి తన మరళి చెప్పారు.

సంగీతంపై మనకు తెలియని ఎన్నో అంశాలు ఇప్పటికీ అముద్రితంగా సరస్వతీ గ్రంథాలయంలో వున్నాయని ఆయన అన్నారు.

ఆస్థాన పదవులు తీసేయవచ్చుగానీ "మాజీ" అనే మాట ఎవరు తీసేయలేరు కదా అని ఆయన వ్యాఖ్యానించారు.

1985 సెప్టెంబరు నుంచీ 'సంగీత వృత్తి' నుంచి విరమించి, కళ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలనిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు.

సీతయంపై మదీర్వమైన నివేదిక పంపి వున్నాము, ఇయితే ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం లేదని ఆయన అన్నారు.

కళలనుఅభివృద్ధి పరచడం మాట ఎట్లా వున్నా, కనీసం పాటి పోకిక పాకుండా వుంటే మంచిదని ఆయన పేర్కొన్నారు.

కళలు, కళాకారుల్ని ఎవరూ ఆదరించలేదు, అది ప్రకృతి సిద్ధమైన విషయమని ఆయన అన్నారు.

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంకూడాటి వంటి ప్రదేశాలను ఇచ్చిపుంటే, తప్పకుండా విశ్వ విద్యాలయం ఆవిర్భవించి వుండేదని ఆయన అన్నారు.

తెలుగు, తమిళం అనే భేదం పోయినవాడే సంగీతం అభివృద్ధి చెందుతుందని డా. బాల వారికి నివాళులర్పించారు.

లక్ష్మీబాయి స్టేషను డైరెక్టరు శ్రీ పి. ఆర్. రెడ్డి అధ్యక్షత వహించారు.

మాజీ మేయరు శ్రీ టి. వెంకటేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ పొరుపల్లి వారి పేరిట కళాశాల త్వరలో ఏర్పాటు గావిస్తామని, స్థలం కూడా ఏర్పాటుకేయ బడిందని, ప్రభుత్వం ఆమోదం రావలసి వున్నదని అన్నారు.

కళాకారుడుముఖ్యమంత్రిగా వున్నప్రస్తుత కాలంలో నైనా ఇక్కడి ప్రభుత్వ సంగీత కళాశాలకు స్వంతభవనాలు ఏర్పాటు కాగలవన్న ఆశ భావాన్ని శ్రీ రావు వ్యక్తం చేశారు. మేయరు శ్రీ అయితా రాములు శ్రీ అన్నవరపు రామస్వామి జీవితాన్ని పార్శ్వకం చేసుకొన్న పొరుపల్లి అవిష్కరిస్తూ పొరుపల్లి అర్థవంతమైన జీవితాన్ని గడిపారని అర్థక్షత వహించారు.

# పంజాబు సమస్య పరిష్కారానికి ప్రతిపక్షాల చొరవ

పూనే, డిసెంబర్ 7: జనతాపార్టీ నాయకుడు శ్రీ యస్. జి. గోరే పూనేలో ఒక ప్రకటన చేస్తూ పంజాబ్ సమస్యకు జాగులేకుండా పరిష్కారం కనుగొనేందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులు చొరవచూపాలని విజ్ఞప్తిచేశారు.

చరిత్ర, వారసత్వం, సంప్రదాయం, సంస్కృతి అనే కీచ్చిన్నబంధాలు హిందువులు, సిక్కులమధ్య వున్నాయనే విషయం రాష్ట్రప్రజలకు నచ్చజెప్పాలని శ్రీ దేవరస్ కార్యకర్తలను కోరారు. సంజ్ఞాయార్ ఫింగ్ భిండ్రన్‌వాలే దాదాపు రహితంగా చేసిన ప్రకటనలపట్ల ఆయన ధిక్కారాన్ని వ్యక్తంచేశారు. "సంత్" అయిన వ్యక్తి ఎవరు అమాయకుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే రీతిలో ప్రవర్తించడని ఆయన అన్నారు. భిండ్రన్‌వాలే వంటి పిడివాదికి పంజాబ్‌ను అప్పగించి హర్యానాకూడదని, అలాచేస్తే పరిస్థితి విషమిస్తుందని శ్రీ గోరే హెచ్చరించారు.

# రోడు మింగిన పొలాలకు నష్టపరిహారం రాని రైతులు

అనంతపురం, డిశంబర్ 7

దాదాపు మూడు సంవత్సరాల క్రితం నలచెర్వు-వంకవల్లె-ఓడువాయి గ్రామాల మీదుగా తనకల్లుకు ఒక రోడ్డు నిర్మించారు. రోడ్డు నిర్మాణము చేపట్టినప్పుడు వేదుకగ వంట పొలాల మీదుగా రోడ్డు వేయవలసి వచ్చింది. రైతులకు ఆ స్థిరస్థితితో బాటు వంట పంటకూడా పోగింది. అరోడ్డు కాంట్రాక్టర్ శ్రీ నర్సిరెడ్డి రైతుల అవరోధాలను తన చాకచక్యం వల్ల సమర్థించ జేసి తనను నెరవేర్చుకొన్నారు.

ప్రభుత్వం "ల్యాండు అక్విజిషన్" వారి నిధులు సుండి రైతులకు అస్థిరస్థం, పంటనష్టం కూడా చెల్లిస్తుందని, ప్రజా సౌకర్యం దృష్ట్యా రైతులందరూ సహకరించాలని వారికి కల్లబొల్లి మాటలు చెప్పి తన కాంట్రాక్టు పనిపూర్తి చేసి దాదాపు మూడు సంవత్సరాలు గడిచిననూ ఇప్పటికీ రైతులకు అస్థిరస్థం కానీ, పంట నష్టంకానీ చేతి కందలేదనిరైతులు వాపోతున్నారని అనంతపురం తెలుగుదేశం గ్రామ శాఖ కార్యదర్శి శ్రీ వి. వాసుదేవరెడ్డి ఆరోపించారు.

పంట, భూమి నష్టపోయిన వారిలో సన్నకారు, చిన్నకారు రైతులేకాక, హరిజనులుకూడా వున్నారని, తమకు వున్న కొద్దిపాటి భూమిలో కూడా కొంతమేర రోడ్డుకు పోయినదని, అందులకు తమకు ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించ లేదని ఒక హరిజనుడు తన అవేదన వ్యక్త పరిచాడని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని ఆ రోడ్డు సర్వే చేసి రైతులు ఎంత మేరకు నష్టం కలిగిందో అంచనా వేసి వారికి తగిన పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని శ్రీ వాసుదేవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అనరణలేని పాఠశాల

కదిరి తాలూకా అమడగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణకి ప్రహరీగోడ లేకపోవడంవల్ల చుట్టు ప్రక్కల ప్రజలు ఆ స్థలాన్ని ఆక్రమంగా ఆక్రమించి, పెంటకుప్పలు వేసుకోవడమే కాక ప్రజలు పబ్లిక్ పాయిఖానాలాగా వినియోగిస్తున్నారని గ్రామస్థుడు శ్రీ ఏ. నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

పాఠశాల ఉపాధ్యాయుడు ఆవరణ చుట్టూ కొబ్బరినార తీగ చుట్టి ఎర్పాటు చేసిన రాత్రి చేరల్లో ఆ కంచె తొలగించి వేశారని ఆ ఉపాధ్యాయుడు తెలియ జేశారు.

ఆవరణ చుట్టూ ప్రహరీగోడకడితే విద్యార్థుల శ్రేయోభివృద్ధికి అవకాశం ఉంటుందని శ్రీ ఏ. నారాయణ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జనాభా నియంత్రణపై సదస్సు

హైదరాబాదు డిశంబర్ 7: హైదరాబాదులోని ప్రగతి మహా విద్యాలయ డిగ్రీ కళాశాలలో పాపులేషన్ ఎడ్యుకేషన్ క్లబ్‌పై జరిగిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. టి. వేదాంతం నేటి కళాశాల విద్యార్థులు రుటుంబ నంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేయటానికి ప్రధాన పాత్ర వహించాలని అన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయ పాపులేషన్ ఎడ్యుకేషన్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ హేమంత కుమార్ క్లబ్ ఆశయాలను వివరించారు. కళాశాల యస్, యస్ యస్. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ మాదభూషి అనంతాచార్యులు స్వాగతం, వందన సమర్పణ చేశారు.

(1-45)

## మలయాళం:

యుగానం - కిశోర్, అశోక్
మనిమాన్ మాదరి - పద్మావతి (1-30)
ప్రమరం - శ్రీలాండ్

## మరాఠి:

పటంక్ దాందీ - అశోక్
కటకలక్ష్మి - ప్రభాత్-35

## కన్నడ:

మునియన మాదిరి - పద్మావతి (1-30)

కడప జిల్లా సమాచార శాఖ నిర్వహించిన 'కృష్ణమ్మ కథ' ఫోటో ప్రదర్శనకు, 'ప్రగతి పథం' కార్యక్రమానికి ప్రచార భోత్సవం చేసి కడప ఆడిటోరియంలో ఆరోగ్య వైద్య శాఖ మంత్రి శ్రీ ఎస్ రామమునిరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం. ఎం.ఎల్.సి. శ్రీ కె.శివరామిరెడ్డి చిత్రంలోవున్నారు.

# రు. 15 వేలు చోరీ

ప్రొద్దుటూరు, డిశంబర్ 7: స్థానిక "తులసీ సాల్వెంట్ ప్లాంటు" డైరెక్టర్‌గా పనిచేస్తున్న వి.టి. నీలకంఠ రాయుడు సిండికేట్ బ్యాంకు వెళ్ళి రూ. 15,000 డ్రా చేసుకొని తనచేతి సంచిలో పెట్టుకొని సైకిల్‌కెక్కి వస్తుండగా వెనకనుండి వో ఆగంతకుడు రాయుణ్ణి పిలిచి "ఏమండీ, మీవద్దకు వెనక "అసహ్యం" వూరాడు. కడుక్కోండి" అన్నాడట. వెంటనే రాయుడు సైకిలు ఆపి కిందికి దిగేసరికి ఆ

నేడు 55 వ రోజు

రోజూ 3 ఆటలు 2-30 6-15 9-15

"A"

వెంకటేశ 70mm ఎ/సి హైదరాబాదు — శ్రీనివాస రామనంద్‌పురం

అమరావతి 70mm ఎ/సి లకిడికాపూల్ — కాకతీయ 35mm ఎ/సి వరంగల్

రోజు ఉ. 11-15 గం.లకు

రాఘవమహల్ ఖమ్మం — అశోక్ నిజామాబాద్ — నటరాజ్ కరీంనగర్

అడ్వాన్సు బుకింగ్:- రోజు ఉ. 11 గం. నుండి మ. 1 వరకు & సా. 4 నుండి 5 గం. వరకు గలదు.

రేపే ఉదయంఆటతో బ్రహ్మాండమైన విడుదల!

రేపటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు




సంగం ఏ/సి హైదరాబాదు — మీరా ఏ/సి-కైరతాబాదు — ప్యారడైజ్ ఏ/సి-సికిందరాబాదు

ఉ. 11-00 2-15 6-00 9-00

సత్యం 70 ఎంఎం ఏ/సి-అమీర్‌పేట — కోణార్క్ 70 ఎంఎం ఏ/సి-దిల్‌సుఖ్‌నగర్

11-45 3-00 6-45 9-45

రామా ఏ/సి-వరంగల్ — శ్రీదేవి ఏ/సి-హనుమకొండ

అడ్వాన్సు బుకింగ్: పై తరగతికి సంగం ఎ/సి నందు ఉ. 10 నుండి 12 గం. వరకు మరియు సా. 5 గం. నుండి 7 గం. వరకు, మిగతా అన్ని థియేటర్‌లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా టిక్కెట్లు ఇవ్వబడును.

—ఉషా పిరింట్ రిలీజ్.

రేపే ఉదయంఆటతో బ్రహ్మాండమైనవిడుదల

రేపటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు




దీపక్ ఏ/సి-హైదరాబాదు — ప్రశాంత్ ఏ/సి-సికిందరాబాద్

11-00 2-15 6-00 9-00 — రోజు ఉ. 10-45 గంటలకు

నవరంగ్ ఏ/సి-కాచిగూడ — శోభన బాలానగర్

11-45 2-15 6-45 9-15 — 11-15 2-15 6-00 9-00

రీజెంట్ అమీర్‌పేట — దుర్గాకిషాబుండిర్ వరంగల్

11-45 2-15 6-30 9-30 — అలంకార్ ఏ/సి-హనుమకొండ

అడ్వాన్సు బుకింగ్: పై తరగతికి దీపక్ ఏ/సి నందు ప్రతి ఆటకు ఒక గంట ముందుగా టిక్కెట్లు ఇవ్వబడును.

ఏ ఇతర సమకాలీన చిత్రం నిడివీ హక్కులు ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్సు దగ్గరివుంచుకొని, ఎక్కువగా ఆంధ్రదేశంలోనే.

—శ్రీ వంశీకృష్ణా పిరింట్ రిలీజ్. ఫోన్: 820261

# విద్యార్థి క్రీడాకారులకు ప్రోత్సాహం: ద్రోణంరాజు

విశాఖపట్నం, డిసెంబర్ 7: కరీంనగర్ జిల్లా పరిషత్ హైస్కూలుకు భవనాలను రూ. పదిలక్షల వ్యయంతో నిర్మించటం జరుగుతున్నదని, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ, ఇటీవల కరీంనగర్‌లో డి.సి.ఎస్.ఎ. పి. హైస్కూలు జిల్లా హైస్కూలు, జూనియర్ కళాశాలల విద్యార్థినుల క్రీడల పోటీలను ప్రారంభిస్తూ ప్రకటించారు. పాఠశాలలకు ఆటల మైదానాలు ఏర్పాటు చేయటంలో తాను శ్రద్ధ వహిస్తానని శ్రీ సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలలో పాఠశాల విద్యార్థులు అవార్డులు పొందగల్గటానికి వీలుగా వారి నైపుణ్యం, ప్రమాణాన్ని పెంపొందించుటకు తోడ్పాటు అందించగలమని కూడా శ్రీ సత్యనారాయణ వాగ్దానం చేశారు.

ముఖ్య అతిథిగా ఆడుతున్న క్రీడలలో పాల్గొంటున్న వారు సమర్పించిన గౌరవ కవాతు వందనం స్వీకరించారు.

హైస్కూలు కమిటీ అధ్యక్షులు శ్రీ కె. ఎస్. ఆర్. అంజనేయులు, రిటైర్డ్ క్రిమినల్ ప్రిన్సిపల్ శ్రీ డి.వి.ఎస్. నారాయణ మూర్తి లు పందర్భంలో మాట్లాడారు. కరీంనగర్ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ బి.వి. రామమూర్తి వందన సమర్పణ చేశారు.

ఉక్కు కర్మాగారం లేడీస్ క్లబ్ వారు పోలియో పాండేమిక్ ట్రస్టు వారితో కలసి నిర్వహిస్తున్న ఉచిత పోలియో శస్త్ర చికిత్స శిబిరానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. ప్రసాద్ ఈ నెల 3 వ విశాఖపట్నం అక్కయపాలెం లోని వివేకానంద ఆస్పత్రిలో ప్రారంభోత్సవం చేశారు. సత్యసాయిసేవ సమితివారు లూరిలిరి నిర్వహణలో చేయూత అందిస్తున్నారు. బలహీనవర్గాల ఎముకల్ధరణకు యితర సంస్థలు పాటు పడాలని ఇటి కార్యకలాపాలకు పద్దతులు ఏర్పాటుగలవని, కలెక్టరు ప్రభుత్వం తరఫున హామీ ఇచ్చారు. ఉక్కు ప్రాజెక్టు (నిర్మాణ) డైరెక్టరు స్వాగతం చెప్పారు. శిబిర ప్రారంభోత్సవ చిహ్నంగా క్లబ్ అధ్యక్షులు శ్రీమతి సరస్వతీ సంగమేశ్వరం జ్యోతిని వెలిగించారు. లయన్స్ డిస్ట్రిక్టు గవర్నరు శ్రీ జి. బి. పాండే ప్రారంభోత్సవం చేశారు. పోలియో శస్త్ర చికిత్సకై కుటుంబాలు 150 మంది పేర్లు నమోదు చేయించుకొన్నారు. ఇంకా లోగులు చేరుకుంటూనే వున్నారు. శిబిరంలో శస్త్ర చికిత్సలకు నాయకత్వం వహిస్తున్న డాక్టర్ వ్యాస్ మేశ్వరుడు లేడీస్ క్లబ్ చొరవను కృషిని ప్రశంసించారు. క్లబ్ సభ్యులను అభినందించారు.

శిబిరం 9 వ తేదీన సమాప్తం అవుతుంది.

కుటుంబసమేతంగా చూసి "పెళ్ళిళ్ళ"ను వేనోళ్ల పొగడుచున్న చిత్రం

రోజూ 3 ఆటలు

అలయన్స్ వారి

ఆడవాళ్ళే అలిగితే...?

దర్శకత్వం సత్యనారాయణ

లక్ష్మీనరసింహారావు
యర్రంశెట్టి అంజనేయులు

సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి-హైదరాబాదు — రాజేశ్వర్ ఏ/సి-సికిందరాబాదు 2-15 6-00 9-00

కోణార్క్ ఏ/సి-దిల్‌సుఖ్‌నగర్ — లత ఏ/సి-నాంపల్లి

జ్యోతి ఏ/సి-రామచంద్రపురం 3.30 6.00 9.00 — రోజు ఉ. 11-15 గంటలకు

షాం ఏ/సి-కైరతాబాదు 3.00 6.45 9.30 — కాకతీయ పిక్చర్ ప్యాలెస్ వరంగల్

శ్రీదేవి ఏ/సి. హనుమకొండ

అడ్వాన్సు బుకింగ్: పై తరగతికి సుదర్శన్ 35 ఎంఎం లో రోజు ఉ. 11 నుండి మ. 1 గం. వరకు & సా. 4 నుండి 5-30 గం. వరకు. మిగతా థియేటర్‌లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా టిక్కెట్లు ఇవ్వబడును.

—గోపీకృష్ణా పిరింట్.

నేడే చూడండి — నేడే చూడండి

రోజూ 3 ఆటలు




సంధ్య 70 ఎంఎం ఏ/సి హైదరాబాదు 2-15 6-00 9-00 — శోభన బాలానగర్ 2-45 6-45 9-30

చిత్రాణి సికిందరాబాదు 2-00 6-00 9-00 — శ్రీదేవి ఏ/సి-చిలకలగూడ 2.45 6.45 9.30

మీరా ఏ/సి-కైరతాబాదు 2-00 6-00 9-00 — నవీన్ వరంగల్ — విజయ హనుమకొండ

అడ్వాన్సు బుకింగ్: రోజు ఉ. 11 నుండి మ. 1 గంట వరకు మరియు సా. 4 నుండి 5 గం. వరకు గలదు.

— వైశాఖి: శ్రీలక్ష్మి చిత్ర

ఆట - పాట - మాట

## లలితకళాదర్శిని

# కుమారి వేణు మాధవి రంగపూజ

శ్రీ నటరాజ రామకృష్ణ ఖరిరోలిచి రూపొందించినట్టి "ఆంధ్ర నాట్యము అభినయము" నృత్య ఫణితిలో వారి శిష్యురాలు కుమారి వేణుమాధవి త్యాగరాయ గాన సభ హాలులో "రంగపూజ" జరిపింది.

సంప్రదాయ రీత్యా పుష్పాంజలితో ప్రారంభించి, శంకరాభరణం రాగంలో 72 అతిరాల అవృత్తం గల వినాయక తాళంలో "వినాయక కౌంత" నృత్యం చేసింది, తదుపరి శ్రీశైలస్వామి స్తోత్రం అనే శైవారాధన నర్తనం చేసింది.

దశావతార నర్తనం జరిగింది. ఇందులో పది అవతారాలకి పది రకాల భావస్థితులూ, భావాలూ వుండడం విశేషము: ముఖ్యంగా కృష్ణావతార నర్తనంలో శబ్దం, నర్తనం, సాహిత్యం అద్భుతంగా ఉంది.

50 రకాల పద విన్యాసాలతో విశిష్టత కెక్కిన "నీల మేఘ శరీర" తరంగం అభినయించే సందర్భంలో "కలభ సుందరి గమన" చరణం నర్తనంలో కాలి బొటనవ్రేళ్ల మెలిపెట్టి చేసిన నృత్యం, అందులోనే వ్యత్యస్త పాదకినాసం చూడడం ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేసింది.

"వారిజముఖి" శంకరాభరణం పదములో వాసవ నాయిక గాను, "ఎలాగు భరియింతునో" బేహారి రాగం జావళీలో విరహోత్కంఠిత గాను, ఇందు దు వచ్చితి రారా పదంలో ఖండిత నాయిక గాను అభినయించింది.

తిల్లానా, మీరా భజనతో కార్యక్రమం ముగిసింది.

గురువు శ్రీ నటరాజ రామకృష్ణ నట్టువాంగం, కుమారి రమ, భాస్కర రెడ్డి గాత్ర సహకారం చేశారు. మృదంగంపై బలరాం, వయొలినుపై కేశవరావు, క్లారినెట్‌పై పిచ్చయ్య శాస్త్రి, ఘటంపై రామేశ్వర రావు సహకరించేరు.

సభా సమాజ్ శ్రీ కె. వి. భాస్కరరావు అధ్యక్షత వహించగా శ్రీ గ్రిగోరాడి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సెంట్ జోసెఫ్ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ శ్రీమతి శేషవల్లి సుందరరామయ్య కుమారిని ఆశీర్వదించారు.

కుమారి వేణుమాధవి.

## "ఇల్లు అలికిన ఈగ"

బాగ్ అమీర్‌పేట లైన్స్ క్లబ్‌వారు సాంస్కృతిక కార్యక్రమంలో హాస్య తెలుగు నాటిక "ఇల్లు అలికిన ఈగ"ను శ్రీ త్యాగరాజ సదనములో ప్రదర్శించారు.

భార్యాభర్తల మనస్తాపాలు, చెదస్తపు మామగారు, కూతురికి పెండ్లి చేయాలని తాపత్రయపడే తండ్రి వారి వారి చిక్కులతో హాస్యం అందిస్తాడు. గోడలలో మేకలు కొట్టకూడదు, భార్యా భర్తలుతప్ప ఇతర బంధువులు ఇంటికి రాకూడదనే నిబంధనలతో ఇంటిని అద్దెకు ఇచ్చిన వ్యక్తి, నాటికకు ప్రాణం పోస్తారు.

కుమారి ఎర్మ, శ్రీ రాంగోపాల్, దేశి హనుమంతరావు, శర్మ, సాయి, వారివారి పాత్రలకు జీవం పోసారు.

## "కాగితం పడవ"

సరికొత్త "ఆదర్శ సచిత్ర వారపత్రిక" వారి ప్రకటనను అనుసరించి, గేయ రచయిత, నవలా రచయిత్రి, నూతన ఎంట పద్ధతులు, నిసీ కథల్లు బ్రాసే నిపుణులు హాజరయి, ఎడిటర్ బ్రహ్మాన్ని, సబ్-ఎడిటరును రెచ్చకొట్టే ఈ హాస్య పూరిత నాటికను సవోదయ అర్బన్ అకాడమి, శ్రీ త్యాగరాజ సదనములో ప్రదర్శించారు.

శ్రీ భాస్కరరావు గేయ రచయిత "శ్రీశ్రీ"గా పద్యాలను చదువుట, రాగాలాపనలతో మిసుకెత్తింది, అన్నటినీ పత్రికలో ప్రచురించాలని ఒత్తిడి కాగుంది.

శ్రీ వై. ఎద్యుత రచయిత్రిగా బ్రాసిన నవలల మూటను అమె భర్త మోసుకొని రాగా, పెద్ద పవుండన్ పెన్నును తుజముపై ప్రేలాడి కట్టుకుని, ఒక సీసా నిండుగా సీరాతో ప్రత్యక్షమై తన నవలను చదివి వినిపించుట హాస్యప్రధానం

కొత్త రకాల పంటలనుచేయు రచయితగా శ్రీ కె. పి. శాస్త్రి, సినీ రచయితగా శ్రీ శ్రీనివాసరావు ప్రొడ్యూసరుగా శ్రీసుధాకర్ నటించారు.

శ్రీ ఎం జి దర్శకుడుగా రాణించారు

## మణిపురి నృత్యం

ఆంధ్ర బ్యాంకు స్థాపించబడి 6 దశాబ్దాలయిన సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీ త్యాగరాజ సదనంలో జరుపుకొన్నారు.

శ్రీ కే. జి. కె. మూర్తి, చీఫ్ అధ్యక్షులు కడిలు డైరెక్టరులు 60 సంవత్సరాలలో ఆంధ్రబ్యాంకు సాధించిన ఘన కార్యాలను వివరించారు. శ్రీ కే. వి. భాస్కరరావు స్వాగతం చెప్పారు.

ఆంధ్రబ్యాంకులో ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న 6 గురి చేతి వ్రాయిరాలను బహూకరించి, దుశ్శాలువు కప్పి సన్మానించారు. డా. పట్టాభి సీతారామయ్య ఆంధ్రబ్యాంకు స్థాపకులను గురించి వివరించి ప్రశంసించారు.

మణిపురి నృత్యం ప్రదర్శించారు. వారి ప్రత్యేక అహార్యముతో, చేతులలో చిన్న తాళాలను ఉంచుకొని, నాట్యమాడుతూ ప్రేక్షకులను రంజింప చేశారు.

గిరిజన గోండు నృత్య ప్రదర్శన జరగింది. విశాఖపట్నం శాఖ ఉద్యోగులు ఒక చిన్న నాటికను సంధానాలు లేక, మూగాభినయంతో ప్రదర్శించినది ఒక ముఖ్యాంశము. జంధ్యాల రచించిన "నుంచెడు మార్కెటింగు" హాస్య నాటికను శ్రీ కలంటరావు దివ్యరచనా ప్రదర్శించారు.ఇందులోని పాత్రధారులు శ్రీయుతులు రామచంద్రన్, ఎ. బి. చంద్ర, అంజిరెడ్డి, శ్రీహరి, రామదాసు, శ్రీనివాసులు ప్రభాకర్.

## అనుపమ భరతనాట్యం

కన్నడ నాట్యరంగ ఆధ్వర్యాన కుమారి అనుపమ నృత్య ప్రదర్శన శ్రీ త్యాగరాజ సదనములో రసికులను మైమరిపించింది. "నీకే మగువ బోధించెరా" వర్ణము, "నీలమేఘ శరీర," "ఎవ్వరదే బాదెవ్వరదే" (క్షేత్రయ్య) శోడి రాగాలాపన శాస్త్రీయత్వముగా లయబద్ధంగా ప్రదర్శించారు.

గురు శ్రీమతి సామ్రాజ్యం రమణరావు నట్టువాంగం వహించారు. కుమారి రమా దేవి గాత్రము మనోహరముగా అమరింది. మృదంగంపై శ్రీ అప్పారావు వయోలినుపై శ్రీమతి కమలా సుబ్బారావు, వీణపుపై శాస్త్రి సహకరించి, శోభను సమకూర్చారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

-వాసు.

## బందరుతీరంచేరిన బర్మాజాలరులు

మచిలీపట్నం, డిశంబర్ 7:

కృష్ణాజిల్లా గుల్లలమోద గ్రామానికి సమీపంలో సముద్రంలో నలుగురుబర్మా దేశపు డాంకులు, పాడయిన పడవలతో ఈదుకొంటూ తీరానికి చేరుకున్నట్లు తెలిసింది.

ఇక్కడి వారు వారిని అవనిగడ్డ తీసుకొచ్చి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. వారి ఆరోగ్యం మంచి స్థితిలో ఉంది. 40 దినాలక్రితం వారు బర్మాను వదిలిపెట్టినట్లు తెలిసింది. వారి ఆహార నిలవలు తరిగిపోగా సముద్ర లోని రాళ్ళను ఆహారంగా ఉపయోగించుకొన్నారు. వారి పనవలు గలితాకిడికి పాడయినట్లు చెప్పారు. వారిని బర్మాదౌత్యకార్యాలయానికి పంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## లంచం తీసుకున్న స్పెషల్ ఎ.సి.టి.ఓ. పట్టివేత

హైదరాబాదు, డిశంబర్ 7:

అడిగి లంచం తీసుకుంటుండగా స్పెషల్ ఎ. సి. టి. ఓ, శ్రీ జి. ఆర్. మునిరెడ్డిని అవినీతి నిరోధక విభాగం అధికారులు పట్టుకున్నారు.

కడప జిల్లా పెద్ద పాలకుంట చెక్ పోస్టు వద్ద స్పెషల్ ఎ. సి. టి. ఓ. గా ఉన్న శ్రీ మునిరెడ్డి చెక్‌పోస్టు వద్ద పట్టుకున్న సరుకును పేదరం చేయడానికి ఒక వ్యాపారి నుంచి రు. 100 అడిగి పుచ్చుకుంటూ ఉండగా పట్టబడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు పూర్తి అయ్యేదాకా అయనను సస్పెండ్ చేయమని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.




100% జీవితసత్యాలు!

ఆంధ్ర చిత్ర వారపత్రిక

16-12-1983 సంచిక



నటి విజయశాంతి

★ కథలు:

మధ్యంతరగతి మమతలు
కోటి విద్యలు
సింహ సేనాపతి
కొత్త వెలుగు

★ సీరియల్స్:

యక్షగానం
గోరంత దీపం
అనురాగ తరంగాలు

వ్యాసాలు, శీర్షికలు:

న్యూఢిల్లీ లేఖ, మంత్రాలయ ప్రసంగాలు, సరాగమా ఇవేమన పద్యాలు, సినిమా, ప్రశ్నావళి, ధర్మపథ హైదరాబాద్ నోట్‌బుకి మొ.

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Basheer Bagh, Hyderabad-29 Editor S. Radha K Phones: 36992, 35862